


# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు


## వ్యాపారితో ఎస్ఐ ఘర్షణ

- పొదిలి ఘటనపై చర్యకు సీఎం ఆదేశాలు
- ప్రజల గౌరవానికి భంగం కలిగించొద్దన్న సీఎం

4




# ఇటు సంక్షేమం...

# అటు అభివృద్ధి పరుగులు




- 2025లో పేదల జీవితాల్లో వెలుగులు నింపిన కూటమి ప్రభుత్వం
- సూపర్ సిక్స్ పథకాలు సూపర్ హిట్
- సుపరిపాలనతో బ్రాండ్ ఇమేజ్... ప్రభుత్వ చొరవతో లక్షల కోట్ల పెట్టుబడులు
- పరిశ్రమలు, ఉపాధి, ఉద్యోగ అవకాశాలతో ఆశలకు రెక్కలు
- నాడు భూముల కబ్జా... నేడు రాజముద్రతో దర్జా
- సంస్కరణల బాటలో విద్యా-వైద్య రంగాలు... ఇరిగేషన్‌లో మార్పులు
- అద్భుత వేగంతో అమరావతి... పూర్తి దిశగా పోలవరం
- నాయుడు గిరీని పరిచయం చేసిన సీబీఎన్
- కొత్త ఏడాదిలో మరిన్ని సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు ప్రభుత్వం సిద్ధం
- 2025లో ఉషోదయం... ఇక 2026లో నవోదయం
- ప్రజల ఆశలను నెరవేర్చిన 2025.... ఆకాంక్షలు తీర్చేలా 2026

2

## శివలింగం ధ్వంసంపై సీఎం ఆగ్రహం

- ద్రాక్షారామంలో ఆగంతకుల దుర్మార్గం
- మంత్రి ఆనంనుంచి వివరాలు తెలుసుకున్న ముఖ్యమంత్రి
- బాధ్యులను గుర్తించి శిక్షించాలని ఆదేశాలు

అమరావతి (చైతన్య రథం): అంబేద్కర్ కోనసీమ జిల్లా ద్రాక్షారామంలో గుర్తు తెలియని దుండగులు శివలింగాన్ని ధ్వంసం చేయడంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఘటనకు బాధ్యులను గుర్తించి.. కఠినంగా శిక్షించాలని సంబంధిత వర్గాలను ఆదేశించారు. ద్రాక్షారామంలో శివలింగానికి అపచారం జరిగిందన్న సమాచారాన్ని దేవదాయ శాఖా మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ద్వారా తెలుసుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. శివలింగం ధ్వంసం ఘటనపై తాను జిల్లా ఎస్పీ, కలెక్టర్‌తో పాటు జిల్లా మంత్రితో మాట్లాడినట్లు మంత్రి ఆనం ముఖ్యమంత్రి దృష్టికి తీసుకొచ్చారు. నిందితులను గుర్తించేందుకు ప్రత్యేక పోలీసు బృందాలను ఏర్పాటు చేశామని మంత్రి ఆనం సీఎం చంద్రబాబుకు వివరించారు. ఘాతుకానికి పాల్పడిన వారిని గుర్తించి కఠినంగా శిక్షించాలని సీఎం ఆదేశించారు. అలాగే, ఘటనపై జరుగుతున్న దర్యాప్తు వివరాలను తనకు ఎప్పటికప్పుడు తెలియజేయాలని సీఎం ఆదేశించారు. ధ్వంసమైవ శివలింగం స్థానంలో నూతన శివలింగం పునఃప్రతిష్ఠ చేశామని, వేదపండితులు, అర్చకులతో శాస్త్రోక్తంగా పునఃప్రతిష్ట కార్యక్రమం పూర్తి చేసినట్టు వెల్లడించారు. దేవదాయ శాఖ అధికారుల సమక్షంలో కార్యక్రమం నిర్వహించినట్టు సీఎంకు మంత్రి ఆనం వివరించారు. పంచారామ క్షేత్రమైన ద్రాక్షారామ భీమేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో గుర్తుతెలియని వ్యక్తులు మంగళవారం ఘాతుకానికి ఒడిగట్టడం తెలిసిందే. సప్త గోదావరి తీరంలోని కపిలేశ్వర ఘట్టంవద్దనున్న పురాతన శివలింగాన్ని దుండగులు ధ్వంసం చేశారు. అత్యంత ప్రాచుర్యం పొందిన ఈ లింగాన్ని పగులగొట్టడంపై మంగళవారం భక్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.



## కొత్త ఏడాది సందర్భంగా ఒకరోజు ముందే పింఛన్లు

- నేడు రాష్ట్రవ్యాప్తంగా పంపిణీ

అమరావతి (చైతన్యరథం): కొత్త ఏడాది సందర్భంగా ఒక రోజు ముందే నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ పింఛన్లు పంపిణీ చేయాలని సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు రాష్ట్రంలో ఒకరోజు ముందుగానే బుధవారం ఎన్టీఆర్ సామాజిక భరోసా పింఛన్ల పంపిణీ జరగనుంది. జనవరి 1వ తేదీ బదులు డిసెంబర్ 31వ తేదీన... ఒక రోజు ముందుగానే ప్రభుత్వం పింఛన్లు పంపిణీ చేస్తోంది. 63.12 లక్షల మందికి పింఛన్లు ఇచ్చేందుకు రూ. 2,743 కోట్లు విడుదల చేసింది. బుధవారం ఉదయం నుంచి ఇంటి వద్దే పింఛన్ల పంపిణీకి ఏర్పాట్లు పూర్తిచేశారు.



## గోదావరి జిల్లాల ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారం



- రూ.13.4 కోట్లతో లైడార్ సర్వే
- డీపీఆర్ అనంతరం సీఎం చంద్రబాబుకు ప్రతిపాదనలు
- జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు వెల్లడి
- శంకరగుప్తం డ్రైన్ పనులకు భూమిపూజ
- వర్చువల్‌గా ప్రారంభించిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

6

'ప్రజల సేవలో ప్రభుత్వం'...

## పండుగలా జరుపుదాం

- చేసిన మంచిని ప్రజలకు చెబుదాం
- ఆ బాధ్యత నేతలు, కార్యకర్తలదే
- సీఎం చంద్రబాబు సారథ్యంలో విధ్వంసం నుంచి వికాసం దిశగా రాష్ట్రం
- సంక్షేమం-అభివృద్ధి రెండు కళ్లులా చంద్రన్న పాలన
- టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు



5

## పాలనా సౌలభ్యం కోసమే పునర్వ్యవస్థీకరణ

- వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టీకరణ
- గతంలో జరిగిన తప్పులను సవరించి, ప్రజల అభిప్రాయాలకు ప్రాధాన్యత ఇచ్చాం
- ఇప్పటికే పునర్విభజనపై జీవోలు విడుదల చేశాం
- నందిగాం మండలాన్ని తిరిగి టెక్కలి డివిజన్‌లోకి తెచ్చాం

6



పొదిలిలో ఆర్యవైశ్య యువకుడిపై దాడి..

## ప్రభుత్వం వెంటనే స్పందించింది

- ఘటనకు బాధ్యుడైన ఎస్ఐను ఇప్పటికే వీఆర్‌కు పంపాం
- యువకుడు, అతడి కుటుంబసభ్యులకు హెూంమంత్రి పరామర్శ
- స్వలాభం కోసం కులాల మధ్య చిచ్చుకు వైసీపీ యత్నం
- అధికారంలో ఉన్నా, లేకున్నా ఆర్యవైశ్యులకు ఎప్పుడూ అండగా ఉన్నది తెలుగుదేశమే
- మంత్రి డా.డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి

6



చైతన్యరథం

# ఇటు సంక్షేమం... అటు అభివృద్ధి పరుగులు

- 2025లో పేదల జీవితాల్లో వెలుగులు నింపిన కూటమి ప్రభుత్వం
- సూపర్ సిక్స్ పథకాలు సూపర్ హిట్
- సుపరిపాలనతో బ్రాండ్ ఇమేజ్... ప్రభుత్వ చొరవతో లక్షల కోట్ల పెట్టుబడులు
- పరిశ్రమలు, ఉపాధి, ఉద్యోగ అవకాశాలతో ఆశలకు రెక్కలు
- నాడు భూముల కబ్జా... నేడు రాజముద్రతో దర్జా
- సంస్కరణల బాటలో విద్యా-వైద్య రంగాలు... ఇరిగేషన్‌లో మార్పులు
- అద్భుత వేగంతో అమరావతి... పూర్తి దిశగా పోలవరం
- నాయుడు గిరీని పరిచయం చేసిన సీబీఎన్
- కొత్త ఏడాదిలో మరిన్ని సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు ప్రభుత్వం సిద్ధం
- 2025లో ఉషోదయం... ఇక 2026లో నవోదయం
- ప్రజల ఆశలను నెరవేర్చిన 2025.... ఆకాంక్షలు తీర్చేలా 2026




అమరావతి (చైతన్యరథం): ఈ ఏడాది (2025)లో కూటమి ప్రభుత్వం అద్భుతమైన విజయాలు సాధించింది. ఎన్నికల్లో ఇచ్చిన మెజార్టీ హామీలను నెరవేర్చింది. చెప్పని అంశాలను సైతం ప్రజలకు అందించింది. గత పాలకులు 2019-2024 మధ్య కాలంలో విభజనను మించిన విధ్వంసాన్ని చేశారు...ప్రజలు అనుభవించారు. 2024 ఎన్నికల్లో అద్భుత విజయం తర్వాత ఏర్పాటైన కూటమి ప్రభుత్వానికి తొలి ఆరు నెలలు అస్తవ్యస్తమైన వ్యవస్థలను సరి చేయడానికే కాలం సరిపోయింది. పూర్తి స్థాయి బడ్జెట్ కూడా ప్రవేశ పెట్టలేనంత రీతిలో అన్ని వ్యవస్థలను నాశనం చేసేసింది నాటి వైసీపీ ప్రభుత్వం. దీంతో విభజన తర్వాత రాష్ట్రాన్ని గాడిలో పెట్టడానికి నాటి చంద్రబాబు ప్రభుత్వం శ్రమించిన దానికంటే నేడు రెండింతలు ఎక్కువగా శ్రమించాల్సి వచ్చింది. ఆ తర్వాత 2025 తొలి నాళ్లల్లో రాష్ట్రంలోని వ్యవస్థలు నెమ్మదిగా గాడిలో పడ్డాయి. అప్పటి నుంచి రాష్ట్రంలో సంక్షేమాన్ని... అభివృద్ధిని కూటమి ప్రభుత్వం పరుగులు పెట్టించింది. కనీ వినీ ఎరుగని రీతిలో పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేసింది. ప్రభుత్వం ఏర్పాటు చేసిన వెంటనే కొన్ని సంక్షేమ పథకాలను ప్రారంభించినా... 2025 సంవత్సరంలో మాత్రం ఎన్నికల్లో ఇచ్చిన మెజార్టీ హామీలను సీఎం చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం నెరవేర్చింది. కేంద్రం పూర్తి స్థాయిలో అందిస్తున్న సహకారాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ సహా ప్రభుత్వ యంత్రాంగం అందిపుచ్చుకుంది. వివిధ రంగాల్లో అభివృద్ధిని పరుగులు పెట్టించడంతోపాటు... ప్రభుత్వం తీసుకున్న 23 పాలసీలతో దేశాన్ని ఆకర్షించే స్థాయికి రాష్ట్ర ప్రభుత్వం అద్భుత పనితీరు కనబరిచింది. ఈ క్రమంలోనే ప్రముఖ ఎకనమిక్ టైమ్స్ దినపత్రిక అందించే ప్రతిష్టాత్మక బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ది ఇయర్-2025 పురస్కారం సీఎం చంద్రబాబును వరించింది. రాష్ట్రం ఏ స్థాయిలో అభివృద్ధి దిశగా పరుగులు పెట్టిందనే విషయాన్ని చెప్పడానికి చంద్రబాబుకు దక్కిన ఈ అవార్డే నిదర్శనం.

## సంక్షేమానికి చిరునామాగా...

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి సంక్షేమ పథకాల అమలులో దూసుకుపోతూనే ఉంది. 2025లో కూటమి ప్రభుత్వం చూపించిన ప్రగతి వేరే లెవల్ అని చెప్పాల్సిందే. సూపర్ సిక్స్ పథకాలను సూపర్ హిట్ చేసింది. తల్లికి వందనం కింద రూ.10,090 కోట్లను రాష్ట్ర ప్రభుత్వం తల్లుల ఖాతాలో వేసింది. దీని ద్వారా 67.27 లక్షల మంది విద్యార్థులకు సాయం అందింది. ఇక స్త్రీ శక్తి పేరుతో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కల్పించింది. ఈ ఏడాది ఆగస్ట్ 15వ తేదీ నుంచి ఈ పథకాన్ని ప్రారంభిస్తే... ఇప్పటి వరకు 3.25 కోట్ల ప్రయాణాలు చేశారు. ఇప్పటి వరకు ఈ పథకానికి రూ.1,144 కోట్ల మేర ఖర్చు అయింది. ఇక దివ్యాంగులకు కూడా ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించింది. ఇక అన్నదాత సుఖీభవ పథకం కింద 46 లక్షల మంది రైతులకు మేలు జరిగింది. వారి ఖాతాల్లో రూ.6,310 కోట్లు జమ అయ్యాయి. దీపం-2 పథకం కింద ఏడాదికి 3 ఉచిత సిలిండర్‌లను మహిళలకు ఉచితంగా అందించారు. దీని కోసం రూ.2,684 కోట్లు ఖర్చు పెట్టారు... ఇప్పటికి దాదాపు 2 కోట్ల సిలిండర్ల పంపిణీ చేపట్టారు. ఇక సామాజిక భద్రత ఫించన్ల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం రికార్డులు బద్దలు కొట్టుకుంటూ వెళ్తోంది. ఈ పథకం కింద ఇప్పటి వరకు రూ. 50 వేల కోట్లను పంపిణీ చేశారు. అర లక్ష కోట్ల రూపాయల పంపిణీని పూర్తి చేసిన ఘనతను 2025వ సంవత్సరం దక్కించుకుని చరిత్రలో నిలిచిపోయింది. ఇక వివిధ వర్గాలకు ఇచ్చిన హామీల మేరకు డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్ స్కీంలను కూటమి ప్రభుత్వం అమలు చేసింది. మత్స్యకార భరోసా కింద ఏడాదికి 20 వేల చొప్పున 1.25 లక్షల మందికి రూ.250 కోట్లు పంపిణీ చేపట్టింది. ఆటో డ్రైవర్ల సేవలో పథకం ద్వారా ఏడాదికి ఒక్కో లబ్ధిదారుకు రూ.15,000... చొప్పున 2.90 లక్షల మందికి రూ.436 కోట్లు జమ చేసింది కూటమి సర్కార్. 8,427 మంది పాస్టర్లకు నెలకు రూ.5,000 చొప్పున గౌరవ వేతనం రూ.51 కోట్లు పంపిణీ చేశారు. అలాగే ఇమామ్‌లకు నెలకు రూ.10,000, మౌజన్లకు రూ.5,000 చొప్పున ఏడాదికి రూ.90 కోట్లు ఇచ్చారు. పురోహితులకు నెలకు రూ.15,000 వేతనం, నాయీ బ్రాహ్మణులకు నెలకు రూ.25,000కు వేతనాలను పెంచారు. ఇక జూనియర్ లాయర్‌లకు రూ.10,000 గౌరవ వేతనం ఇస్తున్నారు. ఇవి కాకుండా... వివిధ వర్గాలను ఆదుకునేందుకు వారికి అండగా నిలిచేందుకు మరిన్ని పథకాలను అందుబాటులోకి తెచ్చారు. దీంట్లో భాగంగానే మహిళలకు లక్ష కుట్టు మిషన్ల పంపిణీ చేశారు. నేతన్నలకు ఉచిత విద్యుత్ అందించారు. మర మగ్గాలకు నెలకు 500 యూనిట్లు, చేనేత మగ్గాలకు 200 యూనిట్ల ఉచితంగా విద్యుత్ అందుతోంది. గీత కార్మికులకు 10 శాతం మద్యం షాపుల కేటాయింపులు జరిగాయి. వివాదాలకు తావివ్వకుండా ఎస్సీ వర్గీకరణ - స్వర్ణకారులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేశారు. అలాగే ఈ ఏడాది మైనారిటీ సంక్షేమానికి రూ.3,670 కోట్లు వ్యయం చేశారు. ఇక గత పాలకులు కనికరం లేకుండా పేదలకు అన్నం పెట్టే అన్న క్యాంటీన్లను రద్దు చేశారు. వాటిని పునరుద్ధరించిన కూటమి ప్రభుత్వం... మళ్లీ రాష్ట్రవ్యాప్తంగా 204 అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేసి... ఇప్పటి వరకు 4 కోట్ల మంది ఆకలి తీర్చింది.

## కొలువుల జాతర... ఉద్యోగ నియామకాలు

ఇక యువతకు 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామనే హామీలో భాగంగా ప్రభుత్వం తరపున భారీ ఎత్తున ఉద్యోగాల కల్పనకు కూటమి సర్కార్ శ్రీకారం చుట్టడమే కాకుండా... ఎన్నో అడ్డంకులను అధిగమించి మెగా డీఎస్సీ నిర్వహించింది 15,491 మందిని టీచర్లుగా రిక్రూట్ చేసింది. ముఖ్యమంత్రి తొలి సంతకం చేసిన మెగా డీఎస్సీని 2025లో అమలు చేసింది కూటమి సర్కార్. ఇదే కాకుండా... కానిస్టేబుల్ పోస్టుల నియామకాన్ని పూర్తి చేసింది.. 5,757 మంది కానిస్టేబుళ్లకు నియామక పత్రాలు అందచేసింది కూటమి ప్రభుత్వం. అలాగే శిక్షణ పొందే పోలీస్ కానిస్టేబుళ్లకు స్టైఫండ్ ను రూ.4,500 నుంచి రూ.12,500కు పెంచారు. అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశాలకు గ్రాట్యుటీ అమలు చేసిందీ ఈ సంతవత్సరమే. ఇక గత ప్రభుత్వం వారసత్వంగా అప్పులనే కాదు.. చెత్తను కూడా అందించింది. దాదాపు 84 లక్షల టన్నుల చెత్తను ఎక్కడిదక్కడే వదిలేసి వైసీపీ ప్రభుత్వం గద్దె దిగింది. ఈ చెత్తను పూర్తిగా తొలగించడమే కాకుండా...ఈ చెత్త ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేసి సరఫరా చేసేందుకు డిస్కంలతో పట్టణాభివృద్ధి శాఖ విద్యుత్ కొనుగోలు ఒప్పందం చేసుకుంది. ఇక గత వైసీపీ ప్రభుత్వం రోడ్ల నిర్వహణను పూర్తిగా నిర్లక్ష్యం చేయడంతో వేల కిలో మీటర్ల మేర రోడ్లు ధ్వంసమయ్యాయి. ఈ ఏడాది రోడ్ల మరమ్మత్తుల నిమిత్తం రూ.1,000 కోట్ల కేటాయించింది కూటమి సర్కారు. అలాగే మరో రూ.3,000 కోట్లతో రహదారుల నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.


## చరిత్రను తిరగరాసేలా పారిశ్రామికాభివృద్ధి

ఇక 2025లో ఏపీలో పారిశ్రామిక రంగం పరుగులు పెట్టింది... చరిత్రను తిరగరాసే దిశగా అడుగులు వేసింది. ముఖ్యంగా ఐటీ, ఏఐ డేటా సెంటర్లు, తదితర రంగాల్లో కీలక పెట్టుబడులు వచ్చాయి. ఉమ్మడి రాష్ట్రంగా ఉన్నప్పుడు రాష్ట్రానికి మైక్రో సాఫ్ట్ తెచ్చి సీఎం చంద్రబాబు అభివృద్ధికి బాటలు వేశారు. దాన్ని మరోసారి గుర్తుకు తెచ్చేలా ఈ ఏడాది విశాఖకు గూగుల్ ఏఐ డేటా సెంటర్ వచ్చింది. ఈ కలను సాకారం చేసే విషయంలో మంత్రి నారా లోకేష్ కీలక భూమిక పోషించారు. ఇవే కాకుండా... కాగ్నిజెంట్, టీసీఎస్ వంటి ఎన్నో ప్రతిష్టాత్మక ఐటీ కంపెనీలు ఏపీకి వచ్చాయి. రాష్ట్రంలో పారిశ్రామిక రంగాన్ని అభివృద్ధి చేసేలా మొత్తంగా 23 కొత్త పాలసీలను రూపొందించింది కూటమి ప్రభుత్వం. అలాగే పరిశ్రమలకు రాయితీల కోసం ఎస్క్రో ఖాతాలు తెరవాలనే నిర్ణయం తీసుకున్నారు. పారిశ్రామిక ప్రోత్సాహకాల నిమిత్తం ఎస్క్రో ఖాతాలు తెరిచే తొలి రాష్ట్రంగా ఏపీ చరిత్రలో నిలిచిపోయింది. ఇక విశాఖలో జరిగిన సీఐఐ సమ్మిట్ ది మరో చరిత్ర అనే చెప్పాలి. ఈ సదస్సులో 610 ఒప్పందాలు. రూ.13.25 లక్షల కోట్ల పెట్టుబడులు, 16.13 లక్షల ఉద్యోగాలకు రోడ్ మ్యాప్ సిద్ధమైంది. ఇప్పటి వరకూ జరిగిన 13 ఎస్ఐపీబీ సమావేశాల్లో రూ.8.55 పెట్టుబడులు, 8.23 లక్షల ఉద్యోగాలకు రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ఇక 175 నియోజకవర్గాల్లో ఎంఎస్ఎంఈ పార్కులు, వన్ ఫ్యామిలీ వన్ ఎంట్రప్రెన్యూర్ పాలసీ వంటివి అభివృద్ధి పుంజుకునేందుకు దోహదం చేస్తున్నాయి. ఇక ఈ ఏడాది విశాఖ రూపు రేఖలు మారి... అంతర్జాతీయ స్థాయి నగరంగా ఆవిర్భవించేందుకు బీజాలు పడ్డాయి. విశాఖను ఐటీ హబ్ చేసేలా గూగుల్ - రిలయన్స్ డేటా సెంటర్, టీసీఎస్ ప్రారంభం, కాగ్నిజెంట్ కంపెనీల కార్యాల యాల ఏర్పాటుకు శంకుస్థాపనలు జరిగాయి. విద్య, వైద్యం, రవాణా, తదితర రంగాల్లో పరిశోధనలతో పాటు ఇతర అంశాల్లో వినియోగం కోసం ఏర్పాటు అవుతున్న అమరావతి క్వాంటం వ్యాలీకి ఈ ఏడాదే అడుగులు పడ్డాయి. రూ.50 వేల కోట్లకు పైగా వ్యయంతో

- (మిగతా వివరాలు 3లో)



# ఇటు సంక్షేమం...
# అటు అభివృద్ధి పరుగులు







(2వ పేజీ తరువాయి)

రాజధాని అమరావతి నిర్మాణ పనులు వేగవంతం అయ్యాయి. ఈ స్థాయిలో కీలక నిర్ణయాలు తీసుకోవడం...స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ద్వారా పారిశ్రామిక రంగానికి అనుకూలంగా పాలసీలు తీసుకురావడంతో సీఎం చంద్రబాబును ప్రతిష్టాత్మక ఎకనమిక్ టైమ్స్ అందించే బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ది ఇయర్-2025 అవార్డు వరించింది. నాయుడు గిరీ అంటే ఏంటో సీఎం చంద్రబాబు చూపించారు. 2025లో కూటమి పనితీరు ఎంత అద్భుతంగా ఉందోనని చెప్పడానికి చంద్రబాబుకు వచ్చిన అవార్డే నిలువెత్తు నిదర్శనం.

### ప్రక్షాళన చేశారు... పరుగులు పెట్టిస్తున్నారు.

కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టే నాటికి మెజార్టీ వ్యవస్థలు నిర్వీర్యం అయ్యాయి. విద్యా, వైద్య రంగాలు కుదేలయ్యాయి. ఇక దేవదాయ శాఖ, టీటీడీ వంటి వ్యవస్థలను అపవిత్రం చేసేలా గత ప్రభుత్వం వ్యవహరించింది. ఇలా అస్తవ్యస్తమైన వ్యవస్థలు...వివిధ శాఖలు ఈ ఏడాది దాదాపు గాడిలో పడ్డాయనే చెప్పాలి. తిరుమల సహా దేవాలయాల సేవల్లో పెనుమార్పులు తెచ్చారు. 15 ప్రధాన ఆలయాల్లో నిత్యాన్నదానాలు ప్రారంభించారు. ఇక విశాఖలో యోగాంధ్ర నిర్వహణ ప్రపంచ రికార్డులను సృష్టించింది. విశాఖకు అంతర్జాతీయ స్థాయి గుర్తింపు తెచ్చింది. కర్నూలులో సూపర్ జీఎస్టీ సభ సక్సెస్ అయింది. అలాగే వైద్య రంగంలో సంస్కరణలు తెస్తూ... పేద వైద్య విద్యార్థులకు అదనంగా 110 వైద్య విద్య సీట్లను అందుబాటులో తెచ్చేలా పీపీపీ విధానంలో మెడికల్ కాలేజీల నిర్మాణానికి శ్రీకారం చుట్టింది ప్రభుత్వం. ఇక డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నేతృత్వంలోని కీలక పంచాయతీ రాజ్ వ్యవస్థ గాడిలో పడింది. పల్లె పండుగ ద్వారా గ్రామాల్లో 4,000 కి.మీ. రోడ్ల నిర్మాణాలు జరుగుతున్నాయి. అలాగే రాష్ట్రమంతటా ఒకే రోజు 13,326 గ్రామ సభల నిర్వహణతో, దాదాపు 3 వేల పనులకు శ్రీకారం చుట్టారు. మన గ్రామాల సత్తా చాటేలా ఈ గ్రామ సభలను నిర్వహించడంలో పవన్ కళ్యాణ్ చొరవ చూపారు. ఇక అడవి తల్లి బాట కార్యక్రమంతో గిరిజన తండాలకు రోడ్ల నిర్మాణంపై పవన్ ప్రత్యేక శ్రద్ధ కనబరిచారు. శివారు గ్రామాలకు 4జీ నెట్వర్క్ కల్పించే దిశగా పనులు జరుగుతున్నాయి. అలాగే పంచాయతీ రాజ్ వ్యవస్థలో పదోన్నతులు కల్పించారు, 15వ ఆర్థిక సంఘం నిధుల విడుదల చేశారు. 95 సీఎస్ఎస్ పథకాల పునరుద్ధరణ చేయడం ద్వారా కేంద్ర నిధులు రాష్ట్రానికి వచ్చేలా వెసులుబాటు కల్పించారు. ఇక రాష్ట్రానికి కుంకీ ఏనుగులు వచ్చాయి. దీంతో పాటు ప్రతీ ఇంటికి అమరజీవి జలధార పేరుతో మంచినీటి కుళాయి కనెక్షన్లు అందించేందుకు రూ.3,050 కోట్లతో ప్రాజెక్ట్‌కు రూపకల్పన చేశారు. 1.21 కోట్ల మంది దాహార్తిని తీర్చాలని లక్ష్యంగా పెట్టుకుని పవన్ ఈ ప్రాజెక్టుపై ఫోకస్ పెట్టారు. మొత్తంగా స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ గవర్నెన్సుతో కూటమి సర్కారు అభివృద్ధి దిశగా దూసుకెళ్తోంది.

### సీమకు జలసిరులు... ధాన్య రాశులు... గృహప్రవేశాలు

అలాగే 100 రోజుల్లోనే హంద్రీనీవా కాలువ విస్తరణ పనులు చేపట్టి కూటమి ప్రభుత్వం రికార్డు సృష్టించింది. చెరువులు, ప్రాజెక్టులు నింపి రాయలసీమకు సాగు, తాగునీటిని ప్రభుత్వం అందించింది. సమర్థ నీటి నిర్వహణతో 6.08 మీటర్లకు భూగర్భ జలాలు పెరిగాయి. ఇక పోలవరం పనుల్లో పురోగతి పరుగులు పెడుతోంది. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ చెల్లింపులను వేగవంతం చేశారు. వేగంగా వెలిగొండ పనులను ప్రారంభించి... 2026లో పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. అలాగే రికార్డ్ స్థాయిలో ధాన్యాన్ని సేకరించారు. 24 గంటల్లో రైతుల ఖాతాల్లో ధాన్యం సేకరణ డబ్బులను జమ చేసేలా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంది. ఈ ఖరీఫ్ సీజన్లో 34.23 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించిన రాష్ట్ర ప్రభుత్వం... 5.48 లక్షల మంది రైతులకు రూ.8,120 కోట్లు జమ చేసింది. ఇక మార్కెట్ ఇంటర్వెన్షన్ ద్వారా పొగాకు, మామిడి, కోకో, ఉల్లి సహా పంటలకు రూ.1,100 కోట్లకు పైగా సాయం అందించింది. ఇలాంటి వివిధ రకాల చర్యల ద్వారా రాష్ట్ర ఆర్థిక అభివృద్ధి డబుల్ డిజిట్ గ్రోత్.. 11.28 శాతంగా నమోదు చేసుకుంది. అంతే కాకుండా... రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు పెట్టాల్సిన మూల ధన వ్యయం కూడా పెరిగింది. అలాగే రెవెన్యూ రంగంలో కీలక నిర్ణయాలు తీసుకున్నారు.. రైతుల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేసింది. రాష్ట్రవ్యాప్తంగా రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. రాజ ముద్రతో పట్టాదారు పాస్ పుస్తకాలు ఇచ్చారు. నాలా చట్టం రద్దు చేశారు. ఇళ్లు లేని పేదలకు గ్రామాల్లో 3 సెంట్లు, పట్టణాల్లో 2 సెంట్లు ఉచితంగా స్థలం ఇచ్చేందుకు దరఖాస్తుల స్వీకరణ పూర్తి చేసింది. దీంతో పాటు 3 లక్షల ఇళ్లల్లో సామూహిక గృహ ప్రవేశాల కార్యక్రమాన్ని నిర్వహించి... లబ్ధిదారులకు ఇళ్ల తాళాలను ఈ ఏడాదే ప్రభుత్వం అందచేసింది. ఇక గేట్స్ ఫౌండేషన్, టాటా సౌజన్యంతో సంజీవని ప్రాజెక్టును కుప్పంలో పైలెట్‌గా ఏర్పాటు చేశారు. భవిష్యత్తులో రాష్ట్ర ప్రజలకు ఈ పథకం సంజీవనిగా మారనుంది. అలాగే డిజి హెల్త్ కేర్, యూనివర్సల్ హెల్త్ పాలసీల వంటి వాటితో వైద్యారోగ్య రంగంలో విప్లవాత్మక సంస్కరణలు తెచ్చింది కూటమి ప్రభుత్వం. విద్యా వ్యవస్థలో పెనుమార్పులను తీసుకొచ్చింది రాష్ట్ర ప్రభుత్వం. మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ నిర్వహించారు. అలాగే డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం, సర్వేపల్లి రాధాకృష్ణ కిట్లను విద్యార్థులకు ఎలాంటి రాజకీయ నేతల బొమ్మలు లేకుండా అందచేశారు. ఇక టీచర్ల బదిలీలను పారదర్శకంగా చేపట్టి...ఆదర్శంగా నిలిచింది విద్యా శాఖ. 1వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు 75 లక్షల విద్యార్థులకు హెల్త్ చెకప్, విద్యార్థుల్లో పరిశుభ్రత, ఆరోగ్యకరమైన అలవాట్లు పెంచేలా 'ముస్తాబు' కార్యక్రమాన్ని చేపట్టింది రాష్ట్ర ప్రభుత్వం.

### ఛార్జీలు తగ్గాయి... నేరాలూ తగ్గాయి..

గత ప్రభుత్వం పీపీఏల రద్దుతో పూర్తిగా విద్యుత్ వ్యవస్థను నాశనం చేసింది. అలాంటి విద్యుత్ వ్యవస్థ ఈ ఏడాది గాడిన పడింది. విద్యుత్ ఛార్జీలు పెంచుతూ... ప్రజలపై గత ప్రభుత్వం భారీ ఎత్తున ఆర్థిక భారాన్ని వేసింది. కానీ కూటమి ప్రభుత్వం తొలిసారిగా ట్రూ డౌన్ అమలు చేసింది. దీంతో విద్యుత్ ఛార్జీలు కొంత మేర తగ్గాయి. ఇదే కాకుండా... విద్యుత్ కొనుగోళ్ల ధరలు తగ్గించేలా రాష్ట్ర ప్రభుత్వం కార్యాచరణ రూపొందించింది. ప్రస్తుతం ప్రభుత్వం కొనుగోలు చేసే విద్యుత్ యూనిట్ ధర రూ.5.19 నుంచి రూ.4.80కు తగ్గేలా చర్యలు చేపట్టింది కూటమి ప్రభుత్వం. ఇక క్లీన్ ఎనర్జీ ప్లాంట్ల స్థాపనకు రూ.3 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయి. 20 లక్షల ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు ఉచితంగా సోలార్ రూఫ్ టాప్ - బీసీలకు రూ.20 వేల అదనపు సాయం అందించనుంది ప్రభుత్వం. ఇక వైసీపీ ప్రభుత్వంలో క్రైమ్ రేట్ గరిష్ఠంగా ఉండేది. కానీ ఈ ఏడాది కూటమి ప్రభుత్వం తీసుకున్న చర్యలతో క్రైమ్ రేట్ తగ్గింది. నేరాలకు శిక్షలు పడ్డాయి. గంజాయి-డ్రగ్స్ అరికట్టేలా ఈగల్ టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేశారు. ఇది చాలా వరకు సక్సెస్ అయింది. ఇక స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ గవర్నెన్స్, వాట్సప్ గవర్నెన్స్, డేటా డ్రివెన్ డెసిషన్స్, విపత్తుల నిర్వహణ, పీ4 వంటి వాటి ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంది. ఇక భవిష్యత్ అభివృద్ధి ప్రణాళికల్లో భాగంగా విశాఖపట్నం, అమరావతి, తిరుపతి కేంద్రంగా 3 రీజియన్లుగా అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ సిద్ధం చేసింది. కీలకమైన పూర్వోదయ పథకంలో రాష్ట్రానికి చోటు దక్కింది. విశాఖ రైల్వేజోన్ ప్రధాన కార్యాలయం పనులు ప్రారంభమయ్యాయి. ఇక కేంద్రంతో సమన్వయం చేసుకుంటూ దాదాపు 90 కేంద్ర పథకాలు పునరుద్ధరించారు. కేంద్రం, ప్రధాని మోదీ సహకారంతో రాష్ట్రానికి వివిధ పరిశ్రమలు వచ్చాయి. విశాఖ స్టీల్ ప్లాంట్ సెంటిమెంట్ నిలబడింది. విశాఖ స్టీల్ ప్లాంట్‌కు రూ. 11440 కోట్లతో కేంద్రం ఊతమిచ్చింది. రాష్ట్రానికి సెమీ కండక్టర్ పరిశ్రమలు వచ్చాయి. దీంతో పాటు రూ.లక్ష కోట్ల విలువైన నేషనల్ హైవే ప్రాజెక్టులు, రైల్వే ప్రాజెక్టులు వచ్చాయి. ఇక ఈ ఏడాది చివర్లో కొత్తగా మరో రెండు జిల్లాల ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి ప్రజామోదం లభించింది. దీంతో 26 నుంచి 28కి ఏపీలో జిల్లాల సంఖ్య పెరగనుంది.

### 2026లో ఘనమైన లక్ష్యాలు

ఇక 2026వ ఏడాదిలో కూడా ఘనమైన లక్ష్యాలను ఏర్పాటు చేసుకుంది కూటమి ప్రభుత్వం. ముఖ్యంగా రెవెన్యూ సమస్యలను వీలైనంత ఎక్కువ స్థాయిలో పరిష్కరించాలని, వివాదాల్లేని భూములను రైతులకు, భూ యజమానులకు అందించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ప్రజలకు మరింతగా సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలు అందించడంతోపాటు... సంపద సృష్టి, పారిశ్రామికాభివృద్ధి వంటి అంశాలపై దృష్టిపెట్టేలా కూటమి ప్రభుత్వం నూతన ఏడాదివైపు ముందడుగు వేస్తోంది.






చైతన్యరథం

# వ్యాపారితో ఎస్ఐ ఘర్షణ

- పొదిలి ఘటనపై చర్యకు సీఎం ఆదేశాలు
- విచారణ, బాధ్యులపై చర్యకు డీజీపీకి డైరెక్షన్
- ఎస్ఐను విఆర్‌కు పంపామని తెలిపిన అధికారులు
- ప్రజల గౌరవానికి భంగం కలిగించొద్దన్న సీఎం



అమరావతి (చైతన్య రథం): ప్రకాశం జిల్లా పొదిలి పట్టణంలో స్థానిక వ్యాపారికి, పోలీసులకు జరిగిన ఘర్షణపై ముఖ్యమంత్రి చంద్రబాబు విచారణకు ఆదేశించారు. స్థానిక ఎస్ఐ అకారణంగా దాడి చేశారనే వ్యాపారుల ఆరోపణపై విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు స్పష్టం చేశారు. వివరాల్లోకి వెళ్తే... పొదిలి పట్టణంలో అవినాష్ అనే వ్యాపారికి, పట్టణ ఎస్సై వేమనకు మధ్య ఘర్షణ జరిగింది. ఈనెల 24న సాయంత్రం 5 గంటల సమయంలో షాప్‌వద్ద లారీ నుంచి ఎరువులను అన్‌లోడ్ చేసే క్రమంలో వెంటనే లారీని అక్కడనుంచి తొలగించాలని పోలీసులు కోరిన సందర్భంలో వివాదం రేగింది. తరువాత రోజు క్రిస్మస్ పండగ సందర్భంగా రోడ్లపై రద్దీ కారణంగా ట్రాఫిక్‌ను క్లియర్ చేసే క్రమంలో ఇరువురి మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. ఈ సందర్భంలో తమపై లాఠీతో దాడి చేశారని అవినాష్‌తోపాటు ఆయన కుటుంబీకులు ఎస్ఐపై ఆరోపించారు. దీనిపై వ్యాపార వర్గాలు తీవ్ర అభ్యంతరం వక్తం చేస్తూ ఆందోళన చేయడంతోపాటు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశాయి. ఘటనపై ప్రాథమిక విచారణ జరిపిన జిల్లా ఎస్పీ.. ఎస్ఐ వేమనను విఆర్‌కు పంపుతూ రెండురోజుల క్రితం ఆదేశాలు ఇచ్చారు. ఘర్షణకు కారణాలు, పోలీసుల చర్యలు, వ్యాపారవర్గాల ఆందోళనపై డీజీపీ హరీష్ కుమార్ గుప్తా, హోంమంత్రి వంగలపూడి అనితతో ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడారు. ఘటనపై ఇప్పటికే మంత్రులు, అధికారులు స్పందించారని వివరించారు. సదరు పోలీసు ఎస్ఐకు ముందుగా ఛార్జ్ మెమో ఇచ్చి వివరణ తీసుకున్నామని... ప్రాథమిక నివేదిక ఆధారంగా ఎస్ఐ వేమనను విఆర్‌కు పంపామని డీజీపీ వివరించారు. ఇలాంటి ఘటనలు జరగకుండా చూసుకోవాలని... సాధారణ ప్రజలపట్ల వ్యవహరించే విషయంలో జాగ్రత్తగా ఉండాలని సీఎం సూచించారు. పొదిలి ఘటనపై పూర్తిస్థాయి విచారణ జరిపి తదుపరి చర్యలు తీసుకోవాలని సీఎం చంద్రబాబు.. డీజీపీని ఆదేశించారు. ప్రజలు, వ్యాపారుల గౌరవానికి భంగం కలగకుండా చూడాల్సిన అవసరం ఉందని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.

# ద్రాక్షారామంలో శివలింగం ధ్వంసం దారుణం



– మంత్రి ఆనం ఖండన

– బాధ్యులపై కఠినచర్యలకు ఆదేశం

అమరావతి (చైతన్యరథం): డా. బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ద్రాక్షారామంలో శివలింగాన్ని గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేసిన ఘటనను రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి తీవ్రంగా ఖండించారు. పవిత్రమైన శైవ క్షేత్రంలో ఇటువంటి ఘటన చోటుచేసుకోవడం అత్యంత దారుణమని, భక్తుల మనోభావాలను తీవ్రంగా గాయపరిచే చర్యగా మంత్రి పేర్కొన్నారు. ఘటనపై జిల్లా మంత్రి వాసం శెట్టి సుభాష్, కలెక్టర్ డాక్టర్ మహేష్ కుమార్, ఎస్పీ రాహుల్ మీనా, దేవాదాయ శాఖ కమిషనర్ రామచంద్ర మెహన్‌లతో ఫోన్ లో మాట్లాడి పూర్తి వివరాలను మంత్రి తెలుసుకున్నారు. ఈ ఘటనకు బాధ్యులైన వారిని తక్షణమే గుర్తించి శాఖాపరంగానూ, చట్టపరంగానూ కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ద్రాక్షారామం దేవస్థానం పురావస్తు శాఖ ఆధీనంలో ఉన్నప్పటికీ, ఇటువంటి ఘటనలు జరగడం విచారకరం అని మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. ఘటనకు సంబంధించి నిందితులను గుర్తించేందుకు ఇప్పటికే నాలుగు ప్రత్యేక పోలీస్ బృందాలను ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ రాహుల్ మీనా తెలిపారు. భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా ఆలయ పరిసరాల్లో భద్రతా చర్యలను మరింత కట్టుదిట్టం చేయాలని మంత్రి ఆదేశించారు. పురావస్తు శాఖ, దేవాదాయ శాఖ, పోలీస్ శాఖల మధ్య సమన్వయంతో ఆలయాల రక్షణకు ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తామన్నారు. దేవాలయాల పవిత్రత పరిరక్షణలో, భద్రత విషయంలో ప్రభుత్వం ఏ మాత్రం రాజీ పడబోదని మంత్రి ఆనం స్పష్టం చేశారు.

# వైసీపీ నేత వేధింపులు

- న్యాయం చేయాలని బాధితుడి విన్నపం
- సంత భూమిని కబ్జా చేసిన ఎమ్మెల్సీ భరత్ పీఏ
- డూప్లికేట్ పట్టాలతో దేవాలయ స్థలాలను ఆక్రమించేందుకు వైసీపీ నేతల యత్నం
- టీడీపీ కేంద్ర కార్యాలయంలో జనం వినతులు
- అర్జీలు స్వీకరించిన మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఖాదీ అండ్ విలేజ్ ఇండస్ట్రీస్ బోర్డు చైర్మన్ కేకే చౌదరి



అమరావతి (చైతన్యరథం): టీడీపీ అభిమానినైన తనను వైసీపీ నేతలు పార్టీ మారాలని బెదిరింపులకు గురిచేస్తున్నారని వైఎస్ఆర్ కడప జిల్లాకు చెందిన ధనుంజయ.. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన ప్రజావినతుల స్వీకరణ కార్యక్రమంలో నేతలకు విన్నవించుకున్నారు. కడప నగరంలో గత 40 ఏళ్లుగా వస్త్ర దుకాణం నిర్వహిస్తూ జీవనం సాగిస్తున్న తాను 1983 నుంచి టీడీపీ అభిమానిని తెలిపారు. తనను వైసీపీలో చేరాలని ఒత్తిడి చేస్తూ పులివెందులకు చెందిన రఘునాథ రెడ్డి బెదిరింపులకు పాల్పడుతున్నారు. తన దుకాణాన్ని బలవంతంగా గిఫ్ట్ డీడ్ చేయించుకున్నారు. ఎదురు తిరిగితే చంపుతామని బెదిరించారు. భార్య క్యాన్సర్‌తో బాధపడుతున్న సమయంలోనూ వేధించారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో పవన్ కుమార్‌కు ఇచ్చిన తుపాకీ లైసెన్స్‌తో తన ప్రాణాలకు ముప్పు ఉందని, వెంటనే ఆ లైసెన్స్‌ను రద్దు చేసి తనకు కుటుంబానికి రక్షణ కల్పించాలని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఏపీ ఖాదీ అండ్ విలేజ్ ఇండస్ట్రీస్ బోర్డు చైర్మన్ కే.కే. చౌదరిలకు అర్జీ ఇచ్చి ధనుంజయ అభ్యర్థించారు.

చిత్తూరు జిల్లా రామకుప్పం మండలం గోవిందపురం గ్రామానికి చెందిన జయశంకర్ గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తమ గ్రామంలో గత 40 సంవత్సరాలుగా ప్రతి ఆదివారం పంచాయితీ పరిధిలో సంత జరుగుతోందన్నారు. డీఎల్పీఓ ఆదేశాల మేరకు సంవత్సరానికి ఒకసారి వేలం ద్వారా సంత గేటు కేటాయించేవారు. అయితే 2019లో వైఎస్ఆర్‌సీపీ ప్రభుత్వం వచ్చిన తరువాత కరోనాతో సంత నిలిచిపోవడంతో ఆ స్థలాన్ని వైఎస్ఆర్‌సీపీ ఎమ్మెల్సీ భరత్ పీఏ జి. మురుగేష్ ఆక్రమించుకున్నాడు. ఆ భూమిలో ప్రజల అవసరాల కోసం ఉన్న తాగునీటి బోరును కూడా నిర్వీర్యం చేశాడు. విజలాపురం–కుప్పం ప్రధాన రోడ్డుపై ఉన్న సుమారు రూ.50 లక్షల విలువైన ఈ భూమిలో బాత్రూంలు, నీటి సంపులు నిర్మించి, జేసీబీ, ట్రాక్టర్లు ఉంచి పూర్తిగా కబ్జా చేశాడు. వారిపై చర్యలు తీసుకోని అక్రమ నిర్మాణాలను తొలగించి ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకొలని కోరారు.

అనంతపురానికి చెందిన సర్ధార్ గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. జనశక్తినగర్‌లోని సర్వే నెం.73లో యా.0.25 సెంట్ల బోకు స్థలంలో గత 25 సంవత్సరాలుగా ముత్యాలమ్మ అమ్మవారి గుడి, ఆంజనేయస్వామి గుడి, రామాలయం, కమిటీ హాల్, సుబానీ దర్గా ప్రజల సహకారంతో నిర్మించి భక్తులు పూజలు నిర్వహిస్తున్నారన్నారు. అయితే సదరు స్థలానికి సంబంధించి డూప్లికేట్ పట్టాలు సృష్టించి వైసీపీకి చెందిన వ్యక్తులు ఆక్రమణకు ప్రయత్నించారు. దానిని అడ్డుకునేందుకు పడమర వైపున కాంపౌండ్ వాల్ నిర్మించాం. ఈ నేపథ్యంలో అనంతపురం 4వ పట్టణ పోలీస్ స్టేషన్‌లో తమపై తప్పుడు కేసులు నమోదు చేశారు. విచారణ జరపకుండానే వైసీపీ నేతలతో కుమ్మక్కై పంచాయితీ కార్యదర్శి, ఇతర అధికారులు తమ కమిటీ సభ్యులపై కేసులు పెట్టారు. వారిపై చర్యలు తీసుకోని తమ సమస్యను పరిష్కరించాలని కోరాడు.

కాకినాడ జిల్లా తుని మండలం ‘డి. పోలవరం గ్రామానికి చెందిన లోవరాజు గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తమ గ్రామంలో తమ తండ్రి సూర్యారావు పేరిట సర్వే నెం. 83/5లో యా.1.01 ట్ల భూమి మంగలి మాన్యంగా పట్టా నెం.255తో, పాసుపుస్తకం ద్వారా రెవెన్యూ రికార్డుల్లో నమోదు అయి ఉంది. ఈ భూమికి సంబంధించి కోర్టుల్లో కేసులు పెండింగ్‌లో ఉన్నప్పటికీ, ప్రత్యర్థి తప్పుడు పత్రాలతో కేసు వేసి ఎక్స్‌పార్టీ ఇంజక్షన్ తెచ్చుకున్నాడు. సివిల్ తగాదా అయినప్పటికీ తుని రూరల్ పోలీసులు జోక్యం చేసుకుని వృద్ధుడైన తన తండ్రి సహా కుటుంబ సభ్యులను స్టేషన్‌లో నిర్బంధించి భూమి అప్పగించాలంటూ బెదిరించారు. ఈ వ్యవహారంపై తక్షణ విచారణ జరిపి తమకు న్యాయం చేయాలని కోరారు.

పల్నాడు జిల్లా వెల్దుర్తి మండలం ఉప్పలపాడు గ్రామానికి చెందిన మల్లిఖార్జున రావు గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ..తమ గ్రామంలో సర్వే నెం. డి–17ఏ లోని 1.80 ఎకరాల భూమిని 28-01-1970న చట్టబద్ధంగా కొనుగోలు చేసినప్పటికీ బైరెడ్డి వెంకటరెడ్డి, పాపిరెడ్డి, బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి, తదితరులు అక్రమంగా తన భూమిలో 1.00 ఎకరం వారి పేర్లపై నమోదు చేయించుకున్నారు.ఈ అక్రమానికి సంబంధించి ఎంఆర్వో కార్యాలయంలో ఫిర్యాదు చేసినప్పటికీ ఇప్పటివరకు న్యాయం జరగలేదు. వారిపై చర్యలు తీసుకోని తక్షణమే విచారణ జరిపి అక్రమ ఎంట్రీలను రద్దు చేసి న్యాయం చేయాలని కోరారు.

గుంటూరు జిల్లా పెదకాకానికి చెందిన యశోద సుధారాణి గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ..తమకు ఆడపిల్ల పుట్టిన తర్వాత తన భర్త, అత్తమామలు తనను వేధింపులకు గురి చేస్తున్నారని ఫిర్యాదు చేశారు. అర్ధరాత్రి సమయంలో భర్త, మామయ్య కలిసి తిడుతూ తన బెదిరింపులకు గురి చేస్తున్నారు. విడాకులు ఇవ్వాలని ఒత్తిడి చేస్తూ అసభ్యంగా మాట్లాడుతూ పదేపదే వేధింపులు పాల్పడుతున్నారు. ఈ విషయమై మంగళగిరి డీఎస్పీ కార్యాలయంలో ఫిర్యాదు చేసినప్పటికీ ఇప్పటివరకు న్యాయం జరగలేదు. వారిపై చర్యలు తీసుకోని తమ సమస్యను పరిష్కరించాలని కోరారు.

చిత్తూరు జిల్లా రామకుప్పం మండలం గోవిందపల్లి గ్రామానికి చెందిన జయశేఖర్ గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ..తమకు గ్రామంలో సర్వే నెం. 37/7లో 2 ఎకరాలు, 37/9లో 3 ఎకరాల 4 సెంట్ల భూమి ఉందని తెలిపారు. గత ప్రభుత్వంలో తమ భూమికి చెందిన పట్టాలు రద్దు చేశారు. దీనిపై పలుమార్లు ఫిర్యాదు చేసినా ఎలాంటి న్యాయం జరగలేదు. తమ భూమికి పట్టాలు మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

# వైద్య సిబ్బంది తీరు మారాలి

- ఆరోగ్య భద్రత సంకల్పం కావాలి
- రోగుల ముఖాల్లో చిరునవ్వే లక్ష్యం కావాలి
- వైద్య ఆరోగ్య మంత్రి సత్యకుమార్ పిలుపు
- సిబ్బంది, ప్రజలకు హ్యాపీ న్యూఇయర్



అమరావతి(చైతన్యరథం): సమగ్ర ప్రజారోగ్య భద్రత సాధనకు వైద్యులు, ఇతర సిబ్బంది తీరు మారాలని, దీంతోపాటు ప్రజల ఆచార వ్యవహారాలు, జీవనశైలిలో సమగ్ర మార్పురావాలని వైద్య ఆరోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆకాంక్షించారు. ఈ దిశగా అందరూ నూతన సంవత్సరం సందర్భంగా సంకల్పం తీసుకోవాలని మంత్రి విజ్ఞప్తి చేశారు. వైద్య సిబ్బందికి, రాష్ట్ర ప్రజలకు మంత్రి నూతన శుభాకాంక్షలు తెలిపారు. ప్రజారోగ్య పరిరక్షణ కేవలం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదని, ఈ లక్ష్య సాధనకు ప్రజల పూర్తి భాగస్వామ్యం కీలకమని మంగళవారం ఒక ప్రకటనలో స్పష్టం చేశారు. వ్యక్తిగత పరిశుభ్రత, నివాస ప్రాంతాల్లో పారిశుధ్యం, ఆరోగ్యకరమైన జీవన విధానం పట్ల ప్రజలు శ్రద్ధ వహించాలని కోరారు. వేగంగా విస్తరిస్తున్న మధు మేహం (బ్లడ్ షుగర్), రక్తపోటు (బ్లడ్ ప్రెషర్), క్యాన్సర్ వంటి అసంక్రమణ (నాన్ కమ్యునకబుల్ డిసీజెస్) వ్యాధులకు అరికట్టడానికి ప్రజల జీవన విధానంలో సమగ్ర మార్పుల అవసరాన్ని మంత్రి నొక్కి వక్కాణించారు. ఆరోగ్యకరమైన ఆహారం, నిత్య వ్యాయామం, యోగా, ధ్యానం ప్రక్రియల ద్వారా శారీరక, మానసిక ఆరోగ్య పరిరక్షణపై ప్రజలు దృష్టి పెట్టాలని విజ్ఞప్తి చేశారు. డయేరియా, విషజ్వరాలు వంటి సంక్రమణ వ్యాధులు (కమ్యున కబుల్ డిసీజెస్) నివారణకు వ్యక్తిగత పరిశుభ్రత, పరిసర ప్రాంతాల్లో పారిశుధ్యం ఎంతో ప్రధానమని వ్యాఖ్యానించారు. ఈ విషయాల్లో ప్రజలు ప్రజల నిర్లక్ష్యం, అజాగ్రత్త వలన ప్రభుత్వ ప్రయత్నాలు పూర్తి స్థాయిలో ఆశించిన మేర ఫలితాలు ఇవ్వడం లేదని మంత్రి ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వాసుపత్రుల్లోని వైద్యులు, ఇతర సిబ్బంది విధుల నిర్వహణలో వెల్లడవుతున్న కొన్ని లోపాలపై ఆందో ళన వ్యక్తం చేశారు. ప్రజారోగ్య పరిరక్షణ కోసం కూటమి ప్రభుత్వం భారీగా నిధులు కేటాయిస్తోందని, ఆశించిన ఫలితాలు రావాలంటే వైద్యులు, పారా మెడికల్ సిబ్బంది దృక్పథాల్లో మార్పు రావాలని స్పష్టం చేశారు. వైద్యులు, ఇతర సిబ్బంది రోగులపై సానుభూతితో వ్యవహరించాలని, రోగుల ముఖాల్లో చిరునవ్వే వారి లక్ష్యం కావాలని, రోగులకు సేవచేయడం తమకు లభించిన ఒక మహత్తర అవకాశంగా భావించాలని సూచించారు. ఆరోగ్యాంధ్ర సాధనగా ముఖ్యమంత్రి చంద్రబాబు ఆశయాలకను గుణంగా అందరూ సమష్టి కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.

## 'ప్రజల సేవలో ప్రభుత్వం'...

# పండుగలా జరుపుదాం

- చేసిన మంచిని ప్రజలకు చెబుదాం
- ఆ బాధ్యత నేతలు, కార్యకర్తలదే
- సీఎం చంద్రబాబు సారథ్యంలో విధ్వంసం నుంచి వికాసం దిశగా రాష్ట్రం
- సంక్షేమం-అభివృద్ధి రెండు కళ్లులా చంద్రన్న పాలన
- టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు

అమరావతి (చైతన్యరథం): మాటలు చెప్పడం కాదు.. చేతల్లో చేసి చూపించడమే నిజమైన సుపరిపాలన అని నమ్మిన సీఎం చంద్రబాబు... నేడు కూటమి ప్రభుత్వంలో అలాంటి సుపరిపాలననే రాష్ట్ర ప్రజలకు అందిస్తున్నారని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తోందన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం సాధించిన విజయాలను, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాల్సిన బాధ్యత పార్టీ కార్యకర్తలు, నాయకులు, శ్రేణులపై ఉందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు 'ప్రజల సేవలో ప్రభుత్వం' కార్యక్రమంలో భాగంగా డిసెంబర్ 31, జనవరి 1 తేదీల్లో ప్రతి నాయకుడు, కార్యకర్త ప్రజల వద్దకి వెళ్లి ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు, సాధించిన విజయాలు, సంక్షేమ పథకాల అమలును వివరించాలి.. ఒక పండుగలా ఈ ప్రజల సేవలో ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహిద్దామని పల్లా పిలుపు ఇచ్చారు.

ఐదేళ్ల జగన్‌రెడ్డి పాలనలో రాష్ట్రం పూర్తిగా అధోగతిపాలయింది. అప్పులు, విధ్వంసం, దోపిడీ, దౌర్జన్యాలనే విధానలుగా చేసుకుని జగన్ పాలన సాగించాడు. పోలవరాన్ని విధ్వంసం చేసి, అమరావతిని మూడు ముక్కలు చేసిన రాష్ట్ర అభివృద్ధిని పాతికేళ్ల వెనక్కి నెట్టాడు. సీఎం చంద్రబాబు సారథ్యంలో విధ్వంస పాలన నుంచి విజనరీ పాలన మొదలైంది. నేడు రాష్ట్రం విధ్వంసం నుంచి వికాసం దిశగా పరుగులు పెడుతోంది. జగన్ రెడ్డి రాష్ట్రాన్ని అప్పులపాలు చేసి ఆర్థిక వ్యవస్థను అస్తవ్యస్తం చేశాడు. చంద్రబాబు తన అనుభవంతో సంపద సృష్టించి రాష్ట్రంలో పెట్టుబడుల ప్రవాహాన్ని తిరిగి తీసుకొచ్చారు. అటు సంక్షేమం ఇటు అభివృద్ధికి సమాంతరంగా చేసి చూపిస్తున్నారు. రూ.25 లక్షల కోట్ల పెట్టుబడులు తీసుకొచ్చి, 26 లక్షల ఉద్యోగాల కల్పనకు శ్రీకారం చుట్టారని పల్లా వెల్లడించారు.



### సూపర్ సిక్స్‌తో ప్రజా సంక్షేమానికి గట్టి పునాది

సూపర్ సిక్స్ పథకాల అమలుతో పేద, మధ్యతరగతి కుటుంబాలకు నేరుగా మేలు చేకూరుతోంది. సూపర్ సిక్స్ పథకాలకు కూటమి ప్రభుత్వం ఇప్పటి వరకు దాదాపు రూ.70 వేల కోట్లు ఖర్చు చేసింది. పెన్షన్ల కోసమే ఈ 18 నెలల పాలనలో రూ.51 వేల కోట్లు చంద్రబాబు ప్రభుత్వం ఖర్చు చేసి ప్రజలకు నేరుగా ప్రయోజనం కల్పించింది. ఆగస్టు 15 నుంచి అమలు చేసిన స్త్రీ శక్తి ఉచిత బస్సు పథకానికి మహిళలు బ్రహ్మరథం పడుతున్నారు. ఎక్కడా గొడవలు లేవు, బస్సులు లేవనే ఫిర్యాదులు లేవు. ఇప్పటికే రూ.1200 కోట్లు స్త్రీ శక్తికి కేటాయించాం. ఇమామ్‌లు, మౌజమ్‌ల గౌరవ వేతనాల కోసం రూ.135 కోట్లు కేటాయించాం. పాస్టర్ల గౌరవ వేతనానికి రూ.81 కోట్లు అందజేశాం. హజ్ యాత్రికులకు రూ.లక్ష సాయం అందజేస్తున్నాం. 205 అన్నక్యాంటీన్ల ద్వారా ఇప్పటివరకు 7 కోట్లకు పైగా ప్రజలకు రూ. 5కే భోజనం అందజేశాం. ఒక్క సంతకంతో మెగా డీఎస్సీ నిర్వహించి 15,941 టీచర్ పోస్టుల భర్తీ చేశాం. వైసీపీ ఎన్ని అడ్డంకులు సృష్టించినా కానిస్టేబుల్ పరీక్షలు నిర్వహించి 5,757 కానిస్టేబుల్ నియామకాలు పూర్తిచేశాం. ఈ ఖరీఫ్ సీజన్‌లో 34.60 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి 5.59 లక్షల రైతులకు రూ.8,206 కోట్లు 24 గంటల్లో జమ చేశాం. రూ.3870 కోట్లు ఖర్చు చేసిన హంద్రీనీవా కాలువ విస్తరణను 100 రోజుల్లోనే పూర్తి చేశాం. పోలవరం ప్రాజెక్టు పనులు 88 శాతం పూర్తి చేశాం. 2027 కి నీటిని ఇచ్చేలా పనులు చేస్తున్నాం. 2026 నాటికి ఆయకట్టు రైతులకు నీరు ఇచ్చేలా వెలిగొండ పనులు జరుగుతున్నాయని పల్లా తెలిపారు.

### జగన్ పర్మినెంట్ అడ్రస్ ఇక బెంగళూరే

విధ్వంసం, విషప్రచారం.. ఇదే అజెండాగా 18 నెలలుగా రాష్ట్రంలో జగన్ రెడ్డి సైకో ముఠా పనిచేస్తోంది. సీఎం చంద్రబాబు చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక జగన్ రెడ్డి ముఠా సోషల్ మీడియాలో విష ప్రచారం చేస్తోంది. తనకు అనుకూలమైన మీడియా వేదికల ద్వారా తప్పుడు ప్రచారాలు, ఫేక్ కథనాలు సృష్టిస్తూ ప్రజలను మళ్లీ మోసం చేయాలని ప్రయత్నిస్తోంది. రాష్ట్ర ప్రజలు అన్నీ గమనిస్తున్నారు. మళ్లీ ప్రజలు జగన్‌ను నమ్మే పరిస్థితి రాష్ట్రంలో లేదు. అది జగన్ కు స్పష్టంగా తెలిసే బెంగళూరుకు మకాం మార్చాడు. రాష్ట్ర రాజకీయాల్లో ఆయనకు చోటు లేదు.. ఇక ఆయన శాశ్వతంగా బెంగళూరులో ఉండిపోవాల్సిందేనని పల్లా వ్యంగ్యాస్త్రాలు సంధించారు.

# అభివృద్ధిని అడ్డుకుంటే రాజకీయ సమాధే

- పాలనా సౌలభ్యం కోసమే జిల్లాల పునర్విభజన
- మైనింగ్‌లో వాల్యూ యాడెడ్ పరిశ్రమలు అవసరం
- మెడికల్ కాలేజీల విషయంలో జగన్ బెదిరింపులు సిగ్గుచేటు
- పుట్టినరోజు పేరుతో రాక్షసుల్లా రక్తాభిషేకాలు దారుణం
- ప్రభుత్వంపై కుట్రలు చేస్తే సహించేది లేదు
- ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర వార్నింగ్

ఒంగోలు(చైతన్యరథం): రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని అడ్డుకోవాలని చూస్తే జగన్‌రెడ్డిని ప్రజలు రాజకీయంగా సమాధి చేయడం తథ్యమని గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర ధ్వజమెత్తారు. ఒంగోలులో మీడియాతో మాట్లాడుతూ పుట్టిన రోజు పేరుతో రాక్షసుల్లా మూగ జీవాలను చంపి రక్తాభిషేకాలు చేసుకుంటున్నారు. జగన్‌రెడ్డి లాంటి రాక్షస మనస్తత్వం కలిగిన వ్యక్తులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. వైసీపీ పాలనలో మైనింగ్ రంగాన్ని జగన్‌రెడ్డి నాశనం చేశాడు. లీజు దారులను బెదిరించి, భయపెట్టి, తప్పుడు కేసులు పెట్టి, భారీ పెనాల్టీలతో వేధింపులకు గురి చేశాడు. ఇసుక దోచుకున్నాడు. కూటమి ప్రభుత్వం వచ్చాక ఉచిత ఇసుక పాలసీతో భవన నిర్మాణదారులకు అండగా నిలిచాం. మైనింగ్ రంగాన్ని పటిష్ట పరిచేందుకు చర్యలు తీసుకుం టున్నాం. మైనింగ్ రంగంలో వాల్యూ యాడెడ్ ద్వారా యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని కృషి చేస్తున్నాం. ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా ముడిసరుకును మాత్రమే ఎగుమతి చేస్తున్నారు. విలువ ఆధారిత పరిశ్రమలను ఏర్పాటు చేయడం ద్వారా రాష్ట్రానికి మరింత ఆదాయం సమకూరుతుంది. మెడికల్ కాలేజీల విషయంలో జగన్‌రెడ్డి వైఖరి దుర్మార్గం. ప్రపంచం మొత్తం ఆమోదించి, అనుసరిస్తున్న పీపీపీ విధానాన్ని వ్యతిరేకించడం సిగ్గుచేటు. ప్రభుత్వానికి ఆస్తి కల్పించేలా తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకించడమే కాకుండా.. ఆస్పత్రుల నిర్మాణానికి ముందుకొచ్చే వారిని బెదిరించడం సిగ్గుచేటు. కాలేజీల నిర్మాణాలు తానే చేపట్టానని చెబుతున్న జగన్ రెడ్డి ఐదేళ్లలో ఏం చేశారో చెప్పగలరా అని ప్రశ్నించారు. కేంద్రం నుంచి వచ్చిన నిధులను కూడా పక్కదారి పట్టించాడు. కాలేజీలు పూర్తి చేయాలంటే రూ.7-8 వేల కోట్లు ఖర్చు చేయాలి. ప్రజలకు ఉచితంగా విద్య వైద్యం అందిస్తుంటే కుట్రలు చేస్తే సహించేది లేదు. ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలపై కుట్రలు చేస్తే ప్రజలే రాజకీయంగా సమాధి చేస్తారని హెచ్చరించారు.




దోచుకోవడం, దాచుకోవడం తప్ప జగన్‌రెడ్డికి ఏం తెలుసు? తాను నివాసం ఉండడం కోసం రూ.400 కోట్ల ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేసి రుషికొండపై ప్యాలెస్ కట్టుకున్నాడు. దాని గురించి ప్రశ్నిస్తే యోగా దేకు ముడిపెడుతున్నాడు. కేంద్ర ప్రభుత్వం ఆయుష్ విభాగం ఆధ్వర్యంలో కేటాయించిన నిధులతో చేపట్టిన కార్యక్రమానికి, ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసిన రుషికొండకు ముడిపెట్టడం జగన్‌రెడ్డి అజ్ఞానానికి నిదర్శనం. కేంద్ర నిధులకు, రాష్ట్ర నిధులకు తేడా తెలియని వ్యక్తి ముఖ్యమంత్రిగా చేశాడని చెప్పుకోవడానికి సిగ్గుగా ఉంది. రాష్ట్రంలోని ప్రతి ప్రాంతాన్ని అభివృద్ధి చేసే లక్ష్యంతో 26 పాలసీలను తీసుకొచ్చాం. విశాఖలో నిర్వహిం చిన పెట్టుబడిదారుల సదస్సులో ఏకంగా రూ.13 లక్షల కోట్ల పెట్టుబడులు సాధించాం. గూగుల్ లాంటి ప్రతిష్టాత్మక సంస్థలను ఏపీకి రప్పించాం. పోలవరం, అమరావతి పనులను త్వరితగతిన పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నాం. ఆంధ్రుల హక్కుగా నిలిచే విశాఖ ఉక్కు పరిశ్రమను కాపాడుకున్నాం. ఆర్సెల్ మిట్టల్ లాంటి మరో పెద్దసంస్థను ఏర్పాటు చేసుకుంటున్నాం. రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపించే ప్రయత్నం చేస్తుంటే జగన్‌రెడ్డి కుట్రలుహేయమని మండిపడ్డారు.

### ప్రజల ఆకాంక్షల మేరకే జిల్లాల పునర్విభజన

జగన్‌రెడ్డి అనైతికంగా, అస్తవ్యస్తంగా జిల్లాలను విభజించడంతో ప్రజలు అవస్థలు పడుతున్నారు. ప్రజల ఆకాంక్షల మేరకు జిల్లాల పునర్విభజన చేపట్టాం. మంత్రులతో సబ్ కమిటీ ఏర్పాటు చేసి.. ప్రజాభిప్రాయాన్ని సేకరించాం. ఆమేరకు కేబినెట్ నిర్ణయం తీసుకున్నాం. గిరిజనులకు పాలనా ఫలాలు సక్రమంగా అందించడం కోసం దేశంలో ఎక్కడా లేని విధంగా మూడు జిల్లాలను గిరిజనుల కోసం ఏర్పాటు చేశాం. రాష్ట్రాన్ని సర్వముఖాభివృద్ధి లక్ష్యంగా 28 జిల్లాలు ఏర్పాటు చేస్తున్నాం. 2025లో ప్రజలు ఆశించిన మేరకు పాలన అందించాం. ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేశాం. సూపర్‌సిక్స్ పథకాలను సూపర్ హిట్ చేశాం. 20 లక్షల ఉద్యోగాల కల్పన లక్ష్యంగా పెట్టుబడులు తీసుకొస్తున్నాం. నూతన సంవత్సర వేడుకలను సైతం పక్కన పెట్టి ముఖ్యమంత్రి, ఐటీ శాఖ మంత్రి దావోస్ పెట్టుబడుల సదస్సుకు వెళ్లారు. నిరంతరం ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి కోసం శ్రమిస్తున్న పాలకులపై విమర్శలు చేస్తామంటే చూస్తూ ఊరుకునేది లేదని హెచ్చరించారు.

చైతన్యరథం

# గోదావరి జిల్లాల ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారం

- రూ.13.4 కోట్లతో లైడార్ సర్వే
- డీపీఆర్ అనంతరం సీఎం చంద్రబాబుకు ప్రతిపాదనలు
- జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు వెల్లడి
- శంకరగుప్తం డ్రైన్ పనులకు భూమి పూజ
- వర్చువల్‌గా ప్రారంభించిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్





అమరావతి (చైతన్యరథం): గోదావరి జిల్లాల ముంపు సమస్య శాశ్వత పరిష్కారానికి ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నామని జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమజిల్లా పరిధిలోని శంకరగుప్తంమేజర్ డ్రెయిన్ ఆధునికీకరణ పనులకు డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ మంగళవారం వర్చువల్‌గా శంకుస్థాపన చేశారు. మంగళగిరిలోని తన క్యాంపు కార్యాలయం నుంచి ఆయన ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. మంత్రి నిమ్మల రామానాయుడు కూడా వర్చువల్‌గా ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ, 2003-04లో టీడీపీ ప్రభుత్వ హయాంలో 16.50కి.మీ నుండి 22.90కి.మీ వరకు తవ్వక పనులు చేపట్టామన్నారు. అనంతరం మరలా 2017-18లో టీడీపీ ప్రభుత్వ హయాంలోనే డ్రైన్ ప్రవాహ సామర్ధ్యాన్ని మెరుగు పరచడానికి 0.00 కి.మీ నుండి 8.50 కి.మీ వరకు మొత్తం 8.50కి.మీ డ్రెడ్జింగ్ విధానం ద్వారా ఆధునికీకరణ పనులు చేసినట్లు గుర్తు చేశారు. ఐతే 5ఏళ్ళ వైసీపీ ప్రభుత్వ పాలనలో శంకరగుప్తం డ్రైన్ పూడిక తీత పనుల కోసం ఒక్క రూపాయి పని కూడా జరుగలేదని విమర్శించారు.

డ్రైన్ ద్వారా సముద్రపు నీరు చొచ్చుకు రావడంతో వేలాది ఎకరాల్లో రైతులు కొబ్బరిపంట నష్టపోవడంతో పాటు,ఇళ్ళల్లోకి కూడా ఉప్పునీరు వచ్చి చేరుతోందన్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక,శంకరగుప్తం డ్రైన్ సమస్యను ఆ ప్రాంత రైతులు, నాయకులు, స్వయంగా పాలకొల్లు వచ్చి తన దృష్టికి తీసుకు వచ్చారన్నారు. వెంటనే ఇరిగేషన్ నిపుణులతో ప్రత్యక్షంగా పరిశీలించి, అనంతరం ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంలో నిపుణులతో సర్వే చేయిపించి, తదనంతరం మరో రెండు సార్లు సమీక్షలు జరిపి రూ.20.77 కోట్లతో ప్రతిపాదనలు సిద్ధం చేసి, ఆర్థిక శాఖ అనుమతుల కోసం పంపించామన్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కృషితో ఆర్థికశాఖ నుండి నిధులు సాధించి పనులు ప్రారంభించామన్నారు. శంకరగుప్తం డ్రైన్ వల్ల నష్టపోతున్న రైతులకు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఇచ్చిన హామీని నెరవేర్చేలా, త్వరలోనే పనులు పూర్తిచేస్తామన్నారు. ఇంక గోదావరి జిల్లాల శాశ్వత ముంపు పరిష్కారానికి రూ.13.4 కోట్లతో లైడార్ సర్వే సైతం నిర్వహిస్తున్నామన్నారు. సర్వే అనంతరం డీపీఆర్ తయారు చేసి, శాశ్వతముంపు నివారణకు సంబంధించిన ప్రతిపాదనలు ముఖ్యమంత్రి చంద్రబాబుకి అందజేస్తామని మంత్రి నిమ్మల రామానాయుడు స్పష్టం చేశారు.

## అద్దంకి, కందుకూరు ప్రజల ఆకాంక్ష నెరవేరింది

- ప్రకాశం జిల్లాలో విలీనం సంతోషకరం
- ప్రతి చిన్నదానిపై రాద్ధాంతం వైసీపీకి అలవాటే
- ఏ ధర్మాన్నైనా కాపాడేది కూటమి ప్రభుత్వమే
- విద్యుత్ మంత్రి గొట్టిపాటి రవికుమార్



మంగళగిరి(చైతన్యరథం): ప్రజల ఆకాంక్షలకు తగ్గట్టుగా అద్దంకి, కందుకూరు నియోజకవర్గాలను ప్రకాశం జిల్లాలో కలపడం ఎంతో సంతోషదాయకమైన నిర్ణయమని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. తెలుగుదేశం కేంద్ర కార్యాలయంలో మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ గత ప్రభుత్వం చేసిన తప్పులను సరిదిద్దుతూ రాష్ట్ర క్యాబినెట్ జిల్లాలను పునర్విభజన చేయడం జరిగిందన్నారు. పాదయాత్రలో లోకేష్ ఇచ్చిన హామీ ప్రకారం కందుకూరు, అద్దంకిని ప్రకాశం జిల్లాలో కలిపినట్లు పేర్కొన్నా రు. 2012 నుంచి వస్తున్న ప్రజల డిమాండ్ మేరకు అద్దంకి ప్రాంత ప్రజల రెవెన్యూ, ఇతర సమస్యలు సులభంగా పరిష్కరించేందుకు అద్దంకి, రెవెన్యూ డివిజన్‌ను ఇచ్చినందుకు చంద్రబాబు, లోకేష్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఇప్పటి వరకు అద్దంకి నియోజకవర్గం.. బాపట్ల జిల్లాలో ఉండటంతో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నట్లు తెలిపారు.

### సమన్వయం లోపంతో దుర్గ గుడిలో కరెంట్ నిలిపివేత

విజయవాడ కనకదుర్గ ఆలయ అధికారుల సమన్వయ లోపం కారణంగా గుడిలో కరెంట్ నిలిచిపోయిందని పేర్కొన్నారు. కరెంట్ కేవలం 10 నిమిషాలు మాత్రమే నిలిచిందని.. వెంటనే అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించినట్లు తెలిపారు. ఈ వ్యవహారంలో తప్పు చేసిన అధికారులకు చర్యలు తప్పవని హెచ్చరించారు. దుర్గ గుడి అధికారులతో ఇవాళ ఉదయమే మాట్లాడినట్లు తెలిపారు. జనవరి 6,7 తేదీలో మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి గారు ఆధ్వర్యంలో దుర్గ గుడి ఈవో, ముఖ్య అధికారులతో కలిసి సమావేశం ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. ప్రజల మనోభావాలతో ముడిపడిన ఈ అంశంలో ఇకపై ఎటువంటి లోపం జరగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటామన్నారు. సమన్వయ లోపం వల్ల జరిగిన ఈ చిన్న పొరపాటును పట్టుకొని రాజకీయ విమర్శలు చేయడం సభ్యత కాదని హితవు పలికారు. ప్రతి సాధారణ విషయాన్ని కూడా రాజకీయ అవసరాలకు వినియోగించుకోవడం వైసీపీ నాయకులకు అలవా టుగా మారిపోయిందని విమర్శించారు. ఏ ధర్మాన్నైనా కాపాడేది కూటమి ప్రభుత్వమేనని పేర్కొన్నారు.

## పాలనా సౌలభ్యం కోసమే పునర్వ్యవస్థీకరణ

- వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టీకరణ
- గతంలో జరిగిన తప్పులను సవరించి, ప్రజల అభిప్రాయాలకు ప్రాధాన్యత ఇచ్చాం
- ఇప్పటికే పునర్విభజనపై జీవోలు విడుదల చేశాం
- నందిగాం మండలాన్ని తిరిగి టెక్కలి డివిజన్‌లోకి తెచ్చాం



నిమ్మాడ (చైతన్యరథం): వైకాపా ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాల కారణంగా ప్రజలు అనేక ఇబ్బందులను ఎదుర్కొన్నారని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అభిప్రాయపడ్డారు. నిపుణుల సూచనలకు ప్రాధాన్యత ఇవ్వకపోవడం వల్ల వివిధ సమస్యలు వచ్చాయన్నారు. కేవలం రాజకీయ కారణాలతో జిల్లాల విభజన చేశారన్నారు. శ్రీకాకుళం జిల్లా టెక్కలి నియోజకవర్గం నిమ్మాడలోని క్యాంపుకార్యాలయంలో మంగళవారం ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజల ఇబ్బందులు, అభిప్రాయాలు తెలుసుకునేందుకు, క్షేత్రస్థాయిలో సాంకేతికంగా అనేక రకాల పరిశీలన చేపట్టి భౌగోళిక స్వరూపం, స్థానిక ప్రజల అభిప్రాయం, నిపుణుల సూచనలకు ప్రధాన్యతనిస్తూ జిల్లాల పునర్వ్యవస్థీకరణ చేపట్టామని స్పష్టంచేశారు. రాష్ట్రంలో కొత్తగా మార్కాపురం, పోలవరం జిల్లాలతో పాటు 5 రెవెన్యూ డివిజన్లు ఏర్పాటు చేసి, 1 మండలాన్ని పునర్వ్యవస్థీకరించామని చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆలోచనల మేరకు "కేబినెట్ సబ్‌కమిటీ" సుదీర్ఘంగా అధ్యయనం చేసినట్లు మంత్రి చెప్పారు. గత ప్రభుత్వం శ్రీకాకుళం జిల్లాలో నందిగాం మండలాన్ని పలాస రెవెన్యూ డివిజన్‌లో కలిపిందని, దానిని సరిదిద్ది గతంలో మాదిరిగానే తిరిగి టెక్కలి డివిజన్‌లో కొనసాగించేందుకు నిర్ణయం తీసుకున్నామన్నారు. ఇప్పటికే పునర్వ్యవస్థీకరణకు సంబంధించిన జీవోను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిందన్నారు.ఈనిర్ణయం ద్వారా ప్రజలకు సేవలు మరింత చేరువగా అందుబాటులోకి వస్తాయనిచెప్పారు.పునర్వ్యవస్థీకరణ ప్రజల ఆమోదంతోనేజరిగింది. గతప్రభుత్వ తప్పులను సరిదిద్దుతూ మార్పులు చేశామని మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు.

### పొదిలిలో ఆర్యవైశ్య యువకుడిపై దాడి..

## ప్రభుత్వం వెంటనే స్పందించింది

- ఘటనకు బాధ్యుడైన ఎస్ఐను ఇప్పటికే వీఆర్‌కు పంపాం
- యువకుడు, అతడి కుటుంబసభ్యులకు హోంమంత్రి పరామర్శ
- స్వలాభం కోసం కులాల మధ్య చిచ్చుకు వైసీపీ యత్నం
- అధికారంలో ఉన్నా, లేకున్నా ఆర్యవైశ్యులకు ఎప్పుడూ అండగా ఉన్నది తెలుగుదేశమే
- మంత్రి డా.డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి

తూర్పు నాయుడుపాలెం (చైతన్యరథం): పొదిలిలో ఆర్యవైశ్య యువకుడిపై ఎస్సై అనుచిత ప్రవర్తన ఘటనపై ప్రభుత్వం వెంటనే స్పందించి చర్యలు చేపట్టిందని, కానీ వైసీపీ మాత్రం కులాల మధ్య చిచ్చుపెట్టేందుకు ప్రయత్నిస్తోందని రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి మండిపడ్డారు. మంగళవారం నాడు ప్రకాశం జిల్లా టంగుటూరు మండలం తూర్పు నాయుడుపాలెం క్యాంపు కార్యాలయంలో మంత్రి మీడియాతో మాట్లాడుతూ... పొదిలిలో ఆర్యవైశ్య యువకుడిపై ఎస్సై అనుచితంగా ప్రవర్తించిన ఘటనపై ప్రభుత్వం వెంటనే స్పందించిందన్నారు. ఘటనకు బాధ్యుడైన ఎస్సైని ఇప్పటికే వీఆర్‌కు పంపాం, బాధిత ఆర్యవైశ్య యువకుడు, అతని కుటుంబ సభ్యులను హోం మంత్రి ఫోన్‌లో పరామర్శించారు. ఘటన జరిగిన వెంటనే ఎమ్మెల్యేలు కందుల నారాయణరెడ్డి,ఉగ్ర నరసింహారెడ్డి ఎస్పీతో మాట్లాడారు.ప్రతిపక్షంలో ఉన్నా అధికార పక్షంలో ఉన్నా ఆర్యవైశ్యులకు అండగా నిలిచింది ఎప్పుడు తెలుగుదేశమే. స్వలాభం కోసం వైసీపీ కులాల మధ్య చిచ్చుపెట్టేందుకు ప్రయత్ని స్తోంది. ఆర్యవైశ్యుల సంక్షేమం, అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తోంది. రాష్ట్రంలో ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేసిన ఘనత సీఎం చంద్రబాబు నాయుడుదే. పెనుగొండను వాసవి పెనుగొండగా పేరు మార్చుతూ క్యాబినెట్లో నిర్ణయం తీసుకున్నాం. పొదిలికొండ దేవాలయంపై కూడా వైసీపీ అనవసర రాద్ధాంతం చేసింది. ప్రజలు ఛీత్కరించినా వైసీపీ వైఖరిలో ఎలాంటి మార్పు లేదు. నాడు జగన్ మార్కాపురం జిల్లాను ప్రకటించకపోయినా వైసీపీ నేతలు కనీసం నోరు మెదపలేదు, నేడు కూటమి పాలనలో మార్కాపురం జిల్లా ఏర్పాటుచేసి సీఎం



చంద్రబాబు నాయుడు ప్రకాశం పశ్చిమ ప్రాంత ప్రజల దశాబ్దాల ఆకాంక్షను నెరవేర్చారన్నారు. ఇవన్నీ చూసి ఓర్వలేకనే వైసీపీ తప్పుడు ప్రచారాలు చేస్తూ కులాల మధ్య చిచ్చుపెట్టేందుకు కుట్రలు పన్నుతోందని మంత్రి డా స్వామి తప్పుబట్టారు.

# సుస్థిర పాలనతో

# సరికొత్త వెలుగులు

- సూపర్‌సిక్స్‌ను సూపర్‌హిట్ చేసి చూపించాం
- ఒక్క పింఛన్లకే రూ.50 వేల కోట్ల ఖర్చు
- అన్న క్యాంటీన్లతో పేదల కడుపు నింపాం
- పాస్టర్లు, ఇమామ్, మౌజమ్‌లకు గౌరవ వేతనాలు
- పురోహితులు, నాయీ బ్రాహ్మణుల వేతనాల పెంపు
- డీఎస్సీతో దాదాపు 16 వేల టీచర్ పోస్టుల భర్తీ
- విజయవంతంగా 5,757 కానిస్టేబుల్ పోస్టుల భర్తీ
- సంక్రాంతి నాటికి గుంతల రహిత రహిత రోడ్లు
- సీఐఐ సమ్మిట్‌తో పెట్టుబడుల హబ్‌గా ఆంధ్రప్రదేశ్
- పరిపాలనా సౌలభ్యం కోసం 28 జిల్లాలకు పెంపు
- రోడ్లు భవనాల మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి

అమరావతి(చైతన్యరథం): గత ప్రభుత్వపు చీకటి పాలనను పూర్తిగా రూపుమాపుతూ రాష్ట్రంలో సరికొత్త వెలుగులు ప్రసరింప జేస్తూ ఈ ఏడాది కూటమి ప్రభుత్వ పాలన సుస్థిర విధానాలు, నూతన సంస్కరణలతో విజయవంతంగా సాగిందని రోడ్లు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి తెలిపారు. రాష్ట్రంలో సూపర్‌సిక్స్‌ను ఎలా అమలు చేస్తారో చూస్తామని చెప్పిన వైసీపీకి.. షాక్ ఇచ్చేలా సూపర్‌సిక్స్‌ను సూపర్‌హిట్ చేసి ధీటైన సమాధానం ఇచ్చాం.. తల్లికి వందనం ఇంట్లో ఎంతమంది చిన్నారులు ఉంటే అంతమందికి వర్తింప జేసేలా అమలు చేశాం. పింఛన్లను రూ.3 వేల నుంచి 4 వేలకి పెంచడం, దీపం పథకం కింద 3 ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ, అన్నదాత సుఖీభవ అమలు, రాష్ట్రస్థాయిలో స్త్రీ శక్తి పథకం కింద ఉచితంగా ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాం. సంక్షో భాలను అవకాశాలుగా మలుచుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబా బు తరచుగా చెప్పే మాటల స్ఫూర్తితో వైసిపి నేతల దుష్ప్రచారాన్ని సవాల్‌గా తీసుకుని కూటమి ప్రభుత్వం సూపర్‌సి క్స్‌ను సూపర్ సక్సెస్ చేయగలిగిందని తెలిపారు. ఏడాదిన్నర పాల నలో ఒక్క పెన్షన్లకే దాదాపు రూ 50 వేల కోట్లు ఖర్చు పెట్టాం. అన్నదాత సుఖీభవతో 46 లక్షల మంది రైతుల ఖాతాల్లో.. రూ.6,310 కోట్లు జమ చేశాం. అన్నదాతలను ఆదుకునేందుకు రికార్డ్ స్థాయిలో ధాన్యం సేకరణ, చేయడంతో పాటు 24 గంటల్లో నిధులు జమ చేస్తున్నాము. పొగాకు, మామిడి, కోకో, ఉల్లి సహా పంటలకు ధరల వ్యత్యాసంతో రైతులు నష్టపోతున్న క్రమంలో రూ.1,100 కోట్లకు పైగా సాయం అందించినట్లు తెలిపారు.

### అన్న క్యాంటీన్లతో పేదవారి కడుపు నింపాం

మత్స్యకార భరోసా కింద మత్స్యకారులకు ఏడాదికి రూ. 20 వేలు, ఆటో డ్రైవర్ల సేవలో పథకం కింది ఆటో డ్రైవర్లకు ఏడాదికి రూ.15 వేలు అందిస్తున్నాం.. నేతన్నలకు ఉచిత విద్యుత్ సైతం అందిస్తున్నాము.. కుల వృత్తులను కాపాడేందుకు గీత కార్మికులకు 10 శాతం మద్యం షాపుల కేటాయింపులు చేయడం జరిగింది. గతంలో అన్న క్యాంటీన్లు మూసివేసి మూసివేసి పేదవాడి కడుపు కొడితే నేడు తిరిగి 204 అన్న క్యాంటీన్లు ప్రారంభించి దాదాపు 4 కోట్ల మంది నిరుపేదల కడుపు నింపాం..ఎటువంటి విమర్శలు, వివాదాలకు తావివ్వకుండా ఎస్సీ వర్గీకరణ చేపట్టగలిగాం. ఈ ఏడాది మైనారిటీ సంక్షేమానికి రూ. 3,670 కోట్లు వ్యయం. ఖర్చు చేశాం.. అలాగే పాస్టర్లకు నెలకు రూ.5,000 చొప్పున, ఇమామ్‌ల కు నెలకు రూ.10,000, మౌజన్లకు రూ.5,000 చొప్పున గౌరవ వేతనం ఇవ్వడంతో పాటు పురోహితుల వేతనం నెలకు రూ. 15,000కు – నాయీ బ్రాహ్మణుల వేతనం నెలకు రూ. 25,000 కు పెంచడం జరిగింది.. జూనియర్ లాయర్లకు రూ.10,000 గౌరవ వేతనం అందిస్తున్నామని తెలిపారు.

### డీఎస్సీతో టీచర్ పోస్టుల భర్తీ

రాష్ట్రంలో నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి కల్పనకు కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుంది.. ఇందులో భాగంగా మెగా డీఎస్సీపై ముఖ్యమంత్రి తొలి సంతకం చేయడం తో పాటు 15,941 టీచర్ పోస్టులు భర్తీ చేశారు.. 5,757 కానిస్టే బుల్ పోస్టుల నియామకం విజయవంతంగా పూర్తి చేయడంతోపాటు రూ.4,500 నుంచి రూ.12,500కు వారి స్టైపండ్ పెంచ డం జరిగింది. రాష్ట్రానికి పెట్టుబడులు, పరిశ్రమలు రావాలంటే మౌలిక సదుపాయాల కల్పన అత్యంత కీలకం.. గత ప్రభుత్వం రహదారులను గాలికి వదిలేసిన పరిస్థితి. సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు రహదారులను గుంతల రహితంగా తీర్చిదిద్దడం జరిగింది.. సంక్రాంతి నాటికి గుంతల రహిత రహదారుల లక్ష్యం గా తీర్చిదిద్దాలని ప్రయత్నిస్తున్నాం.. అదే విధంగా దాదాపు రూ. లక్ష కోట్ల విలువైన నేషనల్ హైవే ప్రాజెక్టులు, రైల్వే ప్రాజెక్టులు చేపడుతున్నామని తెలిపారు.

### పెట్టుబడులకు హబ్‌గా ఏపీ

దేశానికి పెట్టుబడుల హబ్‌గా ఆంధ్రప్రదేశ్‌ను తీర్చిదిద్దాలనే లక్ష్యంతో అంతర్జాతీయ పెట్టుబడును ఆకర్షించడమే లక్ష్యంగా అనేక నూతన విధానాలను రాష్ట్రంలో అమలు చేస్తున్నాం.. ఇందు కోసం కొత్తగా 23 పాలసీలు తీసుకొచ్చాం.. పరిశ్రమల రాయితీ లకు దేశంలో తొలి సారి ఎస్క్రో ఖాతాలు అమలు చేస్తున్నాం. ఇటీవల విశాఖలో సీఐఐ సమ్మిట్‌లో 610 ఒప్పందాలు. ద్వారా రూ.13.25 లక్షల కోట్ల పెట్టుబడులు, 16.13 లక్షల ఉద్యోగాలు రావడం రాష్ట్ర చరిత్రలో ఇది ఒక సరికొత్త అధ్యాయం. ప్రతీ కుటుంబం నుంచి ఒక పారిశ్రామికవేత్తను తీసుకురా వాలన్న ముఖ్యమంత్రి ఆశయంతో రాష్ట్రంలోని 175 నియోజక వర్గాల్లో ఎంఎస్‌ఎంఇ పార్కులు ఏర్పాటు చేస్తున్నాం.. ఐటీ శాఖ మంత్రిగా యువనేత లోకేష్ నాయకత్వంలో విశాఖలో గూగుల్– రిలయన్స్ డేటా సెంటర్, టీసీఎస్ ప్రారంభం, కాగ్నిజెంట్‌కు శంకుస్థాపనతో విశాఖ ఐటీ హబ్‌గా కూటమి ప్రభుత్వంలో తొలి అడుగులు వేగవంతంగా పడుతున్నాయి.. ప్రపంచ స్థాయి రాజధాని అమరా వతి పనులు వేగవంతం జరుగుతున్నాయి.. క్వాంటం వ్యాలీకి సైతం తొలి అడుగు పడింది.



### పీపీపీ సేవలపై వైసీపీ అనవసర రాద్ధాంతం

పీపీపీ విధానంలో వైద్యసేవలపై వైసీపీ చేస్తున్న దుష్ప్రచా రం అత్యంత దురదృష్టకరం.. హైకోర్టు, పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ, కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డా వంటి వారు పీపీపీ విధానంపై సానుకూలంగా స్పందించినప్పటికీ వైసీపీ వైఖరిలో మార్పు రాకపోవడం దారుణం. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో రాష్ట్రంలో పంచాయతీరాజ్ వ్యవస్థకు తిరిగి పూర్వవైభవం వచ్చింది.. పల్లెపండుగ ద్వారా గ్రామాల్లో 4,000 కి.మీ రోడ్ల నిర్మాణం చేపట్టడంతో పాటు రాష్ట్రమంతటా ఒకే రోజు 13,326 గ్రామసభల నిర్వహణ, దాదాపు 3 వేల పనుల కు శ్రీకారం చుట్టి రికార్డు సృష్టించారు.. అడవితల్లి బాటతో గిరిజన తండాలకు రోడ్ల నిర్మాణం, శివారు గ్రామాలకు 4 జీ నెట్‌వర్క్ అందిస్తున్నాం.. అమరజీవి జలధార పేరుతో ప్రతీ ఇంటికి మంచినీటి కుళాయి కనెక్షన్లు అందించేందుకు రూ. 3,050 కోట్లతో ప్రాజెక్టుకు చేసి 1.21 కోట్ల మంది దాహార్తిని తీర్చాలని లక్ష్యంగా పని చేస్తున్నాం..

### రాయలసీమను సస్యశ్యామలంగా తీర్చిదిద్దుతున్నాం

రాయలసీమను సస్యశ్యామలంగా తీర్చిదిద్దేందుకు 100 రోజుల్లోనే హంద్రీనీవా కాలువ విస్తరణ పనులు చేపట్టి చెరువు లు, ప్రాజెక్టులు నింపి రాయలసీమకు సాగునీరు విజయవంతం గా అందించాం. సమర్థ నీటి నిర్వహణతో 6.08 మీటర్లకు పెరిగిన భూగర్భ జలాలు కూడా పెరిగిన పరిస్థితి.. పోలవరం పనుల్లో పురోగతి కూటమి ప్రభుత్వంలో కనిపిస్తుంది. ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ చెల్లింపులు చేపట్టాం.. అదే సమయంలో వేగంగా వెలిగొండ పనులు జరుగుతున్నాయి..

### పరిపాలనా సౌలభ్యం కోసం 28 జిల్లాలకు పెంపు

గతంలో వైసీపీ ప్రభుత్వంలో అస్తవ్యస్తంగా జరిగిన జిల్లాల విభజనను సరిదిద్ది ప్రజామోదంతో పాటు, పరిపాలనా సౌల భ్యం ఆధారంగా.. స్థానిక ప్రజల భావోద్వేగాలను దృష్టిలో ఉంచుకుని 26 జిల్లాలను 28 జిల్లాలకు పెంచడం జరిగింది. గత వైసీపీ ప్రభుత్వంలో ఇష్టారాజ్యంగా జరిగిన భూ మాఫియా లో పాలను, భూ వివాదాలను సరిదిద్దేందుకు రాష్ట్రవ్యాప్తంగా రెవెన్యూ సదస్సులు నిర్వహించి రైతుల సమస్యలు పరిష్కరించ డంతో పాటు రాజముద్రతో పట్టాదారు పాస్ పుస్తకాలు నూతన సంవత్సరంలో రైతులందరికీ అందిస్తాం.. ఇళ్లు లేని పేదలకు గ్రామాల్లో 3 సెంట్లు, పట్టణాల్లో 2 సెంట్లు ఉచితంగా స్థలం, దరఖాస్తుల స్వీకరణ పూర్తి చేశాం త్వరలో అర్హులైన లబ్ధిదా రుల కు ఇంటి పట్టాలను అందజేయనున్నాం.

### విద్యారంగంలో విప్లవాత్మక సంస్కరణలు

విద్యాశాఖ మంత్రి, యువనేత లోకేష్ ఆధ్వర్యంలో విద్యారం గంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టాం. ప్రభుత్వ పాఠశాలల్లో కార్పొరేట్ పాఠశాలకు దీటుగా ఎదగాలనే ఆలోచ నతో మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ విజయవంతంగా నిర్వహి స్తున్నాం.. విద్యార్థులకు డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం, సర్వేపల్లి రాధాకృష్ణ కిట్స్, అందిస్తున్నాం... 1వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు 75 లక్షల విద్యార్థులకు హెల్త్ చెకప్, విద్యార్థుల్లో పరిశుభ్రత, ఆరోగ్యకరమైన అలవాట్లు పెంచే లా 'ముస్తాబు' కార్యక్రమం చేపట్టడం జరిగింది.

### శాంతిభద్రతలకు-సుపరిపాలనకు ప్రాధాన్యత

కూటమి ప్రభుత్వంలో రాష్ట్రంలో శాంతిభద్రతలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తుంది.. దీంతో రాష్ట్రంలో గత ఏడాదిన్నర కాలం లో రౌడీయిజం తగ్గడంతో క్రైమ్ రేట్ సైతం తగ్గింది.. గతంలో విచ్చలవిడిగా దొరికిన గంజాయి, డ్రగ్స్ సరఫరాను ఈగల్ టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేసి అరికట్టగలిగాం.. స్పీడ్ ఆఫ్ డెలివ రింగ్ గవర్నెన్స్, వాట్సప్ గవర్నెన్స్, డేటా డ్రివెన్ డెసిషన్స్ వంటి విధానాలతో ప్రజలకు మెరుగైన, సుపరిపాలన అందిస్తున్నాం.. ప్రతీ నెల మూడో శనివారం 'స్వర్ణాంధ్ర– స్వచ్ఛాంధ్ర'. విజయం విజయవంతంగా కొనసాగిస్తూ దాదాపు 84 లక్షల టన్నుల చెత్త తొలగింపు చేపట్టాం. పీ4 పథకం సమ సమాజ స్థాపనకు అదు గులు వేస్తున్నాం..ప్రాంతీయ అసమానతలకు తావులేకుండా 3 ప్రాంతాల సర్వతోముఖాభివృద్ధి లక్ష్యంగా విశాఖపట్నం, అమరా వతి, తిరుపతి కేంద్రంగా 3 రీజియన్లు అభివృద్ధి చేస్తున్నాం. నరేంద్ర మోదీ ఆధ్వర్యంలో చంద్రబాబు నాయకత్వంలోని కూట మి ప్రభుత్వం సమన్వయంతో ముందుకు సాగుతుంది. పూర్వో దయ పథకంలో రాష్ట్రానికి చోటు దక్కింది. విశాఖ రైల్వేజోన్ ప్రధాన కార్యాలయం పనులు జరుగుతున్నాయి.. రాష్ట్రానికి సెమీ కండక్టర్ పరిశ్రమలు కేటాయించడంతో పాటు, స్టీల్ ప్లాంట్‌కు రూ.11440 కోట్లతో కేంద్ర ఊతం ఇచ్చింది.

### బలమైన, నమ్మకమైన ప్రభుత్వంతో సుస్థిరమైన పాలన

ఏపీ ఈ ఏడాది అన్ని విధాలుగా ప్రగతి పథంలో ముందుకు సాగుతుంది..డబుల్ డిజిట్ గ్రోత్ 11.28 శాతం సాధించడం.. పెరిగిన మూలధన వ్యయం.. రాష్ట్రం సాధించిన ఆర్థికాభివృద్ధికి, గణనీయమైన ప్రగతికి నిదర్శనం.. రాబోయే రోజుల్లో చంద్ర బాబు నాయకత్వంలో కూటమి ప్రభుత్వంలో అన్ని రంగాల్లో దేశంలో అగ్రగామి రాష్ట్రంగా అభివృద్ధి ప్రయాణం సాగనుంది. చంద్రబాబు వంటి బలమైన, నమ్మకమైన నాయకత్వం, సుస్థిర ప్రభుత్వంతోనే సుస్థిరాభివృద్ధి సాధ్యమని తెలిపారు.

# సాకారమవుతున్న అమరావతి స్వప్నం

చరిత్రలో సామ్రాజ్యాలు కూలిపోవడం సహజం. కానీ, ఒక పాలకుడి విద్వేషం వల్ల, ఒక వ్యవస్థీకృత కుట్ర వల్ల.. పురిటిలోనే గొంతు నులమబడిన రాజధాని ఏదైనా ఉందంటే అది 'అమరావతి' మాత్రమే. ఐదేళ్ల పాటు సాగిన ఆ అరాచక పర్వం ముగిసింది. కక్షసాధింపు రాజకీయాల ఊబినుంచి అమరావతి నేడు ఒక 'ఫీనిక్స్' పక్షిలా రెక్కలు విప్పుకుంటోంది. నిన్నటి దాకా అక్కడ వినిపించిన నిశ్శబ్దం... నేడు బుల్ డోజర్ల చప్పుళ్లతో, క్రేన్ల కదలికలతో కొత్త రాగాలను ఆలపిస్తోంది. ఇది కేవలం భవనాల నిర్మాణం కాదు.. ఐదు కోట్ల మంది ఆంధ్రుల ఆత్మగౌరవ పునరుద్ధరణ!




### విధ్వంసంపై విజయం

గత ఐదేళ్లలో అమరావతిలో జరిగింది సాధారణ పాలనా వైఫల్యం కాదు, అది ఒక 'రాజధాని వధ'. ప్రపంచ స్థాయి నగరంగా రూపుదిద్దుకుంటున్న ప్రాంతాన్ని శ్మశానంగా మార్చాలనే కుట్ర. మూడు ముక్కల ఆటలో రాష్ట్రాన్ని బలిపశువును చేయాలని చూశారు. రోడ్లను తవ్వేశారు, భవనాలను దెబ్బతీశారు, ఆఖరికి అక్కడి సామాగ్రిని కూడా దోచేశారు. 'అమరావతిని చంపేశాం' అని విర్రవీగిన వారికి, కాలం కఠినమైన సమాధానం చెప్పింది. నేడు అక్కడ జరుగుతున్న 'జంగిల్ క్లియరెన్స్' (తుప్పల తొలగింపు) పనులు, గత పాలకుల పాపాలను ప్రక్షాళన చేస్తున్నట్లుగా కనిపిస్తున్నాయి. ఒకప్పుడు నిర్మానుష్యంగా మారిన వెలగపూడి సచివాలయం, నేడు సందర్శకులతో, పెట్టుబడిదారులతో కళకళలాడుతోంది.

### మెరిసిపోతున్న సి.ఆర్.డి.ఏ

నిన్నటి వరకు అమరావతి అంటే.. సగంలో ఆగిపోయిన భవనాలు, తుప్పు పట్టిన ఇనుము, ముళ్ల పొదలే గుర్తుకు వచ్చేవి. కానీ, ఈరోజు ఆ దృశ్యం మారుతోంది. ఒకప్పుడు దెయ్యాల కొంపలా మారుతుందని ఎద్దేవా చేసిన సి.ఆర్.డి.ఏ (CRDA) ఆఫీసు, నేడు కొత్త రంగులతో, అత్యాధునిక హంగులతో ముస్తాబవుతోంది. నిన్న మొన్నటి వరకు అడవిని తలపించిన ఐఏఎస్, ఎమ్మెల్యేల క్వార్టర్లు, ఎన్జీవో టవర్లు (NGO Towers) ఇప్పుడు ఫినిషింగ్ పనులతో కళకళలాడుతున్నాయి. హైకోర్టు చుట్టూ రోడ్ల నిర్మాణం, సీడ్ యాక్సెస్ రోడ్డు విస్తరణ పనులు యుద్ధ ప్రాతిపదికన జరుగుతున్నాయి. క్రేన్ల చప్పుళ్లు, లారీల రొదలు అమరావతి గుండె చప్పుడును వినిపిస్తున్నాయి.

ఇది గ్రాఫిక్స్ కాదు.. గ్రౌండ్ రియాలిటీ! డిసెంబర్ నాటికి కీలక భవనాలు పూర్తి చేసి, పాలనను పూర్తిగా ఇక్కడి నుంచే సాగించాలన్న ప్రభుత్వ పట్టుదల క్షేత్రస్థాయిలో కనిపిస్తోంది.

### కేంద్ర ప్రభుత్వ బలమైన ముద్ర

అమరావతికి కేంద్రం సహకారం లేదంటూ మొన్నటి వరకు జరిగిన దుష్ప్రచారానికి.. ఇటీవల జరిగిన ఘట్టం ఒక చెంపపెట్టు. స్వయంగా కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ గారు అమరావతికి వచ్చి, ఒకేసారి 15 జాతీయ స్థాయి ఆర్థిక సంస్థలకు శంకుస్థాపన చేయడం సామాన్య విషయం కాదు. దేశ చరిత్రలోనే అపూర్వ అధ్యాయం. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, నాబార్డ్, ఎల్ఐసీ వంటి దిగ్గజ సంస్థలు ఇక్కడ తమ శాశ్వత భవనాలను నిర్మించుకుంటున్నాయి. ఇది అమరావతి "బ్రాండ్ ఇమేజ్"ను అమాంతం పెంచేసింది. కేంద్రం, రాష్ట్రం అనే 'డబుల్ ఇంజిన్' సర్కార్ పని చేస్తే ఫలితాలు ఎలా ఉంటాయో చెప్పడానికి ఇదే నిదర్శనం. రాజధాని అంటే కేవలం అసెంబ్లీ మాత్రమే కాదు, ఇదొక బలమైన ఆర్థిక పర్యావరణ వ్యవస్థ అని కేంద్రం చాటిచెప్పింది.

### రైతుల స్వేదం.. ఉక్కు సంకల్పం

అమరావతి పునరుజ్జీవనం వెనుక ఉన్న అసలైన హీరోలు.. అక్కడి రైతులే. ప్రపంచ చరిత్రలోనే ఎక్కడా లేని విధంగా, ప్రభుత్వ పిలుపు మేరకు 33 వేల ఎకరాలను త్యాగం చేసిన అన్నదాతలు వారు. వారిని గత ప్రభుత్వం 'పెయిడ్ ఆర్టిస్టులు' అని హేళన చేసింది. వారిపై అక్రమ కేసులు బనాయించింది. లాఠీలతో కొట్టించి, జైళ్లలో పెట్టినా వారు వెనక్కి తగ్గలేదు. 1600 రోజులకు పైగా వారు చేసిన అలుపెరగని పోరాటం, 'న్యాయస్థానం నుండి దేవస్థానం' వరకు సాగించిన మహా పాదయాత్రలు చరిత్ర పుటల్లో లిఖించదగినవి. న్యాయవ్యవస్థపై నమ్మకంతో వారు చేసిన అవిశ్రాంత పోరాటమే నేడు అమరావతికి ఊపిరి పోసింది. హైకోర్టు ఇచ్చిన తీర్పులు అమరావతికి 'రక్షణ కవచాలు'గా నిలిచాయి. ఆనాడు వారు తలవంచి ఉంటే, ఈనాడు మనకు రాజధాని ఉండేది కాదు.

### ప్రపంచ బ్యాంక్ రాక.. నమ్మకానికి ప్రతీక

ఒకసారి వెనక్కి వెళ్లిపోయిన అంతర్జాతీయ సంస్థలు, మళ్లీ తిరిగి రావడం చాలా అరుదు. కానీ, అమరావతి విషయంలో అది జరిగింది. చంద్రబాబు నాయుడు విజన్ మీద, కూటమి ప్రభుత్వం మీద ఉన్న నమ్మకంతో ప్రపంచ బ్యాంక్ మరియు ఏడీబీ (ADB) కలిసి రూ.15 వేల కోట్లు ఇవ్వడానికి ముందుకు రావడం శుభపరిణామం. కేంద్ర బడ్జెట్లో అమరావతికి దక్కిన ప్రాధాన్యత, అంతర్జాతీయ స్థాయిలో పెరిగిన పరపతికి నిదర్శనం. నిధులు లేవని, ఇక నిర్మాణం సాధ్యం కాదని ప్రచారం చేసిన వారి నోళ్లకు ఈ పరిణామాలు తాళం వేశాయి. అమరావతి కేవలం గ్రాఫిక్స్ కాదని, గ్రౌండ్ రియాలిటీ అని ఈ నిధుల ప్రవాహమే చెబుతోంది.

### విస్తరణ దిశగా... 'ల్యాండ్ పూలింగ్'

ఒకప్పుడు రైతుల భూములు లాక్కుంటున్నారంటూ విషప్రచారం చేసిన వారికి, చంద్రబాబు గారి తాజా ప్రకటన గట్టి సమాధానం. "భవిష్యత్తు అవసరాల కోసం, పరిశ్రమల కోసం మరికొంత భూమిని సమీకరిస్తాం (Land Pooling)" అని ముఖ్యమంత్రి ప్రకటించడం.. అమరావతి విస్తరణకు నిదర్శనం. ప్రపంచంలోనే అత్యుత్తమ విధానంగా గుర్తింపు పొందిన 'ల్యాండ్ పూలింగ్' విధానం మళ్లీ ఊపందుకుంది. గతంలో బెదిరిస్తే కూడా భూమి ఇవ్వని రైతులు, నేడు ప్రభుత్వ పిలుపు కోసం ఎదురుచూస్తున్నారంటే.. అది ఈ నాయకత్వంపై ఉన్న నమ్మకానికి అసలైన గీటురాయి. విజన్-2047 లక్ష్యంగా అమరావతి సరిహద్దులు విస్తరిస్తుంటే, పెట్టుబడుల ప్రవాహానికి ఆకాశమే హద్దు కానుంది.

### చట్టంతోనే శాశ్వత రక్షణ

అమరావతికి ఇప్పుడు కావాల్సింది కేవలం నిధులు మాత్రమే కాదు, భవిష్యత్తులో ఏ తుగ్లక్ నిర్ణయాలూ దీనిని తాకలేనంతటి 'చట్టబద్ధమైన రక్షణ'. కేంద్రంలో ఎన్డీయే ప్రభుత్వం అధికారంలో ఉంది, రాష్ట్రంలోనూ అదే కూటమి ఉంది. ఈ అనుకూలతను ఉపయోగించుకుని, అమరావతిని ఆంధ్రప్రదేశ్ ఏకైక శాశ్వత రాజధానిగా గుర్తిస్తూ పార్లమెంట్లో ప్రత్యేక బిల్లు లేదా చట్ట సవరణ తీసుకురావాల్సిన అవసరం ఉంది. రాష్ట్ర విభజన చట్టంలో ఉన్న అస్పష్టతను తొలగించి, 'రాజధాని అంటే అమరావతి మాత్రమే' అని పార్లమెంట్ సాక్షిగా ముద్ర వేయాలి. అప్పుడే అంతర్జాతీయ పెట్టుబడిదారులకు పూర్తి స్థాయి భరోసా దొరుకుతుంది. మరోసారి రాజధాని మార్పు అనే ఊహ కూడా ఎవరికీ రాకుండా, అమరావతికి రాజ్యాంగపరమైన రక్షణ కవచం తొడగాలి. ఇది భావితరాలకు మనం ఇచ్చే నిజమైన ఆస్తి.

### ప్రతిపక్షం గుండెల్లో రైళ్లు...

అమరావతిలో జరుగుతున్న శరవేగ పనులను, కేంద్ర మంత్రుల వరుస పర్యటనలను చూసి ప్రతిపక్షం (వైసీపీ) జీర్ణించు కోలేకపోతోంది. ఎక్కడ పార్లమెంట్లో చట్టం చేసి అమరావతికి శాశ్వత రక్షణ కల్పిస్తారో అని వారి వెన్నులో వణుకు మొదలైంది. "రాజధాని లేని రాష్ట్రం"గా మార్చి, రాజకీయ లబ్ధి పొందాలన్న వారి కుట్రలు పటాపంచలు అవుతున్నాయన్న ఆందోళన వారి మాటల్లో స్పష్టంగా కనిపిస్తోంది. అమరావతికి 'చట్టబద్ధత' (Legal Sanctity) వస్తే, ఇక భవిష్యత్తులో ఎప్పటికీ దాన్ని కదిలించలేమన్న చేదు నిజం వారికి ఇప్పుడిప్పుడే అర్థమవుతోంది. అందుకే, కళ్ల ముందు కనిపిస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక, ఎక్కడ అమరావతి శాశ్వతమైపోతుందో అని వారు గిజగిజలాడుతున్నారు.

### అమరావతి గ్రోత్ ఇంజన్

సామాన్యులకు అర్థం కాని విషయం ఒకటి ఉంది. రాజధాని అంటే కేవలం ముఖ్యమంత్రి కూర్చునే సీటు కాదు. అది రాష్ట్రానికి సంపదను సృష్టించే 'గ్రోత్ ఇంజిన్' (Growth Engine). ఉమ్మడి రాష్ట్రంలో హైదరాబాద్, కర్ణాటకకు బెంగళూరు, తమిళనాడుకు చెన్నై ఎలా సంపదను సృష్టిస్తున్నాయో, ఏపీకి అమరావతి అలా మారబోతోంది. ఇక్కడ మౌలిక వసతులు ఏర్పడితే.. అంతర్జాతీయ కంపెనీలు వస్తాయి, లక్షల మందికి ఉపాధి దొరుకుతుంది, భూముల విలువ పెరుగుతుంది. తద్వారా ప్రభుత్వానికి వచ్చే పన్నుల ఆదాయంతోనే.. శ్రీకాకుళం గిరిజనుల నుండి రాయలసీమ రైతుల వరకు సంక్షేమ పథకాలు అమలు చేయగలం. అప్పులు తెచ్చి పప్పుబెల్లాలు పంచడం కాదు, సంపదను సృష్టించి పంచడమే నిజమైన అభివృద్ధి. ఆ సంపద సృష్టి కేంద్రమే అమరావతి.

### విధ్వంసం నుంచి వికాసానికి

ఒక కల చెదిరిపోతే మళ్లీ కనొచ్చు.. కానీ ఒక సంకల్పం దెబ్బతింటే కోలుకోవడం కష్టం. అయితే, ఆంధ్రప్రదేశ్ ప్రజలు ఆ సంకల్పాన్ని బ్యాలెట్ ద్వారా బతికించారు. అమరావతికి మళ్లీ ప్రాణం పోశారు. ఇప్పుడు మన కళ్ల ముందు కనిపిస్తున్నవి కేవలం ఇటుకలు, సిమెంట్ నిర్మాణాలు కావు.. అవి రేపటి తరం భవిష్యత్తుకు వేస్తున్న బలమైన పునాదులు. చీకటిని చీల్చుకుని వెలుగు వచ్చినట్లు, విధ్వంసాన్ని జయించి వికాసం వైపు అడుగులేస్తున్న ఈ ప్రస్థానంలో.. అమరావతి ఇక ఎప్పటికీ ఆగిపోని ప్రవాహం!ఇది ఆంధ్రుల కలల రాజధాని మాత్రమే కాదు.. రేపటి తరానికి సంపదను పంచే కామధేనువు!

**ఎస్ పి సాహెబ్,**
టిడిపి అధికార ప్రతినిధి.

# ఆర్యవైశ్యులకు అండగా కూటమి ప్రభుత్వం

- పొదిలి ఘటనపై తక్షణమే స్పందించి చర్యలు
- వైసీపీ నేతలు రాజకీయం చేయడం సిగ్గుచేటు
- ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ దూండి రాకేష్



మంగళగిరి(చైతన్యరథం): రాష్ట్రంలో ఏ చిన్న సంఘటన జరిగినా రాజకీయ కుట్రలు చేయడమే పనిగా వైసీపీ నేతలు వ్యవహ రిస్తున్నారని ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ దూండి రాకేష్ మండిపడ్డారు. ప్రకాశం జిల్లా పొదిలి మండలంలో దాడికి గురైన ఆర్యవైశ్య యువకుడిని ఆయన పరామర్శించారు. ఈ సంఘటన జరిగిన వెంటనే కూటమి ప్రభుత్వం అత్యంత బాధ్యతాయుతంగా స్పందించి సంబంధిత ఎస్ఐని వీఆర్కు పంపడం అభినందనీయమన్నారు. ఈ ఘటనను ప్రభుత్వం సీరియస్గా తీసుకుని తక్షణ చర్యలు చేపట్టడం వల్ల ఆర్యవైశ్యుల్లో కూటమి ప్రభుత్వంపై మరింత విశ్వాసం పెరిగిందని తెలిపారు. ఆర్యవైశ్యుల భద్రతకు కూటమి ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందని మరోసారి రుజువైంది.. దివంగత నేత, మాజీ ముఖ్యమంత్రి రోశయ్య విగ్రహానికి పూలమాలలు వేయని వైసీపీ నేతలు ఈరోజు ఆర్యవైశ్యుల గురించి మాట్లాడడం సిగ్గుచేటు. తమ స్వార్థ రాజకీయాల కోసం ఆర్యవైశ్యులను తాకట్టు పెట్టిన వారే ఈరోజు వారి గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉంది. వైసీపీ పాలనలో ఒంగోలులో ఆర్యవైశ్య నాయకుడు సోమిశెట్టి సుబ్బారావు గుప్తాపై వైసీపీ కార్యకర్తలు దాడి చేసి, దానిని మొబైల్లో చిత్రీకరించినా కనీసం చర్యలు తీసుకోలేదని గుర్తు చేశారు. అలాగే తెనాలి మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో వార్డు సమస్యల చర్చ సందర్భంగా ఆర్యవైశ్య కౌన్సిలర్పై వైసీపీ కౌన్సిలర్లు దాడి చేసి గాయపరిచిన ఘటనలపై కూడా కేసులు నమోదు చేయలేదు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో ఆర్యవైశ్యులపై జరిగిన అనేక దాడులపై ఒక్క కేసు కూడా నమోదు కాలేదు. అలాగే 'జె-ట్యాక్స్' విధించి ఆర్యవైశ్య వ్యాపారులను తీవ్రంగా దెబ్బతీశారు. ఆర్యవైశ్యులకు అండగా కూటమి ప్రభుత్వం నిలుస్తుందని, న్యాయం, భద్రత విషయంలో రాజీ పడేది లేదని స్పష్టం చేశారు.

# సూపర్ సిక్స్ పథకాలతో అన్ని వర్గాలకు న్యాయం

**● హర్షం వ్యక్తం చేసిన ప్రభుత్వ విప్ గణబాబు**




విశాఖ (చైతన్యరథం): సూపర్ సిక్స్ పథకాలు సూపర్ హిట్ అయ్యాయని సూపర్ సిక్స్ పథకాలతో రాష్ట్రంలోని అన్ని వర్గాలకు న్యాయం జరిగిందని ప్రభుత్వ విప్ గణబాబు వ్యాఖ్యానించారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ... సూపర్ సిక్స్ పథకాల సూపర్ హిట్ చేసిన కూటమి ప్రభుత్వం తల్లికి వందనం ద్వారా రూ.10,090 కోట్లు చెల్లింపు, 67.27 లక్షల మంది విద్యార్థులకు సాయం అందించామన్నారు. స్త్రీ శక్తి పథకం ఆగస్ట్ 15 నుంచి పథకం ప్రారంభించడం జరిగిందని, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఏర్పాటుతో ఇప్పటి వరకు 3.25 కోట్ల ప్రయాణాలు చేశారని అన్నారు. ఇప్పటి వరకు ఈ పథకానికి రూ.1,144 కోట్ల వ్యయం చేయడం జరిగిందని, దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం అందించామన్నారు. వీరు ఎక్కడైనా పింఛను తీసుకునే అవకాశం అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రాష్ట్రంలోని 46 లక్షల మంది రైతులకు... రూ.6,310 కోట్లు రైతుల ఖాతాలో జమ చేయడం జరిగిందన్నారు. దీపం పథకంతో ఏడాదికి మూడు ఉచిత సిలిండర్లు అందిస్తున్నామని, రూ.2,684 కోట్లు, ఇప్పటికి దాదాపు 2 కోట్ల సిలిండర్ల పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఎన్టీఆర్ భరోసాతో ఇప్పటివరకు రూ.50,000కోట్లకు పైగా పెన్షన్ల కోసం ఖర్చు చేయడం జరిగిందని, ఏడాదిలో రూ.33,000 కోట్లు పంపిణీ, నెలకు రూ.2,750 కోట్లు కేటాయించడం జరిగిందన్నారు. మత్స్యకార భరోసా ఏడాదికి 20 వేల చొప్పున 1.25 లక్షల మందికి రూ.250 కోట్లు నేతన్నలకు ఉచిత విద్యుత్ మర మగ్గాలకు నెలకు 500 యూనిట్లు, మగ్గాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అని తెలియజేశారు. ఆటో డ్రైవర్ల సేవలో ఏడాదికి రూ.15,000... రూ.436 కోట్లు జమ, 2.90 లక్షల మందికి లబ్ధి అన్నా క్యాంటీన్ 204 అన్నా క్యాంటీన్లు. ఇప్పటి వ రకు 4 కోట్ల భోజనాలు 12. గీత కార్మికులకు 10 శాతం మద్యం షాపుల కేటాయింపు చేశారు. వివాదాలకు తావివ్వకుండా ఎస్సీ వర్గీకరణ – స్వర్ణకారులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు 14. ఈ ఏడాది మైనారిటీ సంక్షేమానికి రూ.3,670 కోట్లు వ్యయం. 15,8,427 మంది పాస్టర్లకు నెలకు రూ.5,000 చొప్పున గౌరవ వేతనం రూ.51 కోట్లు. ఇమామ్లకు నెలకు రూ. 10,000 మౌజన్లకు రూ.5,000 చొప్పున ఏడాదికి రూ.90 కోట్లు అని తెలిపారు. అలా ఒకటి కాదు రెండు కాదు వేల పథకాలు ప్రవేశపెట్టింది కూటమి ప్రభుత్వమని గణబాబు తెలిపారు.

# కార్యకర్తల ఉత్తమ పనితీరు... ప్రశంసించిన ఎమ్మెల్యే కళావెంకట్రావు



చీపురుపల్లి (చైతన్యరథం): చీపురుపల్లి నియోజకవర్గంలో ఉత్తమ పనితీరు కనబరిచిన టీడీపీ కార్యకర్తలకు ఎమ్మెల్యే కిమిడి కళా వెంకట్రావు ప్రశంసా పత్రాలు అందజేశారు. చీపురుపల్లిలోని టీడీపీ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నియోజకవర్గ పరిధిలోని నాలుగు మండలాలకు చెందిన బూత్, క్లస్టర్, యూనిట్ స్థాయిలో చురుగ్గా పనిచేసిన కార్యకర్తలను అభినందించిన ఎమ్మెల్యే.. ప్రశంసా పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కిమిడి రామ్ మల్లిక్ నాయుడు, నాలుగు మండలాల టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

# కూటమి ఏడాది పాలన అద్భుతం :ఎమ్మెల్యే కోళ్ల

లక్కవరపుకోట (చైతన్యరథం): 2025 కూటమి ప్రభుత్వ హయాంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సంక్షేమం మరియు అభివృద్ధిలో దూసుకెళ్తుందని ఎస్.కోట శాసనసభ్యురాలు కోళ్ల లలిత కుమారి తెలిపారు. మంగళవారం లక్కవరపుకోటలోని తన క్యాంపు కార్యాలయంలో కూటమి పార్టీల నాయకులతో కలిసి మీడియాతో మాట్లాడారు. "రాష్ట్రంలో ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్ల కొరకు 55 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నామని... ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రాష్ట్రాన్ని అన్నివిధాలుగా ముందుకు తీసుకుపోతున్నారని అన్నారు. ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ పంచాయతీరాజ్ వ్యవస్థలో నూతన సంస్కరణలకు శ్రీకారం చుట్టారని, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ



సహకారంతో రాష్ట్రం మరింత అభివృద్ధి పథంలో దూసుకెళ్తుందని అన్నారు. నారా లోకేష్ విద్యా వ్యవస్థలో విస్తృత సంస్కరణలకు శ్రీకారం చేపట్టారన్నారు. విశాఖపట్నానికి టీసీఎస్, ఇన్ఫోసిస్, గూగుల్ వంటి ఐటీ కంపెనీలు తీసుకురావడంలో లోకేష్ పాత్ర ఎంతో కీలకమన్నారు.

# పలాస కాశీబుగ్గ ఆర్ఓబి నిర్మాణ పనుల పురోగతిపై కూటమి నాయకుల పర్యవేక్షణ

పలాస (చైతన్యరథం): పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలో వేగంగా రూపుదిద్దుకుంటున్న రోడ్ ఓవర్ బ్రిడ్జి (ఆర్ఓబి) నిర్మాణ పనులను మంగళవారం పలాస నియోజకవర్గ ఎమ్మెల్యే గౌతు శిరీష ఆదేశాల మేరకు మున్సిపల్ అధికారులు మరియు ప్రజా ప్రతినిధులు సంయుక్తంగా పర్యవేక్షించారు. ఈ సందర్భంగా, ప్రజాప్రతినిధులు మరియు అధికారులు కాశీబుగ్గ మూడు రోడ్ల జంక్షన్ వద్ద సమావేశమై, ఈ నిర్మాణం ప్రజలకు మరింత అనుకూలంగా, శ్రేయస్కరంగా ఉండేలా చేపట్టాల్సిన మార్పులపై క్షుణ్ణంగా చర్చించారు. ముఖ్యంగా, భవిష్యత్తులో వర్షాకాలంలో ఎదురయ్యే నీటి నిల్వ సమస్యను దృష్టిలో ఉంచుకుని, రోడ్డుపైకి నీరు రాకుండా నిరోధించేలా సమర్థవంతమైన మురుగు కాలువల వ్యవస్థ నిర్మాణంపై ప్రత్యేకంగా దృష్టి సారించారు. అనంతరం, బృందం మొత్తం మూడు రోడ్ల జంక్షన్ నుండి ఫ్లైఓవర్ ప్రారంభ స్థానం వరకు కాలినడకన ప్రయాణించి పనుల పురోగతిని క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ... "ప్రజల ట్రాఫిక్ ఇబ్బందులను తొలగించడమే కూటమి ప్రభుత్వం ప్రథమ కర్తవ్యం. ఈ ఆర్ఓబి పనులను త్వరితగతిన, నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేసి, పలాస పుర ప్రజలకు అంకితం చేస్తాం. సదూర ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులు ఎలాంటి ఆటంకాలు లేకుండా సాఫీగా ప్రయాణించేలా మార్గం సుగమం చేస్తాం. ఈ నిర్మాణ పనులన్నీ మా నిరంతర పర్యవేక్షణలో జరుగుతున్నాయి," అని హామీ ఇచ్చారు. ప్రజల సౌకర్యార్థం చేపడుతున్న ఈ బృహత్కార్యానికి అందరూ సహకరించాలని వారు కోరారు.



ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావుతో పాటు APTPC చైర్మన్ వజ్జ బాబురావు, జిల్లా గ్రంథాలయ చైర్మన్ పీరుకట్ల విఠల్ రావు, రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి లొడగల కామేశ్వరరావు, జిల్లా పార్లమెంటు వైస్ ప్రెసిడెంట్ గాలి కృష్ణారావు, పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ కార్యదర్శి సప్ప నవీన్ వార్డు ఇన్‌ఛార్జ్ తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంతో రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు

**●వీఎంఆర్డీఏ చైర్మన్ ఎం.వి. ప్రణవ్ గోపాల్**



విశాఖపట్నం (చైతన్యరథం): గత ఏడాది కాలంలో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో తీసుకువెళ్లేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నిరంతర కృషి చేస్తున్నారని వీఎంఆర్డీఏ చైర్మన్ ఎం.వి. ప్రణవ్ గోపాల్ తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాలతో విశాఖను పర్యాటక, ఐటీ, పారిశ్రామిక, వాణిజ్య కేంద్రంగా తీర్చిదిద్దే దిశగా కీలక చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు. ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ నేతృత్వంలో విశాఖ ఐటీ హబ్‌గా అభివృద్ధి చెందుతోందని, ఇప్పటికే గూగుల్, రిలయన్స్ డేటా సెంటర్, టీసీఎస్ కార్యకలాపాలు ప్రారంభమయ్యాయని, కాగ్నిజెంట్‌కు శంకుస్థాపన జరిగిందన్నారు. పెట్టుబడులు పెరగడంతో పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయని తెలిపారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మెగా డీఎస్సీ ద్వారా 15,941 ఉపాధ్యాయ పోస్టులు, 5,757 కానిస్టేబుల్ పోస్టులు భర్తీ చేసినట్లు తెలిపారు. ప్రతి నియోజకవర్గంలో ఎంఎస్ఎంఈ పార్కులు ఏర్పాటు చేస్తూ యువతకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని చెప్పారు. సూపర్ సిక్స్ పథకాలు ప్రజల్లో సూపర్ హిట్ అయ్యాయని, తల్లికి వందనం పథకం కింద రూ.10,090 కోట్లు, స్త్రీ శక్తి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించామని తెలిపారు. ఎన్టీఆర్ భరోసా కింద పెన్షన్లకు రూ.50,000 కోట్లకు పైగా వ్యయం చేసినట్లు వెల్లడించారు. అన్నదాత సుఖీభవ పథకం ద్వారా 46 లక్షల రైతులకు రూ.6,310 కోట్లు జమ చేశామని, దీపం–2 పథకం కింద ఉచిత గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేశామని చెప్పారు. ఆటో డ్రైవర్లకు, మత్స్యకారులకు, నేతన్నలకు ప్రత్యేక సాయాన్ని అందిస్తున్నట్లు పేర్కొన్నారు. సీఐఐ సమ్మిట్‌లో రూ.13.25 లక్షల కోట్ల పెట్టుబడులు, 16 లక్షలకుపైగా ఉద్యోగాలు దక్కాయని, రాష్ట్ర ఆర్థిక వృద్ధి 11.28 శాతం డబుల్ డిజిట్ గ్రోత్ నమోదు చేసిందన్నారు. రోడ్లు, రహదారుల నిర్మాణానికి వేల కోట్ల రూపాయలు వెచ్చించామని, పోలవరం, వెలిగొండ వంటి ప్రాజెక్టుల్లో వేగం పెరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజల సంక్షేమం, రాష్ట్ర సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతోందని వీఎంఆర్డీఏ చైర్మన్ ఎం.వి. ప్రణవ్ గోపాల్ స్పష్టం చేశారు.

# ఆమదాలవలసలో టీడీపీ బలోపేతమే లక్ష్యంగా కేడర్ సమావేశం

**●పార్టీ అభివృద్ధి -భవిష్యత్ కార్యాచరణపై దిశానిర్దేశం చేసిన ఎమ్మెల్యే కూన రవికుమార్**

ఆమదాలవలస (చైతన్యరథం): నియోజకవర్గంలోని ఆమదాలవలస పట్టణంలో తెలుగుదేశం పార్టీ బలోపేతాన్ని లక్ష్యంగా చేసుకుని భారీస్థాయిలో నాయకులు, కార్యకర్తల సమావేశాన్ని నియోజకవర్గ శాసనసభ్యులు, రాష్ట్ర పియుసి చైర్మన్ కూన రవికుమార్ మంగళవారం నిర్వహించారు. ఈ సమావేశానికి తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు, నియోజకవర్గ కన్వీనర్లు, కో–కన్వీనర్లు, క్లస్టర్ ఇన్‌ఛార్జ్‌లు, వివిధ హోదాల్లో ఉన్న పార్టీ నాయకులు, గ్రామ స్థాయి టీడీపీ ఇన్‌ఛార్జ్‌లు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కూన రవికుమార్ గారు మాట్లాడుతూ, తెలుగుదేశం పార్టీ ప్రజల కోసం నిరంతరం పోరాడే పార్టీ అని, పార్టీ అభివృద్ధి కోసం ప్రతి కార్యకర్త క్రమశిక్షణతో, అంకితభావంతో పనిచేయాల్సిన అవసరం ఉందని అన్నారు. రాబోయే రోజుల్లో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు పటిష్టమైన కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేసుకుని, క్షేత్రస్థాయిలో అమలు చేయాలని సూచించారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం చేపడుతున్న అనేక అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు ప్రజల్లోకి



సమర్థవంతంగా తీసుకెళ్లాల్సిన బాధ్యత పార్టీ నాయకులు, కార్యకర్తలపై ఉందని ఆయన స్పష్టం చేశారు. ప్రభుత్వం చేస్తున్న మంచి పనులు ప్రతి ఇంటికి చేరేలా ఇంటింటా ప్రచారం నిర్వహించాలని, ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని వాటి పరిష్కారానికి చొరవ చూపాలని పిలుపునిచ్చారు. నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా, గ్రామ స్థాయి నుంచి పట్టణ స్థాయి వరకు పార్టీ వ్యవస్థను మరింత పటిష్టంగా తీర్చిదిద్దాలని సూచించారు. క్లస్టర్ ఇన్‌ఛార్జ్‌లు, గ్రామ ఇన్‌ఛార్జ్‌లు ప్రజలతో నిరంతరం సంబంధం కొనసాగిస్తూ పార్టీకి బలమైన పునాది వేయాలని ఆదేశించారు. కార్యకర్తలే పార్టీకి అసలైన బలమని, వారి కష్టాన్ని పార్టీ ఎప్పటికీ మర్చిపోదని కూన రవికుమార్ భరోసా ఇచ్చారు. సమావేశంలో పలువురు నాయకులు మాట్లాడి, నియోజకవర్గంలో పార్టీ కార్యకలాపాలను మరింత విస్తృతంగా నిర్వహించేందుకు తమ సూచనలు, అభిప్రాయాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పెద్దఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైసీపీది విధ్వంసకర పాలన... కూటమిది సంక్షేమ పాలన

●మేము యువతకు లాప్ ట్యాప్‌లు ఇస్తామంటే... వారు కత్తులు ఇస్తామంటున్నారు

●మెగా డీఎస్సీతో వైకాపా నిరుద్యోగ యువతను దగా చేసింది : ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్, బొడ్డు వెంకటరమణ




రాజమహేంద్రవరం (చైతన్యరథం): అధికారంలోకి వచ్చింది మొదలు ఆఖరి నిమిషం వరకూ కూడా గత వైకాపా ప్రభుత్వం విధ్వంసకర పాలన సాగించిందని, వైకాపా నియంత పాలన పట్ల విసుగు చెందిన ప్రజలు ఇంటికి సాగనంపారని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్, జిల్లా టీడీపీ అధ్యక్షులు, రుడా చైర్మన్ బొడ్డు వెంకట రమణ చౌదరి అన్నారు. ఇచ్చిన హామీలతో పాటు ఇవ్వని హామీలను నెరవేరుస్తూ సంక్షేమ పాలన అందించడం జరుగుతోందన్నారు. స్థానిక ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ 2025లో ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం సంక్షేమం... అభివృద్ధి... పెట్టుబడులు ఈ మూడు దిశలలో ముందుకు వెళ్లిందన్నారు. భవిష్యత్తులో కూడా అలాగే వెళుతుందన్నారు. "రాష్ట్రం దేవాలయం... ప్రజలే దేవుళ్లు... అభివృద్ధే లక్ష్యం... పారదర్శకతే పునాది" అనే నినాదంతో కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. 2024లో ప్రజలు ఇచ్చిన స్పష్టమైన తీర్పుతో ఏర్పడిన కూటమి ప్రభుత్వం ఒకే ఏడాదిలో రాష్ట్రాన్ని మళ్లీ అభివృద్ధి పట్టాలెక్కించింది. సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, ఎన్టీఆర్ భరోసా పెన్షన్, ఆడబిడ్డల కోసం ప్రత్యేక నిధులు వంటి పథకాలకు వేల కోట్ల రూపాయలు విడుదల చేయడం జరిగిందన్నారు. తల్లికి వందనం ద్వారా 67.27 లక్షల మంది విద్యార్థులకు సాయంగా సుమారు 10 వేల కోట్ల రూపాయలు చెల్లించటం, పెన్షన్లకు గత 18 నెలల్లో దాదాపు 50 వేల కోట్లు ఖర్చుచేయటం వంటి అంశాలు ప్రజా సంక్షేమంపై ప్రభుత్వ నిబద్ధతకు నిదర్శనమన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, స్త్రీ శక్తి కార్యక్రమాలు, నేతన్నలకు భరోసా, ఆదరణ-3 వంటి పథకాల ద్వారా మహిళలు, కార్మికులు, సంప్రదాయ వృత్తిదారులకు ఆర్థిక బలాన్ని కల్పించడం జరిగిందని వివరించారు.

2025లో రాష్ట్ర ఆర్థిక వృద్ధి రేటు 11.28 శాతానికి పైగా నమోదైందని నివేదికలు చెబుతున్నాయని, ఇది పెట్టుబడుల రాబట్టడం... ప్రాజెక్టుల స్థాపనలో చూపిన సాహసానికి సంకేతమన్నారు. రహదారుల మరమ్మతులకు సుమారు 1000 కోట్లు, కొత్త రహదారుల నిర్మాణానికి 3 వేల కోట్లు ఖర్చుచేసి కనెక్టివిటీని మెరుగుపరిచింది కూటమి ప్రభుత్వమేనని తెలిపారు. అధికారంలోకి రాగానే మెగా డీఎస్సీ ఫైల్‌పై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తొలి సంతకం చేశారని గుర్తు చేశారు. ఈ మెగా డీఎస్సీ ద్వారా 15,941 టీచర్ పోస్టులు భర్తీ చేయడం జరిగిందన్నారు. అలాగే పోలీసు కానిస్టేబుళ్ల నియామకం చేసి రూ.4,500 ఉన్న వారి స్టైఫండ్‌ను రూ.12,500లకు పెంచడం జరిగిందన్నారు. తాము యువత చేతిలో ల్యాప్ ట్యాప్‌లు పెడతామంటే వైకాపా వారు కత్తులు పెడతామనడం దారుణమన్నారు. వైకాపా గతంలో మెగా డీఎస్సీ అంటూ అంటూ నిరుద్యోగ యువతను దగా చేసిందని మండిపడ్డారు. ప్రధాని నరేంద్ర మోడీ సహకారంతో ముఖ్యమంత్రి చంద్రబాబు పాలనలో ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేష్‌ల పర్యవేక్షణలో కూటమి పాలనలో రాష్ట్రంలో సంక్షేమం సురక్షితంగా... అభివృద్ధి వేగంగా... ప్రజాస్వామ్యం గర్వంగా ఉంటుందని స్పష్టం చేశారు.

# కార్యకర్తలే టీడీపీకి వెన్నుదన్ను

● పురస్కారాలు ప్రధానం చేసిన ట్రైకార్ రాష్ట్ర చైర్మన్ బొరగం



బుట్టాయగూడెం (చైతన్యరథం): టీడీపీకి ఎల్లప్పుడూ కార్యకర్తలే వెన్నుదన్నుగా నిలుస్తున్నారని ట్రైకార్ రాష్ట్ర చైర్మన్, టీడీపీ పోలవరం కన్వీనర్ బొరగం శ్రీనివాసులు అన్నారు. 'సుపరిపాలనలో తొలిఅడుగు' కార్యక్రమంలో ఉత్తమ సేవలందించిన కార్యకర్తలుగా ఎంపికైన వారికి. బుట్టాయగూడెం మండలం బూసరాజుపల్లిలో నియోజకవర్గ స్థాయిలో మంగళవారం పురస్కారాలు ప్రదానం చేశారు. మొత్తం 48 మందికి పురస్కారాలు, ప్రశంసాపత్రాలు అందజేసి సన్మానించారు. టీడీపీ రాష్ట్ర కార్యదర్శి శీలం వెంకటేశ్వరరావు, ఏఎంసీ మాజీ చైర్మన్లు పారేపల్లి రామారావు, మొగపర్తి సోంబాబు, రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యురాలు కాకి లక్ష్మి, గిరిజన సహకార సంస్థ రాష్ట్ర డైరెక్టర్ మడకం కన్నపరాజు, తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా కూటమి పాలన

●సూపర్ సిక్స్ పథకాలు సూపర్ హిట్.. 2025లో 60 అద్భుత విజయాలు

●హర్షం వ్యక్తం చేసిన కాకినాడ జిల్లా టీడీపీ అధ్యక్షుడు జ్యోతుల నవీన్



కాకినాడ (చైతన్యరథం): కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనతి కాలంలోనే పాలనలో నూతన ఒరవడి సృష్టిస్తూ, 2025 సంవత్సరంలో చారిత్రక విజయాలను సొంతం చేసుకుందని కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్ పేర్కొన్నారు. ఈ ఏడాది కూటమి ప్రభుత్వం సాధించిన విజయాలపై ఆయన మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ముఖ్యమంత్రి నాయకత్వంలో రాష్ట్రం 'స్వర్ణాంధ్ర' దిశగా వేగంగా అడుగులు వేస్తోందని ఆయన తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు సూపర్ సిక్స్ పథకాలను ప్రభుత్వం సూపర్ హిట్‌గా అమలు చేసిందని నవీన్ కుమార్ వెల్లడించారు. 'తల్లికి వందనం' ద్వారా 67.27 లక్షల మంది విద్యార్థులకు రూ.10,090 కోట్లు, 'దీపం-2' పథకం ద్వారా 2 కోట్ల ఉచిత గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేశామని గుర్తుచేశారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించడం ద్వారా 3.25 కోట్ల మందికి లబ్ధి చేకూరిందన్నారు. అలాగే ఎన్టీఆర్ భరోసా కింద రికార్డు స్థాయిలో రూ.50,000 కోట్లకు పైగా పెన్షన్లు అందజేశామని తెలిపారు. కేవలం సంక్షేమమే కాకుండా అభివృద్ధికి పెద్దపీట వేసామని నవీన్ కుమార్ అన్నారు. సీఐఐ సమ్మిట్ ద్వారా రూ.13.25 లక్షల కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు చేసుకున్నామని, తద్వారా 16.13 లక్షల ఉద్యోగాలకు మార్గం సుగమమైందన్నారు. మెగా డీఎస్సీ ద్వారా 15,941 టీచర్ పోస్టులు, 5,757 కానిస్టేబుల్ పోస్టుల భర్తీ ప్రక్రియ చేపట్టడం యువత పట్ల ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమని పేర్కొన్నారు. రైతు సంక్షేమానికి కట్టుబడి 'అన్నదాత సుఖీభవ' కింద రూ.6,310 కోట్లు జమ చేశామని, ధాన్యం సేకరణ డబ్బులు 24 గంటల్లోనే రైతుల ఖాతాల్లో వేశామని తెలిపారు. పోలవరం పనుల్లో వేగం పెంచడంతో పాటు, 100 రోజుల్లోనే హంద్రీనీవా కాలువ విస్తరణ పూర్తి చేశామని చెప్పారు. రాష్ట్రంలో గంజాయి, డ్రగ్స్‌ను అరికట్టడానికి 'ఈగల్ టాస్క్ ఫోర్స్' ఏర్పాటు చేశామని, తద్వారా క్రైమ్ రేట్ గణనీయంగా తగ్గిందని నవీన్ కుమార్ తెలిపారు.

# కైలాసగిరిని గ్లోబల్ టూరిజం డెస్టినేషన్‌గా అభివృద్ధి చేస్తాం

●రాబోయే 30 ఏళ్లకు అనుగుణంగా మాస్టర్ ప్లాన్ తీసుకొస్తాం : ఎంపీ శ్రీ భరత్




విశాఖపట్నం (చైతన్యరథం): పర్యాటకులకు నిత్యం రద్దీగా ఉండే కైలాసగిరి విషయంలో భద్రతా ప్రమాణాలపై ప్రభుత్వం ఏ మాత్రం రాజీ పడదని విశాఖపట్నం పార్లమెంటు సభ్యులు మతుకుమిల్లి శ్రీ భరత్ స్పష్టం చేశారు. విశాఖ నగరానికి ప్రతిష్టాత్మక పర్యాటక కేంద్రంగా ఉన్న కైలాసగిరిని గ్లోబల్ టూరిజం డెస్టినేషన్‌గా అభివృద్ధి చేయాలనే సంకల్పంతో కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. VMRDA ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన "కైలాసగిరి అభివృద్ధి కమిటీ" తొలి క్షేత్రస్థాయి పర్యవేక్షణను మంగళవారం ఉదయం నిర్వహించింది. VMRDA కమిషనర్ చైర్మన్‌గా 16 మంది సభ్యులతో ఏర్పాటైన ఈ ఉమ్మడి కార్యాచరణ కమిటీలో శాశ్వత ప్రత్యేక ఆహ్వానిత సభ్యునిగా ఎంపీ ఎం. శ్రీ భరత్ కైలాసగిరిపై పర్యటించి అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ శ్రీ భరత్ మాట్లాడుతూ "%" ఆహ్లాదం కోసం వచ్చే పర్యాటకులు క్షేమంగా తిరిగి వెళ్లేందుకు అన్ని భద్రతా చర్యలను సమగ్రంగా అమలు చేస్తామని తెలిపారు. రాబోయే 30 ఏళ్ల అవసరాలను దృష్టిలో ఉంచుకుని కైలాసగిరికి మాస్టర్ ప్లాన్ డెవలప్‌మెంట్ తీసుకువస్తామని చెప్పారు. అలాగే కైలాసగిరిపై శివుని ప్రతీకలను ఆదర్శంగా తీసుకొని 55 అడుగుల ఎత్తైన త్రిశూలాన్ని సుమారు రూ.1.5 కోట్ల వ్యయంతో ఏర్పాటు నిర్మించనున్నామని దీంతో ఆధ్యాత్మిక-సాంస్కృతిక ఆకర్షణను మరింత పెంచినట్లవుతుందన్నారు. ఈ ప్రాజెక్టును ఆధునిక ఇంజినీరింగ్ డిజైన్‌తో రూపొందించబడి హిందూ పురాణాలకు సంబంధించిన ముఖ్యమైన కేంద్రంగా మార్చబోతున్నట్లు తెలిపారు. కొండపై కొత్త రోడ్డు-మర్జింగ్ పాయింట్లు, హిల్‌టాప్‌కు ప్రత్యామ్నాయ రహదారి అభివృద్ధి పార్కింగ్ సదుపాయాల విస్తరణ వైద్య సేవలు, అగ్నిమాపక వ్యవస్థ, పోలీసు పహారా, అత్యవసర ప్రతిస్పందనా చర్యలు, వారాంతాల్లో ట్రాఫిక్ నిర్వహణ, జనసమూహ నియంత్రణ విధానాలు, ఉచిత బస్సులు, బ్యాటరీతో నడిచే వాహనాల వినియోగం వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు. కొండపై బ్యాటరీ కార్ల వినియోగాన్ని ఒక ప్రామాణిక విధానంలో అమలు చేయాలని ఎంపీ శ్రీ భరత్ సూచించారు.

# అవరోధాలను అవకాశాలుగా మల్చటం సీఎం చంద్రబాబుకే సాధ్యం



విజయవాడ (చైతన్యరథం): అవరోధాల నుంచి అవకాశాలను వెతుక్కునే వారిలో చంద్రబాబునాయుడు ముందుంటారు. అలా అవకాశాలు సృష్టించి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించటం సీఎం చంద్రబాబుకే సాధ్యమని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్, ఎన్టీఆర్ జిల్లా టిడిపి అధ్యక్షురాలు గద్దె అనురాధ అన్నారు. ఏడాదిన్నర కాలంలో ఎన్డీయే కూటమి సాధించిన విజయాలపై ఎంపీ కేశినేని శివనాథ్, ఎన్టీఆర్ జిల్లా టిడిపి అధ్యక్షురాలు గద్దె అనురాధ, జిల్లా ప్రధాన కార్యదర్శి చెన్నుబోయిన చిట్టిబాబు మంగళవారం గురునానక్ కాలనీలోని విజయవాడ పార్లమెంట్ కార్యాలయం, ఎన్టీఆర్ భవన్ లో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ షిబ్లీ, రాష్ట్ర ఆర్గానిక్ ఉత్పత్తుల సర్టిఫికేషన్ అథారిటీ చైర్మన్ సావల దేవదత్, రాష్ట్ర బిల్డింగ్ అదర్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ అడ్వయిజరీ కమిటీ చైర్మన్ గొట్టుముక్కల. రఘు రామరాజు, రాష్ట్ర నాగవంశం వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ఎరుబోతు రమణారావు, రాష్ట్ర సామాజిక సంక్షేమ మండలి చైర్మన్ పోతుల బాల కోటయ్య పాల్గొన్నారు.

# ప్రజల అవసరాలే ప్రభుత్వ విధానాలకు పునాది



రాజమహేంద్రవరం (చైతన్యరథం): నగర పాలక సంస్థ కార్యాలయంలో రుడా చైర్మన్, తూర్పుగోదావరి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, రాజానగరం నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ బొడ్డు వెంకటరమణ చౌదరి ఆధ్వర్యంలో 7వ బోర్డు సమావేశం విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కీలక సమావేశంలో రాజమహేంద్రవరం నగర పాలక సంస్థ కమిషనర్, వివిధ శాఖల అధికారులు పాల్గొని నగర అభివృద్ధి, మౌలిక వసతుల బలోపేతం, ప్రజాసేవల వేగవంతంపై సమగ్రంగా చర్చించారు. ఈ సందర్భంగా బొడ్డు వెంకటరమణ చౌదరి మాట్లాడుతూ... "ప్రజల అవసరాలే ప్రభుత్వ విధానాలకు పునాది. రాజమహేంద్రవరం నగరాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడమే మా లక్ష్యం. అధికారులు ప్రజాప్రతినిధులతో సమన్వయంతో పనిచేస్తూ ప్రతి సమస్యకు తక్షణ పరిష్కారం అందించాలి" అని స్పష్టం చేశారు. నగర పరిశుభ్రత, రహదారుల అభివృద్ధి, తాగునీటి సరఫరా, డ్రైనేజీ వ్యవస్థ, వీధి దీపాల నిర్వహణ వంటి అంశాల్లో నాణ్యతతో కూడిన పనులు వేగంగా పూర్తి చేయాలని అధికారులకు కఠిన ఆదేశాలు జారీ చేశారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టేలా పారదర్శక పాలన, బాధ్యతాయుత పరిపాలన అందించాల్సిన అవసరం ఉందని పేర్కొంటూ, ఈ బోర్డు సమావేశం రాజమహేంద్రవరం నగర అభివృద్ధికి కొత్త ఊపునిస్తుందని బొడ్డు అన్నారు.

# పీపీపీ విధానంలో అదనంగా 100 వైద్య సీట్లు

◆ సూపర్ సిక్స్ పథకాల అమలులో ముందడుగు

◆ అన్న క్యాంటీన్ ద్వారా నాలుగు కోట్ల మందికి భోజనం : యార్లగడ్డ



గన్నవరం (చైతన్యరథం): రాష్ట్రవ్యాప్తంగా పీపీపీ విధానంలో నిర్మించనున్న 10 మెడికల్ కళాశాలల్లో పేద విద్యార్థులకు అదనంగా 100 సీట్లు లభిస్తాయని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు తెలిపారు. నూతన సంవత్సరం రాక సందర్భంగా గత 18 నెలల కాలంలో కూటమి ప్రభుత్వం సాధించిన విజయాలను మంగళవారం యార్లగడ్డ పత్రికా ప్రకటనలో విలేకరులకు తెలియ చేశారు. ఈ సందర్భంగా యార్లగడ్డ మాట్లాడుతూ... వైద్య కళాశాల నిర్మాణంలో రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న పీపీపీ విధానాన్ని కేంద్ర ప్రభుత్వం సైతం సమర్థించిందని, దేశరాజధాని ఢిల్లీలోనూ పీపీపీ పద్ధతిలో వైద్య కళాశాల నిర్మిస్తున్నట్లు చెప్పారు. పీపీపీ విధానంలో నిర్మించే వైద్య కళాశాలలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నియంత్రణ ఉంటుందని ఈ విషయంలో ఏ విధమైన అపోహలకు తావులేదని తెల్పి చెప్పారు. ఎన్నికల్లో సూపర్ సిక్స్ హామీలను ఇప్పటికే తమ ప్రభుత్వం నెరవేర్చిందని, మహిళలకు ఆర్థిక భరోసా కల్పించేందుకుగాను రాష్ట్ర వ్యాప్తంగా స్త్రీ శక్తి పథకం కింద 3.25కోట్ల ప్రయాణాల ద్వారా రూ.1,144కోట్లు లబ్ధి చేకూరిందన్నారు. దీపం పథకం ద్వారా ఏడాదికి మూడు ఉచిత సిలిండర్లు చొప్పున ఇప్పటివరకు దాదాపు రెండు కోట్ల సిలిండర్ల పంపిణీ చేశామని తద్వారా రూ.2,684కోట్లు మహిళలకు ఆదా అయ్యిందన్నారు. 67.27 లక్షల మంది విద్యార్థులకు తల్లికి వందనం పథకం ద్వారా రూ.10,090 కోట్లు మంజూరు చేసినట్లు వివరించారు. రైతుల సంక్షేమం కోసం అన్నదాత సుఖీభవ పథకం కింద 46 లక్షల మంది రైతులకు రూ.6,310 కోట్లు రైతులు ఖాతాలో జమ చేసినట్లు యార్లగడ్డ పేర్కొన్నారు. ఏడాది రికార్డు స్థాయిలో ధాన్యాన్ని సేకరించి 24 గంటల్లో రైతులు ఖాతాలో నగదును జమ చేసినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. మార్కెట్ ఇంటర్వెన్షన్ స్కీం ద్వారా పొగాకు, మామిడి, కోకో, ఉల్లి పంటలకు 1,100 కోట్లు సాయంగా అందించినట్లు చెప్పారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్ల ద్వారా వృద్ధులు, వికలాంగులు, వితంతువులకు ఏడాదికి రూ.33వేల కోట్లను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. మత్స్యకారులను ఆదుకునేందుకు మత్స్యకార భరోసా పథకం ద్వారా ఏడాదికి రూ.20 వేలు చొప్పున 1.25 లక్షల మందికి రూ.250 కోట్లు పంపిణీ చేసినట్లు ఎమ్మెల్యే యార్లగడ్డ తెలిపారు.

# రహదారి మరమ్మత్తులకు ఎమ్మెల్యే బోడే శ్రీకారం



పెనమలూరు (చైతన్యరథం): ప్రజలకు సౌకర్యార్థం వేల్పూరు ప్రధాన రహదారి మరమ్మతుల కొరకు 25 లక్షల రూపాయలతో శంకుస్థాపన చేశారు ఎమ్మెల్యే బోడే ప్రసాద్. పెనమలూరు నియోజకవర్గం కంకిపాడు మండలం వేల్పూరు గ్రామంలో ప్రధాన రహదారి అధ్వాన్నంగా ఉండి ప్రయాణానికి ఇబ్బందిగా మారడంతో ప్రజల విజ్ఞప్తి మేరకు 25 లక్షల రూపాయల నిధులు కేటాయించారు. మంగళవారం మండల గ్రామ నాయకులు, అధికారుల సమక్షంలో శంకుస్థాపన చేసి మరమ్మతు పనులు ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ల నాయకత్వంలో నూతన సంవత్సరంలో సంక్రాంతికి గ్రామాలకు వచ్చే ప్రజలకు ప్రయాణ అసౌకర్యం ఉండకూడదని, రహదారులు నూతనీకరణకు నిధులు కేటాయించారని, తద్వారా వేల్పూరు గ్రామంలో కూడా ప్రజలకు మెరుగైన ప్రయాణ సౌకర్యాలు ఉండేలా కృషి చేస్తున్నామని బోడే ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి నారా లోకేష్ సహకారంతో భక్తులకు ప్రసాదాల పంపిణీ



మంగళగిరి (చైతన్యరథం): ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని మంగళగిరి పట్టణంలోని శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానం వద్ద ఉత్తర ద్వార దర్శనానికి వచ్చిన భక్తులకు మంత్రి నారా లోకేష్ సహకారంతో టీడీపీ నాయకులు మంగళవారం ప్రసాదాలు పంపిణీ చేశారు. తెల్లవారుజామున నుంచే స్వామి దర్శనంకు వచ్చిన 10 వేల మందికి పైగా భక్తులకు ప్రసాదాలు అందజేశారు. మంత్రి నారా లోకేష్ సహకారంతో ప్రతి ఏటా భక్తులకు ప్రసాదాలు అందజేస్తున్నారు. అదే విధంగా ఈ ఏడాది కూడా ప్రసాదాలు పంపిణీ చేశారు.

# పేదలకు మంచి చేయడంలో ఎప్పుడూ టీడీపీ నెంబర్ వన్

◆31మంది లబ్ధిదారులకు రూ.17లక్షల సీఎంఆర్‌ఎఫ్.... చెక్కులను అందించిన ఎమ్మెల్యే వెనిగండ్ల రాము



గుడివాడ (చైతన్యరథం): పేదలకు మంచి చేయడంలో ఎప్పుడు టీడీపీనే నెంబర్ వన్‌గా ఉంటుందని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. ప్రజల కోసం నిరంతరం ఆలోచించే గొప్ప నాయకుడు సీఎం చంద్రబాబు అని ఆయన కొనియాడారు. గుడివాడ పట్టణం ఏలూరు రోడ్డులోని ప్రజావేదిక కార్యాలయంలో నియోజకవర్గ పరిధిలోని 31 మంది లబ్ధిదారులకు 17 లక్షల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను మంగళవారం ఉదయం ఎమ్మెల్యే రాము పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చెక్కులు అందుకున్న పలువురు లబ్ధిదారులు ఎమ్మెల్యే రాము మరియు కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే రాము మీడియాతో మాట్లాడుతూ.... వివిధ సమస్యలతో చికిత్సలు చేయించుకున్న వారిలో ఆర్థిక ఇబ్బందులు ఉన్నవారికి ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతో ఉపయోగపడుతుందన్నారు. గత పాలనలో సీఎంఆర్ఎఫ్ విధులు ఎక్కడికి పోయాయో ఎవరికీ తెలియదన్నారు. కూటమి ప్రభుత్వ 18 నెలల పాలనలో రికార్డు స్థాయిలో రూ.3.58 కోట్ల ముఖ్యమంత్రి సహాయ నిధి నగదు పంపిణీ చేసినట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వంలో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి లోకేష్ ప్రజల అవసరాలను గుర్తించి వారి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నారన్నారు. ప్రజల మంచి కోసం కష్టపడుతున్న సీఎం చంద్రబాబుకు ప్రతి ఒక్కరూ మద్దతుగా నిలవాలని ఎమ్మెల్యే రాము విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, జనసేన ఇన్‌ఛార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, మార్కెట్ యార్డ్ చైర్మన్ చాట్రగడ్డ రవికుమార్, మండల టీడీపీ అధ్యక్షుడు వాసే మురళి, టీడీపీ నాయకులు పంద్రాజు సాంబయ్య, చేకూరు జగన్మోహన్‌రావు, సర్పంచ్ రాధాకృష్ణ, పలు గ్రామాల పెద్దలు టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పేదల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట : వీరంకి గురుమూర్తి

◆అవనిగడ్డలో తెలుగుదేశం పార్టీ సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమ ఉత్తమ కార్యకర్తలకు ఘన సత్కారం



అవనిగడ్డ (చైతన్యరథం): పేదల అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వీరంకి గురుమూర్తి, అవనిగడ్డ నియోజకవర్గ పార్టీ పరిశీలకులు కనపర్తి శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం అవనిగడ్డ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఇటీవల జరిగిన సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ఉత్తమ కార్యకర్తలను ఘనంగా సత్కరించి వారికి ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా టీడీపీ అధ్యక్షుడు వీరంకి గురుమూర్తి మాట్లాడుతూ... గడిచిన 19 నెలల కాలంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా సంక్షేమాన్ని అభివృద్ధిని ఒకే ఘూటన మేళవించి ప్రజల మన్ననలు పొందుతూ పాలన సాగించారని అన్నారు గడిచిన ఐదేళ్ల వైసీపీ పాలనలో పరిశ్రమలు రాష్ట్రం నుంచి పారిపోయాయి అని ప్రజలు ధైర్యంగా మాట్లాడేందుకు కూడా స్వేచ్ఛ లేకుండా పోయిందని ఇలాంటి తరుణంలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆర్థిక పరిస్థితిని మెరుగు పరుస్తూనే విదేశీ పెట్టుబడులతో పరిశ్రమలు ఏర్పాటు చేయించి యువతకు ఉపాధి అవకాశాలు మెరుగు పరుస్తున్నారని మెగా డీఎస్సీ,పోలీస్ రిక్రూట్మెంట్లతో యువతకు భవిష్యత్తు పై భరోసా కల్పించారని అన్నారు రాష్ట్రం అభివృద్ధి పథంలో పయనిస్తుంటే ఓర్వలేని వైయస్ జగన్ రెడ్డి కులాల కుంపట్లను రాజేసి రాజకీయంగా లబ్ధి పొందాలని చూస్తున్నారని ఈ ప్రయత్నాలను కార్యకర్తలు ప్రజలలోకి తీసుకువెళ్లాలని పిలుపునిచ్చారు ఇటీవల జరిగిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన కార్యకర్తలకు ప్రశంసా పత్రాలు అందజేశారు, అంతేకాకుండా అవనిగడ్డ నియోజకవర్గంలో సుపరిపాలన కార్యక్రమం విజయవంతం అవడానికి అహర్నిశలు కృషి చేసిన నాయకులు బొబ్బా గోవర్ధన్ గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తెలుగుదేశం పార్టీ ఎప్పుడు కార్యకర్తలకు అండగా ఉంటుందని సమాజాన్ని దేవాలయంగా భావించే తెలుగు తమ్ముళ్ల త్యాగాలతో ఈ ప్రభుత్వం ఏర్పడిందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి లోకేష్ లు కార్యకర్తల సంక్షేమం కోసం కట్టుబడి ఉన్నారని అన్నారు సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన 53 మంది కార్యకర్తలను సన్మానించి ప్రశంస పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ముఖ్యనేతలు కొల్లూరి వెంకటేశ్వరరావు, బండే శ్రీనివాసరావు, నడకుదిటి జనార్ధన్‌రావు, బొలెం నాగమణి, లకనం నాగాంజనేయులు, రావి రత్నగిరి, కొల్లూరి ఇమ్మానియేలు, విశ్వనాథపల్లి పాపా, బండే కనకదుర్గ, మోర్ల జయలక్ష్మి, పైడిపాముల కృష్ణ కుమారి, మండలి రామమోహన రావు, రావి నాగేశ్వరరావు, మోర్ల ప్రసాద్, పర్చూరి దుర్గా ప్రసాద్, బండే రాఘవ, దాసినేని శ్రీనివాసరావు, ఘంటసాల రాజమోహనరావు, దిడ్ల జానకి రాంబాబు, పిల్లి మల్లికార్జున రావు, కొక్కిలిగడ్డ జాన్ విల్సన్, కోప్పనాతిసత్యనారాయణ, మాదివాడ రత్నారావు, మేడికొండ విజయ్, గుంటూరు వినయ్, బొర్రా అగ్గిరాముడు తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక సేవ అభినందనీయం : ఎమ్మెల్యే నసీర్



గుంటూరు (చైతన్యరథం): సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టడం గొప్ప విషయమని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనార్టీస్ కమిటీ చైర్మన్ నసీర్ అన్నారు. గుంటూరు నగరంలోని దాక్షిణ్య పాఠశాల 30వ వార్షికోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే నసీర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ డాక్టర్ టీవీ రావు ఎంతో సంకల్పంతో ఏర్పాటు చేసిన దాక్షిణ్య పాఠశాల ఎందరో నిర్భాగ్యులకు అండగా నిలుస్తోందని చెప్పారు. ఈ పాఠశాల ద్వారా బధిర, ఇతర పిల్లలకు విద్యా అవకాశాలు అందిస్తూ ప్రయోజకులను చేస్తున్నారని తెలిపారు. దీంతోపాటు సామాజిక సేవా కార్యక్రమాలపై అవగాహన కల్పించడం అభినందనీయం అన్నారు. సమాజంలో అన్ని వర్గాల నిరుపేదల విద్యార్థులకు ఆశ్రయం కల్పిస్తూ వారి జీవనోన్నతికి కృషి చేస్తున్నారని తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడానికి ఎంతో మంచి మనసు ఉండాలని, ఈ విషయంలో పాఠశాల యాజమాన్యం చేస్తోన్న సేవలు ప్రతి ఒక్కరికి ఆదర్శమని చెప్పారు. ఈ పాఠశాల విద్యార్థులు ఆలపించిన గేయాలు తనను ఎంతనో మంత్రముగ్ధుల్ని చేశాయని వారి ప్రతిభ పాటవాలను ఎమ్మెల్యే నసీర్ మెచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు పాల్గొన్నారు.

# పేదల అభ్యున్నతే కూటమి ప్రభుత్వ లక్ష్యం :మంత్రి నారాయణ

●ఐదవ డివిజన్లోని వైకుంఠపురంలో పర్యటించిన మంత్రి

●స్థానిక గిరిజల సమస్యలు తెలుసుకొని పరిష్కరిస్తామంటూ హామీ

●ఇచ్చిన మాట ప్రకారం వారంలోపే తమ ప్రాంతానికి వచ్చిన మంత్రికి కృతజ్ఞతలు తెలిపిన స్థానికులు



నెల్లూరు (చైతన్యరథం): పేదల అభ్యున్నతి కూటమి ప్రభుత్వ ముఖ్య లక్ష్యమని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రివర్యులు డాక్టర్ పొంగూరు నారాయణ తెలిపారు.. నగరంలోని ఐదో డివిజన్లో వైకుంఠపురంలో పర్యటించారు.. గత వారం క్రితం ఆ ప్రాంతవాసుల ముంపు సమస్యను తన దృష్టికి తీసుకుని వచ్చారని.. ఇచ్చిన మాట ప్రకారం అధికారులతో కలిసి వైకుంఠపురంలో ఏరియాలో పర్యటించినట్లు చెప్పారు.. ఇంటింటికి వెళ్లి గిరిజనుల సమస్యలను తెలుసుకుని వారి సమస్యల పరిష్కారం కోసం అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.. ఇబ్బందులు చెప్పిన వారంలోపే తమ ప్రాంతాన్ని పరిశీలించిన మంత్రికి స్థానిక ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు... ఈ సందర్భంగా మంత్రి నారాయణ మీడియాతో మాట్లాడారు. గత వారంలో వచ్చిన మాట ప్రకారం ఈరోజు వైకుంఠపురానికి రావడం జరిగిందని.. ప్రతి గడపకు వెళ్ళినప్పుడు వారి యొక్క సమస్యను తెలియజేశారని తెలిపారు. అధికారులకు సమక్షంలోనే సమస్యను పరిష్కరిస్తామని మంత్రి చెప్పారు. వర్షాల్లో ముంపుకు గురయ్యే 22 ఇళ్ళను గుర్తించామని.. వాళ్ళ సమస్యను త్వరలోనే పరిష్కరిస్తామన్నారు.. స్లమ్ ఏరియాల అభివృద్ధిపై సీఎం చంద్రబాబునాయుడు ప్రత్యేక ద్రుష్టి పెట్టారన్నారు. వైజాగ్ లక్ష్మీపురం స్లమ్ ప్రాంతంలో 170 కుటుంబాల కోసం పీపీపీలో 20 అంతస్థుల భవనం నిర్మిస్తున్నామన్నారు. పేదల అభ్యున్నతే మా ప్రభుత్వ లక్ష్యమని మంత్రి నారాయణ తెలియజేశారు..ఈ కార్యక్రమంలో కమిషనర్ నందన్, ఇన్‌ఛార్జ్ మేయర్ రూప్ కుమార్ యాదవ్, మాజీ మున్సిపల్ ఛైర్పర్సన్ అనురాధ, మాజీ జెడ్పిటీసీ విజేతా రెడ్డి, నగరపార్టీ అధ్యక్షుడు మామిడాల మధు డివిజన్ ప్రెసిడెంట్ గంగాధర్, కోదండరామాలయ చైర్మెన్ సిరి శ్రీనివాస్, కార్పొరేషన్, రెవెన్యూ, ఎలెక్ట్రికల్ డిపార్ట్మెంట్ అధికారులు పాల్గొన్నారు.

# వెంకటగిరిలో సీఎం చిత్రపటానికి ఎమ్మెల్యే కురుగొండ్ల పాలాభిషేకం

వెంకటగిరి (చైతన్యరథం): వెంకటగిరి నియోజకవర్గంలోని కలువాయి, రాపూరు, సైదాపురం మండలాలను నెల్లూరు జిల్లాలో కలపడం ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ గారి చొరవతోనే సాధ్యమైందని ఆయా ప్రాంతాల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ శుభ పరిణామాన్ని మంగళవారం ఎమ్మెల్యేకు తెలియజేస్తూ కృతజ్ఞతలు తెలిపారు. రాపూరులో మంగళవారం కూటమి నాయకులు, జేఏసీ సభ్యులు ఎమ్మెల్యేతో సీఎం చంద్రబాబునాయుడుకి, విద్యాశాఖ మంత్రి లోకేష్ బాబుకి, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కి పాలాభిషేకం చేసి అందరూతో కలిసి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ మాట్లాడుతూ.. ప్రజల అభీష్టం మేరకే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మండలాల పునర్విభజన చేశారని తెలిపారు. ప్రజాభిప్రాయానికి కట్టుబడి నిర్ణయం తీసుకున్న ముఖ్యమంత్రికి తాను కూడా డిసెంబర్ 22 తేది లేఖ రాయడం జరిగిందన్నారు. కలువాయి, సైదాపురం మండలాల టీడీపీ నేతలు కేక్ కట్ చేసి ఆనందోత్సాహాలు వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి



పవన్ కళ్యాణ్, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్, వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణకి తామంతా రుణపడి ఉంటామని నాయకులు పేర్కొన్నారు.

# కార్యకర్తలే నా కుటుంబం... వారి కష్టంతోనే ఈ స్థాయికి వచ్చా



● సమస్య వస్తే చిన్న మెసేజ్ చేయండి - వెంటనే స్పందిస్తా

● కార్యకర్తలకు పిలుపునిచ్చిన ఎమ్మెల్యే నాగేశ్వరరావు

కందుకూరు (చైతన్యరథం): కార్యకర్తల కష్టంతోనే తాను ఎమ్మెల్యే స్థాయికి ఎదిగానని, ఆ విషయాన్ని తాను ఎప్పటికీ మరిచిపోనని కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు. కష్ట కాలంలో తనకు అండగా నిలిచిన ప్రతి ఒక్కరినీ గుర్తుపెట్టుకుని వారికి అండగా నిలుస్తానని స్పష్టం చేశారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం ద్వారా పార్టీకి సేవలందించిన నియోజకవర్గంలోని 80 మంది ఉత్తమ కార్యకర్తలకు మంగళవారం ఆయన ప్రశంస పత్రాలను ఎమ్మెల్యే స్వయంగా అందజేశారు. వారందరినీ పేరుపేరునా అభినందించారు. టీడీపీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే నాగేశ్వరరావు మాట్లాడుతూ... గత ఎన్నికలకు ముందు జరిగిన అనేక సంఘటనలను గుర్తు చేసుకున్నారు. తాను ఇంచార్జ్ గా వచ్చిన తర్వాత అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నానని, తనను ప్రతిష్ట పాలు చేసేందుకు ప్రయత్నాలు జరిగాయని అన్నారు. ఆ సందర్భంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు తనకు అండగా నిలిచారని తెలిపారు. ప్రజలు కూడా తనపై విశ్వాసంతో, కందుకూరు చరిత్రలో ఎవరికీ ఇవ్వనంత మెజారిటీ ఇచ్చారని ఎమ్మెల్యే నాగేశ్వరరావు అన్నారు. వారి నమ్మకాన్ని నిలబెట్టుకోవడమే తనకు ముఖ్యమన్నారు. కార్యకర్తలు కేవలం కార్యకర్తలు గానే మిగిలిపోకుండా, నాయకత్వ లక్షణాలతో ముందుకు సాగితే, పదవులు వాటి అంతట అవే వెతుక్కుంటూ వస్తాయని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు సూచించారు. ఉత్తమ కార్యకర్తలుగా ప్రశంసా పత్రాలు అందుకున్న వారంతా గత ఎన్నికల్లో, తర్వాత సోషల్ మీడియా ద్వారా పార్టీకి మంచి సేవలు అందించారని అన్నారు. ఏదైనా సమస్య వచ్చినప్పుడు చిన్న మెసేజ్ చేసినా వెంటనే స్పందిస్తానని ఎమ్మెల్యే నాగేశ్వరరావు కార్యకర్తలకు భరోసా ఇచ్చారు.

**రూ.5.5 కోట్లతో నియోజకవర్గ అభివృద్ధి**

కందుకూరు నియోజవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలు పెద్ద ఎత్తున చేపట్టామని, ప్రధానంగా కందుకూరు పట్టణంలో సుమారు ఐదున్నర కోట్ల రూపాయలతో డివైడర్లు, సెంట్రల్ లైటింగ్ పనులు వేగంగా జరుగుతున్నాయని చెప్పారు. మున్సిపాలిటీ అభివృద్ధికి పురపాలక శాఖ మంత్రి నారాయణ అందిస్తున్న సహకారం మరువలేనిదని ఎమ్మెల్యే అన్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సహకారంతో నియోజకవర్గంలో సి.సి రోడ్ల నిర్మాణానికి 11 కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నట్లు చెప్పారు. త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ సత్తా చూపాలని ఎమ్మెల్యే నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. అన్ని పంచాయతీలు, ఎంపీటీసీలు, జడ్పిటిసిలు, ఎంపీపీ స్థానాలను అధికార ప్రభుత్వం కైవసం చేసుకునేలా కష్టపడాలని సూచించారు.

# సైదాపురంలో సీఎం చిత్రపటానికి పాలాభిషేకం



వెంకటగిరి (చైతన్యరథం): సైదాపురం మండలాన్ని నెల్లూరు జిల్లాలో కొనసాగినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి అలాగే మన వెంకటగిరి శాసన సభ్యులు కురుగొండ్ల రామకృష్ణ చిత్రపటానికి స్థానిక సొసైటీ కార్యాలయం నందు తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు కొండూరు సుబ్రహ్మణ్యం రాజు ఆధ్వర్యంలో టీడీపీ శ్రేణులతో కలసి పాలాభిషేకం చేసిన అనంతరం కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో అమ్మినేని సుబ్రహ్మణ్యం నాయుడు, ఏఎంసీ డైరెక్టర్ కెవి రాఘవరెడ్డి, ఏఎంసీ చైర్మన్ ఆవుల చిట్టిబాబు, వరిగొండ సురేంద్ర, రాజశేఖర్ రాజు, కోటయ్య నాయుడు, విజయ్ రెడ్డి, రమేష్ బాబు చందు, గోవర్ధన్, సరుపురు సాయి, భాస్కరనాయుడు, అమ్మినేని రమేష్ నాయుడు మరియు ఇతరులు పాల్గొన్నారు.

# కలువాయి మండలాన్ని నెల్లూరు జిల్లాలో కొనసాగించడం హర్షణీయం



నెల్లూరు (చైతన్యరథం): కలువాయి మండలాన్ని నెల్లూరు జిల్లాలో కొనసాగించినందుకు గాను నేడు జేఏసీ సభ్యులు, మండల ఎన్డీయే కూటమి నాయకుల ఆధ్వర్యంలో గ్రామ దేవత కలువాయమ్మ తల్లికి 101 టెంకాయ ముక్కు చెల్లించుకున్నారు. అనంతరం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, వెంకటగిరి శాసనసభ్యులు కురుగొండ్ల రామకృష్ణ చిత్రపటాలకు స్థానిక బస్టాండ్ సెంటర్ నందు పాలాభిషేకం చేసి, కేక్ కట్ చేసి, బాణసంచా పేల్చి తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఎన్డీఏ కూటమి నాయకులు, జేఏసీ సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.

# ప్రశంస పత్రాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే బి.ఎన్.విజయ్



సంతనూతలపాడు (చైతన్యరథం): రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు సంతనూతలపాడు నియోజకవర్గంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్లస్టర్, యూనిట్, బూత్‌లకు టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి మంత్రి నారా లోకేష్ పంపించిన ప్రశంస పత్రాలను ఒంగోలులో మంగమూరు రోడ్డు మర్రిచెట్టు వద్ద ఎమ్మెల్యే కార్యాలయంలో బి.ఎన్. విజయ్‌కుమార్ కార్యకర్తలకు అందచేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పొగాకు సమాఖ్య చైర్మన్ మండవ జయంత్‌బాబు, ఏఎంసీ చైర్మన్ మన్నం ప్రసాద్, పార్లమెంట్ ఉపాధ్యక్షులు గొల్లపూడి సుబ్బారావు, మండల పార్టీ అధ్యక్షులు గొట్టిపాటి రాఘవరావు, ఉప్పుగుండూరి నాగేశ్వరరావు, తెళ్ళ మనోజ్ కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ అబ్బురి శ్రీనివాసరావు, మండల సెక్రటరీలు ఇస్త్రార్ల ఏడుకొండలు, మందపల్లి శ్రీనివాసరావు, నియోజకవర్గ రైతు అధ్యక్షులు ఇంటూరి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# హెల్మెట్ లేకపోతే... నో పెట్రోల్



కర్నూలు (చైతన్యరథం): నగరంలో పోలీసులు కొత్త నిబంధన పెట్టారు. గత కొన్ని రోజులుగా ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆధ్వర్యంలో ట్రాఫిక్ పోలీసులు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈక్రమంలో నేటినుంచి హెల్మెట్ లేకుంటే పెట్రోలు పోయరాదని పెట్రోల్ బంకు యజమానులకు పోలీసులు తెలియజేశారు. దీంతో హెల్మెట్ లేని ద్విచక్ర వాహనదారులకు పెట్రోల్ వేయడం లేదు. పోలీసులు పెట్రోల్ బంకు వద్ద ఉండి వినియోగదారుకు అవగాహన కల్పించాలని పెట్రోల్ బంకు సిబ్బంది కోరుతున్నారు.

**తెలుగుదేశం పార్టీ - ప్రజల కోసం ప్రగతి కోసం**

# బావిలో పడి విద్యార్థి చరణ్ మృతి

**●విద్యార్థి భౌతికాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి**



కొత్తచెరువు (చైతన్యరథం): కొత్త చెరువు మండలం మీర్జాపురానికి చెందిన ఎస్టీ వర్గానికి చెందిన హనుమంతు కుమారుడు తలమర్ల ప్రభుత్వ పాఠశాలలో 10 వతరగతి చదివే విద్యార్థి చరణ్ (15) సమీపంలోని బహిర్భూమికి వెళ్లి అక్కడే ఉన్న బావిలో పడి మృతి చెందారు. ఈ మరణ వార్త తెలుసుకున్న పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి బావిలో పడిన విద్యార్థి చరణ్ మృతదేహాన్ని తక్షణం వెలికి తీయాలని స్థానిక పోలీసులకు, ప్రభుత్వ అధికారులకు సూచించారు. బావిలో పడిన విద్యార్థి మృతదేహాన్ని తీయడానికి పోలీసులు మోటార్ల సహాయంతో చరణ్ మృతదేహాన్ని బయటకి తీశారు. విద్యార్థి చరణ్ అంత్యక్రియలకు మంగళవారం పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి హాజరయ్యారు. చరణ్ భౌతికాయానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. చదువుకునే విద్యార్థి చరణ్ మృతి అత్యంత బాధాకరమని ఎమ్మెల్యే తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. తీవ్ర విషాదానికి గురై కన్నీటిపర్యంతమైన తల్లిదండ్రులు హనుమంతు సాయమ్మను ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ఓదార్చారు. బాధిత కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. 10వ తరగతి చదివే విద్యార్థి చరణ్ ప్రమాదవశాత్తు బావిలో పడి మృతి చెందడం తనను తీవ్రంగా కలిచివేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వపరంగా ఆ కుటుంబానికి అండగా ఉండి ఆర్థిక సహాయం అందించేందుకు కృషి చేస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు కొత్తచెరువు మండల టీడీపీ కన్వీనర్ వడ్డెర్ల కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ ఒలిపి శ్రీనివాసులు, రామకృష్ణ, తలమర్ల సింగిల్ విండో అధ్యక్షులు గోపాల్ రెడ్డి, టీడీపీ సీన నాయకులు సాలెక్క శ్రీనివాసులు, మాజీ సర్పంచ్ రమేష్ రెడ్డి, సూరి, కూటమి పార్టీల ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఆదోనిలో ప్రశంసా పత్రాలు పంపిణీ



ఆదోని (చైతన్యరథం): పార్టీ కోసం విశిష్ట సేవలు అందించిన వారికి ప్రశంసా పత్రాలు అందించడం ఆనందంగా ఉందని, పార్టీలో కష్టపడి పనిచేసే వారికి ఎప్పటికైనా గుర్తింపు ఉంటుందని టీడీపీ నాయకులు వ్యాఖ్యానించారు. మంగళవారం ఆదోనిలోని టీడీపీ కార్యాలయంలో పార్టీ కార్యకర్తలకు ఘనంగా ప్రశంసా పత్రాల పంపిణీ చేశారు. సుపరిపాలన తొలిఅడుగు కార్యక్రమంలో విశేష సేవలు అందించిన కార్యకర్తలను గుర్తిస్తూ ఈ అవార్డులు అందజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ జిల్లా అధ్యక్షురాలు గుడిసె కృష్ణమ్మ, టీడీపీ రాష్ట్ర నాయకులు ఉమాపతినాయుడు చేతుల మీదుగా 47 మంది కార్యకర్తలకు ప్రశంసా పత్రాలు పంపిణీ చేశారు. పార్టీ బలోపేతానికి అంకితభావంతో పనిచేసిన కార్యకర్తలను ప్రోత్సహించడమే ఈ కార్యక్రమం లక్ష్యమని నేతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అన్నమయ్య జిల్లాగా మదనపల్లిని ప్రకటించడం హర్షణీయం

**●ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపిన నల్లారి కిషోర్ కుమార్‌రెడ్డి**




మదనపల్లి (చైతన్యరథం): జిల్లాగా ప్రకటిండం హర్షణీయమని, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఐటీ, విద్యశాఖ మంత్రి నారా లోకేష్‌కు పీలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. అన్నమయ్య జిల్లా పీలేరు పట్టణంలోని సిఎన్ఆర్ కళాశాలలో యువతీ యువకులకు జాబ్ మేళా కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా ప్రయోజనాల కొరకు మదనపల్లి ను అన్నమయ్య జిల్లా ఏర్పాటుతో ప్రజలకు మెరుగైన పాలన అభివృద్ధి సౌకర్యాలు అందుతాయని ముఖ్యంగా రవాణా విద్య వైద్యం ఉపాధి అవకాశాలు మెరుగు పడతాయని స్థానిక వ్యాపారులకు ఊతం లభిస్తుందని, అలాగే పరిశ్రమలు, ప్రోత్సాహం లభించడమే కాకుండా ప్రజల జీవన ప్రమాణాలను పెంచుతుందని ఆయన పేర్కొన్నారు. దాంతో పాటు ప్రభుత్వ కార్యాలయాలు ఏర్పడడం వలన పరిపాలన సులభతరం, సంక్షేమ పథకాలు వేగంగా అందడం, మౌలిక సదుపాయాలు రోడ్లు విద్యుత్ నీటి సరఫరా పారిశుధ్యం వంటివి అభివృద్ధి చెందుతాయని ఆయన తెలిపారు. అంతేకాకుండా కడప జిల్లా గండికోట నుండి 2 వేల కోట్లతో జలజీవన మిషన్ కింద సాగు నీరు,త్రాగునీరు అందిస్తామని అన్నారు.

# కక్ష సాధింపు చర్యలను టీడీపీ ఎప్పుడూ సమర్థించదు

**● మేం అక్రమ కేసులు ప్రోత్సహిస్తే వైసీపీ నాయకులు బయట ఉండలేరు : ఎమ్మెల్యే దగ్గుపాటి**



అనంతపురం (చైతన్యరథం): తాము కక్ష సాధింపు చర్యలను ఎప్పుడూ సమర్థించదని, తాము కక్ష సాధింపులకు దిగితే వైసీపీ నాయకులు బయట ఉండలేరని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ వ్యాఖ్యానించారు. వైసీపీ నాయకులు తప్పుడు ప్రకటనలు మానుకోకపోతే తగిన చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. మంగళవారం అనంతపురం అర్బన్ పార్టీ కార్యాలయంలో ఉత్తమ కార్యకర్తలకు ప్రశంసా పత్రాలు అందజేశారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ప్రతిభ కనబరిచిన వారికి పురస్కారాలతో సత్కరించారు. ప్రతిభ కనబరిచిన 126మంది నాయకులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ... అనంతపురం అర్బన్ నియోజకవర్గాన్ని పార్లమెంటులోని అగ్రస్థానంలో నిలిపారు. సూపర్ సిక్స్-సూపర్ హిట్ కార్యక్రమాన్ని కూడా విజయవంతం చేశారు. పార్టీలో కష్టపడ్డ ప్రతి ఒక్కరికి తగిన ప్రాధాన్యం ఉంటుంది. వచ్చే ఎన్నికల్లో 50 డివిజన్లో 4 పంచాయతీల్లో విజయం సాధిస్తాం. వైసీపీ నాయకులు నామినేషన్ వేసేందుకు కూడా అర్హత లేదు అనే విధంగా ప్రచార కార్యక్రమాలు ఉండాలి. గుల్జార్ పేట అంశంపై ఎమ్మెల్యే దగ్గుపాటి తీవ్రంగా స్పందించారు. టీడీపీ జెండా దిమ్మె తొలగించడానికి కార్పొరేటర్ కుమారుడు ఎవరు? అసలు ఆయనకు అక్కడ ఏం పని ఉంది? సోషల్ మీడియాలో రప్పా రప్పా అంటూ వీడియోలు పెడుతారా? పోలీసులు కార్పొరేటర్ కుమారున్ని అరెస్టు చేస్తే స్టేషన్ ముందు ధర్నా చేస్తారా? మేము ప్రజాస్వామ్యంగా ఉన్నాం కాబట్టి మీరు స్టేషన్ల వద్ద ధర్నా చేయగలిగారు? అసలు వారు కార్పొరేటర్లా లేక రౌడీలా..? మేము అక్రమ కేసులు పెట్టి ఉంటే మీరందరూ జైల్లో ఉండేవారని హెచ్చరించారు.

# సంక్షేమం, అభివృద్ధిలో కూటమి ప్రభుత్వ సరికొత్త రికార్డులు

**● ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా, వివాదాలకు తావు లేకుండా ప్రభుత్వం నడుస్తుంది : ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్**



నెల్లూరు (చైతన్యరథం): గడచిన కాలంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం సాధించిన విజయాలు చారిత్రాత్మకమని ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్ కొనియాడారు. సంక్షేమం, అభివృద్ధిని జోడెద్దులుగా నడిపిస్తూ కూటమి ప్రభుత్వం సరికొత్త రికార్డులు సృష్టించిందని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపిస్తున్నారని అబ్దుల్ అన్నారు. 2025 నాటికి కూటమి ప్రభుత్వం సాధించిన విజయాలను వివరిస్తూ ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. తల్లికి వందనం' కింద 67.27 లక్షల మంది విద్యార్థులకు రూ.10,090 కోట్లు అందజేశామని, 'దీపం-2' ద్వారా దాదాపు 2 కోట్ల ఉచిత సిలిండర్లను పంపిణీ చేశామని తెలిపారు.'స్త్రీ శక్తి' పథకంలో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించి, ఇప్పటివరకు 3.25 కోట్ల ప్రయాణాలకు గానూ రూ.1,144 కోట్లు వ్యయం చేశామని వివరించారు. మహిళలకు లక్ష కుట్టు మిషన్ల పంపిణీ కూడా చేపట్టామన్నారు. 'అన్నదాత సుఖీభవ' కింద 46 లక్షల మంది రైతులకు రూ.6,310 కోట్లు జమ చేశామని, అలాగే ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల కోసం ఏడాదికి రూ.33,000 కోట్లు పంపిణీ చేస్తున్నామని పేర్కొన్నారు. మెగా డీఎస్సీ ద్వారా 15,941 టీచర్ పోస్టులు, మరియు 5,757 కానిస్టేబుల్ పోస్టుల భర్తీ ప్రక్రియ పూర్తి చేశామన్నారు. సీఐఐ సమ్మిట్ ద్వారా రూ.13.25 లక్షల కోట్ల పెట్టుబడులు, 16.13 లక్షల ఉద్యోగాల సృష్టికి బాటలు వేశామని తెలిపారు. 'పల్లె పండుగ' ద్వారా గ్రామాల్లో 4,000 కి.మీ. రోడ్ల నిర్మాణం చేపట్టామని, 'అమరజీవి జలధార' పథకం ద్వారా ప్రతి ఇంటికి మంచినీటి కుళాయి కనెక్షన్ కోసం రూ.3,050 కోట్లతో ప్రణాళిక సిద్ధం చేశామని వివరించారు. రాష్ట్రం 11.28 శాతం డబుల్ డిజిట్ వృద్ధితో దూసుకుపోతోందని, కొత్తగా 23 పాలసీలను తీసుకువచ్చామని పేర్కొన్నారు. విశాఖ ఐటీ హబ్, గూగుల్, రిలయన్స్ మరియు టీసీఎస్ వంటి సంస్థల రాకతో రాష్ట్ర రూపురేఖలు మారుతున్నాయన్నారు. మైనారిటీ సంక్షేమానికి ఈ ఏడాది రూ.3,670 కోట్లు వ్యయం చేశామని, పాస్టర్లు, ఇమామ్లు మరియు మౌజన్లకు గౌరవ వేతనాలను క్రమం తప్పకుండా అందిస్తున్నామని తెలిపారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా, వివాదాలకు తావివ్వకుండా ఎస్సీ వర్గీకరణ చేయడం, స్వర్ణకారులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయడం ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమని స్పష్టం చేశారు. అలాగే పాలన సౌలభ్యం కోసం జిల్లాల సంఖ్యను 26 నుంచి 28 కి పెంచేందుకు ప్రజామోదం లభించిందని తెలిపారు.

# ధర్మవరం కార్యకర్తలకు ప్రతిభ ప్రశంసా పత్రాలు అందజేత



ధర్మవరం (చైతన్యరథం): రాష్ట్ర తెలుగుదేశంపార్టీ ఆదేశించిన టాస్కను పూర్తి చేయడంలో ధర్మవరం నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ నాయకులు కార్యకర్తలు రికార్డ్ సృష్టించారు. ఈ సందర్భంగా పార్టీ కోసం విశేషంగా కృషిచేసిన కార్యకర్తలను గుర్తించిన అధిష్టానం ధర్మవరం నియోజకవర్గ వ్యాప్తంగా 135 మంది యూనిట్ ఇన్చార్జులు, బూత్ కన్వీనర్ల కు చంద్రబాబు, నారా లోకేష్ ఫోటోలతో ఉన్న ప్రశంసా పత్రాల మెమొంటోలను టీడీపీ నాయకులు ధర్మవరం పట్టణ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో అందజేశారు ఈ సందర్భంగా టీడీపీ నాయకులు మాట్లాడుతూ... రాష్ట్రంలోనే ధర్మవరం నియోజకవర్గానికి ప్రత్యేకమైన గుర్తింపు ఉందని టీడీపీకి కంచుకోట ప్రాంతాలైన కొన్ని నియోజకవర్గాలలో ధర్మవరం ఒకటని, ధర్మవరం నియోజకవర్గ వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ నాయకులకు కార్యకర్తలకు ఎప్పటికీ కొదవ ఉండదని టీడీపీ నాయకులు తెలియజేశారు. ఈ సందర్భంగా పార్టీ ఆదేశించిన కార్యక్రమాలు అన్నింటిని నిర్దేశిత సమయంలో పార్టీ ఇచ్చిన టాస్కులను పూర్తిస్థాయిలో పార్టీ యాప్‌లో అప్లోడ్ చేసిన యూనిట్ ఇన్చార్జిలకు బూత్ కన్వీనర్లకు రాష్ట్ర పార్టీ గుర్తించి ప్రశంసా పత్రాలను పంపిందని వాటిని ఈరోజు కష్టపడిన కార్యకర్తలకు అందజేయడం జరిగిందని టీడీపీ నాయకులు తెలియజేశారు.(ఉత్తమ కార్యకర్త)అవార్డులు అందుకున్న టీడీపీ నాయకులు, కార్యకర్తలు మాట్లాడుతూ ఉత్తమ ప్రతిభా ప్రశంసా పత్రం రావడం ఆనందదాయకంగా ఉందని కష్టపడ్డ కార్యకర్తలను టీడీపీ నాయకత్వం గుర్తించడం సంతోషంగా ఉందని ఈ సందర్భంగా అవార్డు అందుకున్న నాయకులు,కార్యకర్తలు అన్నారు. నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో, యువ నాయకుడు నారా లోకేష్ ప్రోద్బలంతో గతంలో ఎన్నడూ లేనివిధంగా ధర్మవరం నియోజకవర్గ వ్యాప్తంగా 72 వేల సభ్యత్వాలు నమోదుచేసి రికార్డు సృష్టించామని పరిటాల శ్రీరామ్ నాయకత్వంలో ధర్మవరం నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీని మరెంత బలోపేతం చేసి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ జెండాను నియోజకవర్గ వ్యాప్తంగా రెపరెపలాడిస్తామని ఈ సందర్భంగా(ఉత్తమ కార్యకర్త)అవార్డులు అందుకున్న టీడీపీ నాయకులు, కార్యకర్తలు తెలియజేశారు.



## శాంతికి విఘాతం కలిగించే చర్యలొద్దు

### పుతిన్ నివాసంపై దాడిని ఖండించిన మోదీ

న్యూఢిల్లీ: రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ నివాసంపై ఉక్రెయిన్ దీర్ఘశ్రేణి డ్రోన్లతో దాడికి ప్రయత్నించడంపై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఆందోళన వ్యక్తం చేశారు. శాంతికి దౌత్యం ఒక్కటే సరైన మార్గమని పేర్కొన్నారు. తాజా పరిణామాలపై తాము తీవ్ర ఆందోళన చెందుతున్నామని, ఇలాంటి చర్యల వల్ల మరింత ఉద్రిక్తతలు పెరుగుతాయని అన్నారు. శాంతి ప్రయత్నాలపైనే ఇరువర్గాలు దృష్టిసారించాలని సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో మోదీ కోరారు. రష్యాలోని నోవ్‌గరొడ్ ప్రాంతంలోని పుతిన్ నివాసంపై ఆదివారం రాత్రి, సోమవారం ఉదయం డ్రోన్లతో దాడికి ఉక్రెయిన్ ప్రయత్నించిందని, 91 దీర్ఘశ్రేణి డ్రోన్లను ఆ దేశం ప్రయోగించిందని రష్యా విదేశాంగ మంత్రి లవ్రోవ్ ధ్రువీకరించారు. అయితే వీటిని నిర్వీర్యం చేశామమని, ఇలాంటి చర్యల వల్ల రష్యా సంప్రదింపుల ప్రక్రియపై తీవ్ర ప్రభావం ఉంటుందని హెచ్చరించారు. ఉక్రెయిన్‌పై సరైన సమయంలో దాడిచేసే హక్కు తమకుందని స్పష్టం చేశారు. రష్యా–ఉక్రెయిన్ మధ్య శాంతి ఒప్పందానికి సంప్రదింపులు సాగిస్తు న్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సైతం పుతిన్ నివాసంపై ఉక్రెయిన్ డ్రోన్ దాడి యత్నాన్ని తీవ్రంగా ఖండించారు. తాను చాలా ఆగ్రహంతో ఉన్నట్టు చెప్పారు. పుతిన్ స్వయంగా తనకు ఫోన్ చేసి దాడి సమాచారం తెలియజేశారని అన్నారు. చైనా సైతం ఈ పరిణామంపై స్పందించింది. యుద్ధభూమిలో అగ్నికి ఆజ్యం పోయరాదని, ఎలాంటి ఉద్రిక్తతలకు తావులేకుండా ఇరుపార్టీలు కట్టుబడి ఉండాలని కోరింది. కాగా, దాడి సమయంలో పుతిన్ తన నివాసంలో ఉన్నారా లేరా అనేది వెంటనే తెలియలేదు. అయితే పుతిన్ నివాసంపై దాడుల ఆరోపణ పూర్తిగా కట్టుకథ అని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ ఖండించారు. యుద్ధాన్ని ముగించడం రష్యాకు ఇష్టం లేదని ఆరోపించారు.

## ఖలీదా జియా మృతికి మోదీ సంతాపం

బంగ్లాదేశ్ మాజీ ప్రధానమంత్రి, బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ అధినేత్రి బేగం ఖలీదా జియా (80) కన్నుమూశారు. గత కొంత కాలంగా ఆమె అనారోగ్యంతో బాధపడుతున్నారు. మంగళవారం తెల్లవారుజామున ఢాకాలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రి లో తుదిశ్వాస విడిచారు. ఆమె మృతిపై ప్రధాని నరేంద్ర మోదీ సంతాపం వ్యక్తం చేశారు. భారతదేశం – బంగ్లాదేశ్ సంబంధాలను బలోపేతం చేయడంతో ఆమె పాత్రను ప్రశంసించారు. 'ఢాకాలో మాజీ ప్రధానమంత్రి, బీఎన్‌పీ చైర్ పర్సన్ ఖలీదా జియా మరణించిన వార్త విని ఎంతో బాధపడ్డాను. ఆమె కుటుంబానికి, బంగ్లాదేశ్ ప్రజలందరికీ మా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నా. ఈ విషాదాన్ని తట్టుకునే ధైర్యం ఆమె కుటుంబానికి ఇవ్వాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నా. బంగ్లాదేశ్ తొలి మహిళా ప్రధానిగా, ఆ దేశ అభివృద్ధికి భారత్– బంగ్లా సంబంధాలకు ఆమె చేసిన కృషి ఎప్పటికీ గుర్తుండి పోతుంది. 2015 లో ఢాకాలో ఆమెతో ఒక సమావేశంలో పాల్గొన్నా. ఆమె గొప్ప దార్శనికురాలు, ఎప్పటికీ మాలాంటి వారికి మార్గనిర్దేశం చేస్తూనే ఉంటారని ఆశిస్తున్నాం' అంటూ తన ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేశారు.

## ఉత్తరాఖండ్‌లో ఘోర ప్రమాదం

**- బస్సు లోయలో పడి ఏడుగిరి దుర్మరణం**

**- మరో 11 మంది పరిస్థితి విషమం**

ఉత్తరాఖండ్‌లో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. మంగళవారం తెల్లవారుజామున అల్మోరా జిల్లాలోని శిలాపానీ ప్రాంతంలో ప్రయాణికులతో వెళ్తున్న బస్సు ప్రమాదవశాత్తూ లోయలో పడిపోయింది. ఈ ఘటనలో ఏడుగురు మృతిచెందగా.. మరో 11 మంది పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఘటనా స్థలంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయని పోలీసులు పేర్కొన్నారు. అయితే ప్రమాదం జరిగిన లోయ ప్రదేశం ఇబ్బందికరంగా ఉండడం, వాహనం కింద బురద పేరుకుపోవడంతో అందులో ఇరుక్కుపోయిన వారిని బయటకు తీయడం కష్టంగా మారిందన్నారు. స్థానికుల సహాయంతో క్షతగాత్రులను సమీపంలోని ఆస్పత్రికి తరలిస్తున్నట్లు తెలిపారు. బస్సు ద్వారహత్ మీదుగా రాంనగర్‌కు వెళ్తుండగా అదుపుతప్పి లోయలో పడినట్లు ప్రాథమిక దర్యాప్తులో గుర్తించామన్నారు.

# సంస్కరణల ఎక్స్‌ప్రెస్‌లో భారత్ ప్రయాణం

**- 2025 గుర్తుచేసుకున్న ప్రధాని మోదీ**

ఢిల్లీ: 2025 చివరకు వచ్చేసింది. ఇంకొన్ని గంటల్లో కొత్త సంవత్సరంలోకి అడుగుపెట్టబోతున్నాం. ఈ సందర్భంగా ఈ ఏడాది భారత ప్రభుత్వం తీసుకొచ్చిన విప్లవాత్మక మార్పులను ప్రధానమంత్రి నరేంద్రమోదీ గుర్తుచేసుకున్నారు. ఇది సంస్కరణల సంవత్సరమని పేర్కొన్నారు. ఈ మేరకు ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేశారు. "సంస్కరణల ఎక్స్‌ప్రెస్‌లో భారత్ ప్రయాణం ప్రారంభించింది. ఈ ఏడాది వివిధ రంగాల్లో తీసుకొచ్చిన గణనీయమైన మార్పులు.. దేశాభివృద్ధికి మరింత ఊతమిచ్చాయి. వికసిత్ భారత్ నిర్మాణానికి ఇవి దోహదపడు



తున్నాయి" అని మోదీ తన పోస్ట్‌లో రాసుకొచ్చారు. జీఎస్టీ సంస్కరణ లు, బీమా రంగంలో 100 శాతం ఎఫ్‌డీఐ, లేబర్ కోడ్లు, న్యూక్లియర్ ఎనర్జీ కోసం శాంతి చట్టం, 'వీబీ జీ రామ్ జీ' వంటి ఘటనలను ప్రధాని ఈ సందర్భంగా ఉదహరించారు. వస్తు సేవల పన్నులో రెండు శ్లాబులను తొలగిస్తూ కీలక సంస్కరణలు చేపట్టిన సంగతి తెలిసిందే. 5, 18 శాతం శ్లాబులను అమలు చేస్తున్నారు. దీని వల్ల కోట్లాది కుటుంబాలపై భారం తగ్గడమే గాక, గిరాకీ పెరిగిందని మోదీ గుర్తుచేశారు. ఇక, ఆదాయ పన్ను మినహాయింపు పరిమితిని రూ.12 లక్షలకు పెంచుతూ తీసుకున్న నిర్ణయం.. వేతన జీవులకు ఊరట కల్పించడంతో పాటు మార్కెట్లో వినిమయాన్ని పెంచిందని తెలిపారు.

# ఢిల్లీ గగనతలంపై సుదర్శన చక్రం

**- రూ.5181 కోట్లతో రక్షణ వ్యవస్థ**

**- ఏర్పాటుకు కేంద్రం గ్రీన్‌సిగ్నల్**

దేశ రాజధాని ఢిల్లీలోని కీలక వీఐపీ–89 జోన్‌లో గగనతల భద్రత కోసం కేంద్రం కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. దేశీయ సమీకృత ఎయిర్ డిఫెన్స్ వెపన్ సిస్టమ్స్ కొనుగోలుకు కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు సమాచారం. ఈ మేరకు విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ జాతీయ మీడియా కథనం వెల్లడించింది. 'సుదర్శన చక్ర' ఫ్రేమ్ వర్క్‌లో భాగంగా పైలట్ ప్రాజెక్ట్ కింద దీన్ని ఏర్పాటుచేయనున్నట్లు ఆ కథనం పేర్కొంది. ఈ గగనతల రక్షణ వ్యవస్థ విలువ దాదాపు రూ.5,181 కోట్లు ఉంటుందని అంచనా. దీన్ని డీఆర్డీవో అభివృద్ధి చేసింది. ఇది దేశ రాజధాని చుట్టూ 30 కిలోమీటర్ల పరిధిలో ఎటువంటి గగనతల ముప్పునైనా అడ్డుకోగలదని సదరు వర్గాలు వెల్లడించాయి. సున్నితమైన ప్రాంతాల్లో డ్రోన్ల వంటి ముప్పు పెరుగుతున్న నేపథ్యం



లో కేంద్రం ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. మిలిటరీ పోరాట సామర్థ్యాలను మరింత పెంచేలా రూ.79 వేల కోట్ల విలువైన ఆయుధ సామగ్రి కొనుగోలుకు రక్షణ మంత్రిత్వశాఖ సోమవారం ఆమోదం తెలిపింది. ఇందులో భాగంగానే ఈ ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్ కొనుగోలుకు కూడా అంగీకారం తెలిపినట్లు సమాచారం. సుదర్శన్ చక్ర పేరుతో దేశంలో కీలక ప్రాంతాలను గగనతల దాడుల నుంచి రక్షించేలా బహుళ అంచెల కవచాన్ని, ప్రతిదాడి వ్యవస్థను మోహరించనున్నట్లు ఈ ఏడాది స్వాతంత్ర్య దినోత్సవ వేళ ప్రధాని నరేంద్ర మోదీ ప్రకటించారు. దేశంలోని వ్యూహాత్మక, పౌర, జాతీయ ప్రాముఖ్యం ఉన్న ప్రాంతాలను రక్షించడం దీని లక్ష్యం. ఇందులో భాగంగా శత్రు క్షిపణులు, యుద్ధవిమానాలను గుర్తించి, వాటిని నేలకూల్చే వ్యవస్థలను అభివృద్ధి చేయనున్నారు. సైబర్ యుద్ధాన్ని తిప్పికొట్టే సామర్థ్యాన్ని కూడా ఈ వ్యవస్థలో అనుసంధానించనున్నారు. రక్షణ పరిశోధన, అభివృద్ధి సంస్థ (డీఆర్డీవో), ప్రైవేటు సంస్థలు, సైన్యం మధ్య భాగస్వామ్యంతో దీన్ని ఏర్పాటు చేసేందుకు కేంద్రం ఇప్పటికే సన్నాహాలు ప్రారంభించింది.

# నేషనల్ గ్రిడ్‌తో చొరబాటుదారుల ఆటకట్టు

కోల్‌కతా: పశ్చిమబెంగాల్ అధికారంలోకి వస్తే చొరబాటుదారులను వెనక్కి పంపుతామని కేంద్ర హోం మంత్రి హోం మంత్రి అమిత్‌షా తెలిపారు. దేశంలోకి చొరబాటుదారులను నిలువరించేందుకు నేషనల్ గ్రిడ్ ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్న పశ్చిమ బెంగాల్‌లో మూడ్రోజుల పర్యటనలో భాగంగా మీడియాతో మంగళవారం ఆయన మాట్లాడారు. 'బీజేపీ ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి రాగానే బెంగాల్ వారసత్వాన్ని, అభివృద్ధిని పునరుద్ధరిస్తామని ప్రజలకు హామీ ఇస్తున్నాం. పేద ప్రజల సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తాం. చొరబాట్లకు అడ్డుకట్ట



వేసేందుకు నేషనల్ గ్రిడ్ ఏర్పాటు చేస్తాం' అని అమిత్‌షా తెలిపారు. మమతా బెనర్జీ సర్కార్‌పై అమిత్‌షా విమర్శలు గుప్పించారు. రాష్ట్ర ప్రజలకు ఉద్దేశించిన కేంద్ర సంక్షేమ పథకాలను బెంగాల్ సీఎం అడ్డుకుంటున్నారని విమర్శించారు. గత 14 ఏళ్లలో మమతా బెనర్జీ పాలనలో అవినీతి, భయాందోళనలు పెరిగిపోయాయన్నారు. ప్రభుత్వ అవినీతి కారణంగా బెంగాల్ అభివృద్ధి నిలిచిపోయిందన్నారు. 2026 ఏప్రిల్ 15 తర్వాత బీజేపీ ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి రాగానే బెంగాల్ వారసత్వం, సంస్కృతిని పునరుద్ధరిస్తామని చెప్పారు. పశ్చిమబెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ మూడింట రెండు వంతుల మెజారిటీతో అధికారంలోకి వస్తుందని అమిత్‌షా ధీమా వ్యక్తం చేశారు.

# రూ.100 కోట్ల విరాళం

### గొప్ప మనసు చాటుకున్న ఐఐటీ కాన్పూర్ పూర్వ విద్యార్థులు

'గురు బ్రహ్మ, గురు విష్ణు, గురుదేవో మహేశ్వరహ.. గురు సాక్షాత్ పరబ్రహ్మ తస్మై శ్రీ గురవే నమః' ఈ ప్రపంచంలో మనకు జన్మనిచ్చేది తల్లిదండ్రులైతే.. జ్ఞానాన్ని ఇచ్చేది గురువు. అందుకే గురువును దైవంతో పోలుస్తారు. తన స్టూడెంట్ గొప్ప స్థాయికి వస్తే.. తల్లిదండ్రుల కన్నా ఎక్కువగా సంతోషపడేది ఒక్క గురువే. గొప్ప స్థాయికి వస్తే.. నువు చదువుకున్న విద్యాసంస్థను మర్చిపోవొద్దు అంటారు. ఐఐటీ కాన్పూర్‌లో ఒక గొప్ప సంఘటన జరిగింది. తమకు విద్యాబుద్దులు నేర్పించి.. సొసైటీలో గొప్ప పొజిషన్‌లో స్థిరపడేలా చేసిన విద్యాలయానికి తమ వంతు సాయం చేయాలని భావించారు పూర్వ విద్యార్థులు. అంతే అందరూ తమకు తోచిన విరాళం ఇచ్చారు. ఆ విరాళం ఏకంగా రూ.100 కోట్లు చేరుకుంది. ఇప్పుడు యావత్ దేశం ఆ పూర్వ విద్యార్థుల గొప్పతనం గురించి చర్చించుకుంటుంది. ఐఐటీ కాన్పూర్‌లో చదువుకున్న పూర్వ విద్యార్థు లు (2000 సంవత్సరానికి చెందిన బ్యాచ్) తమ విద్యా సంస్థపై గొప్ప ప్రేమను చాటుకున్నారు. దేశ



విదేశాల్లో ఉన్న విద్యార్థులు అంతా కలిసి విద్యా సంస్థకు తమ వంతు ఏదైనా చేయాలని భావించారు. అందరూ విరాళాలు ఇచ్చారు..అవి కాస్త రూ.100 కోట్లకు చేరుకుం ది. వారంతా విద్యా సంస్థ ప్రాంగణంలో జరిగిన రజతోత్సవ ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొని తాము సేకరించిన విరాళం గురించి ఒక ప్రకటన చేశారు. తమ భవిష్యత్‌ని గొప్పగా తీర్చిదిద్దిన విద్యాలయం, గురువులకు ఎప్పటికీ రుణపడి ఉంటామని అన్నారు. విద్యార్థులు తాము చదువుకున్న విద్యా సంస్థ కోసం ఇంత పెద్ద మొత్తంలో విరా ళం సేకరించడం దేశంలో ఇదే ప్రథమం.

ఐఐటీ–కాన్పూర్ డైరెక్టర్ మణీంద్ర అగర్వాల్ మాట్లాడుతూ 'మిలేనియం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సొసైటీ' ఏర్పాటుకు ఆ డబ్బు వినియోగించాల్సిందిగా విద్యార్థులు కోరారని అన్నారు. ఇక్కడ చదువుకున్న విద్యార్థులు దేశ విదేశాల్లో ఉన్నతమైన పొజిషన్‌లో ఉండటం ఎంతో గర్వంగా ఉంది' అన్నారు. విద్యార్థులు మాట్లాడుతూ ఈ సమష్టి విరాళం ఒక విద్యార్థికి తాను చదువుకున్న విద్యాలయాన్ని ఎప్పటికీ గుర్తు ఉంచుకోవాని చెప్పడం కోసం, ఐఐటీ కాన్పూర్‌తో మాకు ఉన్న అనుబంధం ఎప్పటికీ మర్చిపోలేం' అని అన్నారు. ఐఐటీ కాన్పూర్ 1959లో స్థాపించబడింది. భారత ప్రభుత్వం ఈ సంస్థకు జాతీయ ప్రాముఖ్యత కలిగిన సంస్థ హూదాను ఇచ్చింది. ఏ విద్యార్థి అయినా ఈ కాలేజ్‌లో సీట్ వచ్చిందంటే దేవుడి వరంగా భావిస్తారు.

# ఆయన వార్‌టైమ్ పీఎం!

- నెతన్యాహుపై ట్రంప్ ప్రశంసలు
- ట్రంప్‌నకు ఇజ్రాయెల్ శాంతి పురస్కారం: నెతన్యాహు



ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు యుద్ధకాల ప్రధాని అని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అభివర్ణించారు. ఆయన ఇజ్రాయెల్‌ను ప్రమాదకరమైన గాయంనుంచి బయటకు తీసుకువచ్చారని, అద్భుతంగా పనిచేశారని కొనియాడారు. అక్కడ నెతన్యాహులాంటి ప్రధాని లేకపోయుంటే.. ఇప్పుడు ఆ దేశం ఉనికిలో ఉండకపోయేదన్నారు. ట్రంప్ పొగడ్తలకు నెతన్యాహు చిరునవ్వులు చిందించారు. ట్రంప్‌వంటి మిత్రుడు ఇజ్రాయెల్‌కు మరొకరు లేరని వ్యాఖ్యానించారు. ఈ ఇద్దరు నేతలు తాజాగా అమెరికాలోని ఫ్లోరిడాలో భేటీ అయ్యారు. గాజా శాంతి ప్రణాళికలో తదుపరి దశను ముందుకుతీసుకెళ్లాలన్న లక్ష్యంతో సమావేశం జరిగింది. గాజా కాల్పుల విరమణ ప్రణాళిక రెండో దశకు వెళ్లేముందు హమాస్ ఆయుధాలను వీడాల్సిందేనని స్పష్టం చేశారు. జనవరిలో గాజాకు నిపుణులతో కూడిన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడంపై ట్రంప్ ఆసక్తిగా ఉన్నారు. గాజాలో తాను చేస్తున్న శాంతి యత్నాలకు గుర్తింపు రావడంలేదని ఈ సమావేశంలో ట్రంప్ అసహనం వ్యక్తంచేశారు. ఇక, ఇరాన్ అణు, క్షిపణి కార్యక్రమాలను వేరే ప్రాంతాల్లో చేపట్టే అవకాశం ఉందని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అదే జరిగితే.. ఆ దేశం తీవ్ర పరిణామాలు ఎదుర్కొంటుందని అధ్యక్షుడు హెచ్చరించారు.

**ట్రంప్‌నకు ఇజ్రాయెల్ శాంతి పురస్కారం: ప్రకటించిన నెతన్యాహు**

ఇరువురు నేతలు భేటీ అనంతరం సంయుక్త మీడియా సమావేశంలో పాల్గొన్నారు. "అధ్యక్షుడు ట్రంప్ ఎన్నో ఆశ్చర్యపరిచే నిర్ణయాలు తీసుకున్నారు. అందుకే 80 ఏళ్లలో తొలిసారి ఇజ్రాయెల్ జాతీయుడుకాని వ్యక్తికి శాంతి బహుమతి ఇవ్వాలని నిర్ణయించుకున్నాం" అని ఈ సందర్భంగా నెతన్యాహు ప్రకటించారు.

**నాకు క్రెడిట్ ఇవ్వలేదు: వాపోయిన ట్రంప్**

భారత్-పాకిస్థాన్‌ల మధ్య యుద్ధాన్ని తానే ఆపానని ఇప్పటికే చాలాసార్లు ప్రకటించిన అమెరికా అధ్యక్షుడు.. ఈ సమావేశంలోనూ ఆ అంశాన్ని ప్రస్తావించారు. "దానికి నాకు క్రెడిట్ వచ్చిందా..? లేదు కదా..!" అని వాపోయారు. పాక్‌తో జరిగిన కాల్పుల విరమణ ఒప్పందంలో అమెరికా ప్రమేయమేమీ లేదని భారత్ తేల్చి చెప్పినప్పటికీ.. ట్రంప్ క్రెడిట్ తీసుకోవడం మాత్రం మానడం లేదు.

# బెంబేలెత్తిస్తున్న వీసా రూల్స్

### ప్రయాణాలను మానుకున్న వలసదారులు




అమెరికాలో ఇప్పుడు క్రిస్మస్, న్యూఇయర్ హాలీడే సీజన్ సందర్భంగా ప్రయాణాల రద్దీ విపరీతంగా ఉంటుంది. వరుస సెలవులతో అనేకమంది పర్యటనలకు మొగ్గు చూపుతుంటారు. అయితే, ట్రంప్ వీసా రూల్స్ పుణ్యమా అని వలసదారులు మాత్రం ఇళ్లకే పరిమితమవుతున్నారు. కఠిన ఇమిగ్రేషన్ నిబంధనల నేపథ్యంలో ప్రయాణాలంటేనే 'వద్దు బాబోయ్' అంటూ భయపడుతున్నారు. అమెరికాలో ఉంటున్న భారతీయులు సహా అనేకమంది వలసదారులు తమ ప్రయాణాలను మానుకుంటున్నారని న్యూయార్క్ టైమ్స్, కేఎఫ్ఎఫ్ సర్వేలో వెల్లడైంది.

ఇమిగ్రేషన్ అధికారుల దృష్టిలో పడకూడదనే ఉద్దేశపూర్వకంగా ప్రయాణాలను రద్దు చేసుకుంటున్నామని ప్రతి 10మందిలో ముగ్గురు విదేశీ వలసదారులు చెప్పినట్టు సర్వే వెల్లడించింది. హెచ్-1బీ వీసాదారుల్లో 32 శాతం అమెరికా పౌరసత్వం పొందిన విదేశీయుల్లో 15 శాతంమంది కూడా ఇదే అభిప్రాయాన్ని వ్యక్తపరిచినట్టు సర్వే తెలిపింది. ఇక, సరైన పత్రాలు లేకుండా అమెరికాలో ఉంటున్న వలసదారుల్లో అయితే ఏకంగా 63శాతం మంది బయటకు ఎక్కడికీ వెళ్లకుండా ఇళ్లల్లోనే ఉంటున్నారట..! విదేశీ ప్రయాణాలు మాత్రమే కాదు.. అమెరికాలోనూ ఇతర ప్రాంతాలకు వెళ్లేందుకు వలసదారులు ఇష్టపడటం లేదని సర్వే తెలిపింది. హెచ్-1బీ సహా పలు వీసాలకు సంబంధించి నిబంధనలను ట్రంప్ ప్రభుత్వం కఠినతరం చేసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో అత్యవసరమైతే తప్ప విదేశీ ప్రయాణాలు చేయొద్దని ఇటీవల పలు టెక్ కంపెనీలు కూడా తమ ఉద్యోగులకు సూచించాయి.

## దశాబ్దంపాటు వలసలకు చెక్ పెట్టాలి: బానన్ వ్యాఖ్య



అమెరికాకు దశాబ్దంపాటు వలసలు నిలిపివేయాలని అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మాజీ సలహాదారు స్టీవ్ బానన్ అన్నారు. ఇమిగ్రేషన్ వ్యవస్థలో భారీగా అవినీతి పేరుకుపోయిందని వ్యాఖ్యానించారు. శరణార్థి, క్షమాబిక్ష, ఆశ్రయం కల్పించే కార్యక్రమాలు పూర్తిగా అవినీతిమయం అయ్యాయని విమర్శించారు. ఈమేరకు తన వార్‌రూం షోలో మాట్లాడారు. అమెరికన్ యువత స్థానంలో తక్కువ జీతాలకు పనిచేసే విదేశీ కార్మికు లతో కంపెనీలు ఉద్యోగాలు భర్తీ చేస్తున్నాయని హెచ్-1బీ వీసా కార్యక్రమం గురించి వ్యాఖ్యానించారు. వలసదారు లపై కఠిన వైఖరి అవలంబిస్తోన్న ట్రంప్ ప్రభుత్వం శరణార్థులకు, వలసదారులకు ఇచ్చే వర్క్ పర్మిట్ల కాల వ్యవధిని కుదిస్తున్నట్టు ప్రకటించిన సంగతి తెలిసిందే. అమెరికా తీసుకువస్తోన్న కొత్త విధానాలతో హెచ్-1బీ దరఖాస్తుదారులకు కష్టకాలం ఎదురవుతోంది. వీసా అపాయింట్మెంట్లు వాయిదా వేయడంతో వచ్చే ఏడాది అక్టోబరు వరకు వారు ఎదురుచూడాల్సిన పరిస్థితి తలె త్తింది. హెచ్-1బీ వీసా ఫీజును లక్ష డాలర్లకు యూఎస్ ప్రభుత్వం పెంచింది. ఈ నేపథ్యంలోనే ఈ కార్యక్రమాల న్నింటినీ సరిదిద్దాలంటూ బానన్ వ్యాఖ్యలు చేశారు.

# కన్నుమూసిన ఖలీదా జియా

### అనారోగ్యంతో బంగ్లా మాజీ ప్రధాని మృతి



బంగ్లాదేశ్ మాజీ ప్రధాని, బీఎన్‌పీ అధినేత్రి ఖలీదా జియా (80) కన్నుమూశారు. గుండె, ఊపిరితిత్తుల్లో ఇన్ఫెక్షన్ సోకడంతో నవంబర్ 23న ఢాకాలోని ఎవర్ కేర్ ఆస్పత్రిలో చేరారు. ఆమెకు న్యుమోనియా సోకినట్టు డాక్టర్లు నిర్ధారిం చారు. తర్వాత వేగంగా ఆమె ఆరోగ్యం క్షీణిం చింది. గుండె, కిడ్నీ, లివర్,డయాబెటిస్, ఊపిరి తిత్తులు తదితర ఆరోగ్యసమస్యలు తీవ్రమయ్యా యి. దీంతో మంగళవారం ఉదయం 6 గంట లకు ఫజు ప్రార్థనల తర్వాత ఆమె తుదిశ్వాస విడిచారు. ఖలీదా జియా బంగ్లాదేశ్ రాజకీయా లపై బలమైన ముద్ర వేశారు. ఆమె 1991 - 1996, 2001-2006 మధ్య పదేళ్లపాటు ప్రధానిగా పని చేశారు. బంగ్లాదేశ్లో కేర్ టేకర్ గవర్నమెంట్ వ్యవస్థను ఆమె తొలుత ప్రవేశ పెట్టారు. అవినీతి కేసులో 2018 నుంచి 2020 వరకు జైల్లో గడిపారు.ఇటీవల ఆమె కుమారుడు తారిక్ రెహమాన్ 17 ఏళ్ల తర్వాత బంగ్లాదేశ్‌లో అడుగుపెట్టారు. మరో కుమారుడు అరాఫత్ రెహమాన్ కోకో కొన్నేళ్ల క్రితం మలేసియాలో కన్నుమూశారు. 1945లో వ్యాపారవేత్త సికందర్ కుటుంబంలో జన్మించిన ఖలీదాజియా..1960లో జియావుర్ రెహమాను వివాహం చేసుకొన్నారు. బంగ్లా విమోచన యుద్ధంలో జియావుర్ పాక్‌పై తిరుగుబాటు చేసి యుద్ధంలో పాల్గొన్నారు. 1981లో ఆయన హత్య తర్వాత బీఎన్పీలో నాయకత్వ సంక్షోభం ఏర్పడింది. దీంతో ఖలీదా జియా పార్టీ పగ్గాలు చేపట్టారు. తర్వాత పదేళ్లకు తొలిసారి ప్రధానిగా బాధ్యతలు స్వీకరించారు.



# మరో హిందువు హత్య

### బంగ్లాలో హిందువుల భద్రతపై భయాందోళనలు

బంగ్లాదేశ్‌లో దీపూ చంద్రదాస్, అమృత్ మండల్ హత్యోదంతాలు మరవక ముందే మరో హిందువు హత్యకు గురయ్యాడు. మయమన్సింగ్ జిల్లాలోని ఒక కర్మాగారంలో సెక్యూరిటీగార్డుగా విధులు నిర్వర్తిస్తున్న బజేంద్ర బిశ్వాస్ (42)ను అతడి సహోద్యోగి నోమన్ మియా కాల్చి చంపినట్టు స్థానిక మీడియా వర్గాలు వెల్లడించాయి. సోమవారం సాయంత్రం 6.45 గంటల ప్రాంతంలో ఈ ఘటన చోటుచేసుకున్నట్టు తెలుస్తోంది. అయితే తాము ఇద్దరం ఫ్యాక్టరీ బారక్‌లో సరదాగా మాట్లాడుకుంటున్న సమయంలో భద్రత కోసం ఉపయోగించే తుపాకీని బిశ్వాస్‌వైపు గురిపెట్టానని.. అనుకోకుండా చేయి ట్రిగర్‌కు తాకడంతో తుపాకీ పేలి, బుల్లెట్ అతడికి తగిలిందని నోమన్ మియా పేర్కొన్నాడు. వెంటనే ఆస్పత్రికి తరలించగా అతడు మరణించినట్టు వైద్యులు ధ్రువీకరించినట్టు తెలిపాడు. కేసు నమోదు చేసిన పోలీసులు నోమన్ మియాను అరెస్టు చేశారు. బిశ్వాస్ మృతికి కారణాలపై దర్యాప్తు చేస్తున్నామన్నారు. బంగ్లాదేశ్‌లో కొనసాగుతోన్న అల్లర్లలో 25 ఏళ్ల దీపూ చంద్ర దాస్‌పై అల్లరిమూకలు దాడిచేసి హత్య చేశాయి. అది మరవకముందే ఇటీవల మరో హిందూ యువకుడిని రాజ్బరి జిల్లా సంగ్షా సర్కిల్లో గ్రామస్థులు కొట్టి చంపారు. తాజాగా మరో హత్య జరగడంతో ఆ దేశంలో హిందువుల భద్రతపై ఆందోళన వ్యక్తమవుతోంది.

**భారత్-పాక్‌ల మధ్య కాల్పు విరమణ కుదిర్చారంటూ..**

# రికీ గిల్‌కు అవార్డు



భారత్-పాకిస్థాన్ మధ్య యుద్ధాన్ని తానే ఆపానని ఇప్పటికే చాలాసార్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించుకున్నారు. ఈ క్రమంలో రెండు దేశాల మధ్య కాల్పుల విరమణ కుదిర్చారంటూ భారతీయ మూలాలున్న రికీ గిల్‌కు ట్రంప్ ప్రభుత్వం అవార్డు ఇచ్చి సత్కరించింది. డిస్టింగ్విష్డ్ యాక్షన్ అవార్డును నేషనల్ సెక్యూరిటీ కౌన్సిల్ (ఎన్ఎస్సీ) ఆయనకు అందించింది. ఈ రికీ గిల్.. ట్రంప్‌నకు ప్రత్యేక సహాయకుడిగా ఉన్నారు. యూనివర్సిటీ ఆఫ్ కాలిఫోర్నియా నుంచి ఆయన న్యాయశాస్త్ర పట్టా పొందారు. ఎన్ఎస్సీలో భారత్, అఫ్గానిస్థాన్, పాకిస్థాన్ సహా దక్షిణ, మధ్య ఆసియాకు సీనియర్ డైరెక్టర్‌గా వ్యవహరిస్తున్నారు. పహల్గాం ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్ తర్వాత భారత్, పాక్ మధ్య జరిగిన కాల్పుల విరమణ ఒప్పందంలో అమెరికా ప్రమేయమేమీ లేదని భారత్ ఇప్పటికే పలుమార్లు స్పష్టంచేసిన సంగతి తెలిసిందే. ఇది రెండు దేశాల సైన్యం చర్చలు జరిపి తీసుకున్న నిర్ణయమని, ఇందులో మధ్యవర్తి ఎవరూ లేరని వెల్లడించింది. అయినా సరే ట్రంప్ క్రెడిట్ తీసుకోవడం ఆపడం లేదు. తన వ్యాఖ్యలను సమర్థించుకునేలా రికీ గిల్‌కు అవార్డు ప్రదానం చేయడం గమనార్హం.

స్పోర్ట్స్
చైతన్యరథం

# లంకను ఊడ్చేశారు!

- ఐదో టీ 20లోనూ భారత మహిళల విజయం
- హర్మన్‌ప్రీత్ కెప్టెన్ ఇన్నింగ్స్
- చివర్లో అరుంధతి మెరుపులు
- ఐదు మ్యాచ్‌ల సిరీస్ క్లీన్‌స్వీప్

మహిళల వన్డే ప్రపంచకప్ గెలిచి 2025ను చిరస్మరణీయం చేసుకున్న మహిళల జట్టు.. ఈ ఏడాదిని ఘనంగా ముగించింది. చివరి మ్యాచ్‌లోనూ శ్రీలంకను చిత్తు చేసిన భారత మహిళల జట్టు ఐదు టీ 20ల సిరీస్‌ను 5–0తో క్లీన్ స్వీప్ చేసింది. ఇప్పటికే ఈ సిరీస్‌లో నాలుగు మ్యాచ్‌లు గెలిచిన భారత్.. మంగళవారం తిరువనంతపురంలో జరిగిన ఐదో మ్యాచ్‌లోనూ ఘన విజయం సాధించింది. శ్రీలంకపై 15 పరుగుల తేడాతో గెలుపొందింది. 176 పరుగుల లక్ష్య ఛేదనలో శ్రీలంక జట్టు 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 160 పరుగులు మాత్రమే చేసి ఓటమి పాలయింది.

ఓపెనర్ హాసిని పెరీరా (65: 42 బంతుల్లో 8 ఫోర్లు, 1 సిక్స్), వన్‌డౌన్ బ్యాటర్ ఇమేషా దులానీ (50: 39 బంతుల్లో 8 ఫోర్లు) అర్ధ శతకాలు చేశారు. మిగతా బ్యాటర్లు తక్కువ



స్కోరుకే వెనుదిరిగారు.భారత బౌలర్లలో దీప్తి శర్మ, అరుందతిరెడ్డి, వైష్ణవి శర్మ, అమన్ జ్యోత్ కౌర్, శ్రీచరణి, స్నేహ్ రాణా తలో వికెట్ పడగొట్టారు.

టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన భారత్.. నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 175 పరుగులు చేసింది. హర్మన్ ప్రీత్ కౌర్ (68: 43 బంతుల్లో 9 ఫోర్లు, 1 సిక్స్) కెప్టెన్ ఇన్నింగ్స్‌తో అలరించింది. చివర్లో అరుంధతి రెడ్డి (27 నాటౌట్: 11 బంతుల్లో 4 ఫోర్లు, 1 సిక్స్) మెరుపులు మెరిపించింది. అమన్ జ్యోత్ (21: 18 బంతుల్లో 1 ఫోర్, 1 సిక్స్) ఫర్వాలేదనిపించింది.

గత మూడు మ్యాచుల్లో అర్ధ శతకాలు చేసిన షెఫాలి వర్మ (5) ఈసారి నిరాశపర్చింది. ఈ మ్యాచ్ తోనే అంతర్జాతీయ టీ20ల్లోకి అరంగేట్రం చేసిన జి.కమలిని (12) విఫలమైంది. వన్‌డౌన్‌లో వచ్చిన హర్లీన్ డియోల్ (13) కూడా ఎక్కువసేపు క్రీజులో నిలవలేకపోయింది. రిచా ఘోష్ (5), దీప్తి శర్మ (7) కూడా ఇలా వచ్చి అలా వెళ్లి పోయారు. దీంతో భారత్ 77 పరుగులకే ఐదు వికెట్లు కోల్పోయింది. ఈ దశలో అమన్ జ్యోత్‌తో కలిసి హర్మన్ ప్రీత్ ఆరో వికెట్‌కు 61 పరుగుల భాగస్వామ్యం (37 బంతుల్లో) జోడించింది. శ్రీలంక బౌలర్లలో చమరి ఆటపట్టు, రష్మిక, కవిషా దిల్హరి రెండేసి వికెట్లు పడగొట్టగా.. నిమాషా మదుశనికి ఒక వికెట్ దక్కింది. ఈ మ్యాచ్‌లో స్మృతి మంధాన, పేసర్ రేణుకా సింగ్‌కు విశ్రాంతి ఇచ్చారు.

ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా హర్మన్‌ప్రీత్ కౌర్, ప్లేయర్ ఆఫ్ ది సిరీస్‌గా షెఫాలి వర్మ ఎంపికయ్యారు.

# టీ 20 వరల్డ్ కప్..

## ఇంగ్లాండ్ జట్టులో లివింగ్‌స్టోన్‌కు దక్కని చోటు



ఐపీఎల్‌లో రూ.13 కోట్లు ధర పలికిన ఆటగాడికి ఇంగ్లాండ్ టీ 20 జట్టులో చోటు

దక్కలేదు. వచ్చే ఫిబ్రవరిలో మొదలుకానున్న టీ20 ప్రపంచ కప్ –2026 కోసం ప్రకటించిన ఇంగ్లాండ్ ప్రోవిజనల్ జట్టులోకి విధ్వంసక బ్యాటర్ లియామ్ లివింగ్‌స్టోన్ ను తీసుకోలేదు. తాజాగా 15 మందితో కూడిన ప్రొవిజనల్ జట్టును ఇంగ్లండ్ ప్రకటించగా ఈ టీమ్‌లో బ్యాటింగ్ ఆల్‌రౌండర్ లియామ్ లివింగ్‌స్టోన్‌కు చోటు దక్కకపోవడం అందరినీ ఆశ్చర్యానికి గురి చేసింది. ఇటీవల జరిగిన ఐపీఎల్ –2026 మినీ వేలంలో లివింగ్‌స్టోన్‌ను సన్‌రైజర్స్ హైదరాబాద్ రూ.13కోట్లకు దక్కించుకున్న విషయం తెలిసిందే. వికెట్‌కీపర్, బ్యాటర్ జేమీ స్మిత్‌కు కూడా ఇంగ్లిష్ జట్టు సెలక్టర్లు మొండిచేయి చూపారు. గాయం కారణంగా యాషెస్ సిరీస్‌లో చివరి రెండు మ్యాచులకు దూరమైన జోఫ్రా ఆర్చర్‌ను ప్రపంచ కప్ జట్టులోకి తీసుకున్నారు. అయితే, వరల్డ్ కప్ కంటే ముందు శ్రీలంకతో ఇంగ్లాండ్ వన్డే, టీ20 సిరీస్ ఆడనుంది. ఆ మ్యాచ్‌లన్నింటికీ ఆర్చర్ దూరంగా ఉంటాడు. టెస్టు ఫాస్ట్‌బౌలర్ జోష్ టంగ్ తొలిసారి టీ20లకు ఎంపికయ్యాడు. ఇతను లంకతో పరిమిత ఓవర్ల సిరీస్‌తోపాటు టీ20 ప్రపంకప్ జట్టులో ఉన్నాడు. ఫిబ్రవరి 7 నుంచి ప్రారంభంకానున్న టీ20 ప్రపంచ కప్‌నకు భారత్, శ్రీలంక సంయుక్తంగా ఆతిథ్యమివ్వనున్నాయి. ఇంగ్లాండ్ గ్రూప్ దశలో వెస్టిండీస్, బంగ్లాదేశ్, నేపాల్, ఇటలీతో తలపడనుంది.

***ఇంగ్లాండ్ జట్టు:*** హ్యారీ బ్రూక్ (కెప్టెన్), జోస్ బట్లర్ (వికెట్ కీపర్), ఫిల్ సాల్ట్ (వికెట్ కీపర్), బెన్ డకెట్, టామ్ బాంటన్, జాకబ్ బెతెల్, విల్ జాక్స్, జేమీ ఓవర్టన్, సామ్ కరన్, రెహాన్ అహ్మద్, లియామ్ డాసన్, అదిల్ రషీద్, జోఫ్రా ఆర్చర్, జోష్ టంగ్, ల్యూక్ వుడ్.

## విజయ్ హజారే ట్రోఫీ మ్యాచ్‌ల్లో ఆడనున్న హార్దిక్

టీమిండియా బౌలింగ్ ఆల్రౌండర్ హార్దిక్ పాండ్య కీలక నిర్ణయం తీసుకున్నాడు. భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) ఆదేశాల మేరకు మరోసారి దేశవాళీ క్రికెట్ బరిలో దిగేందుకు సిద్ధమయ్యాడు. ఆసియా టీ20 కప్–2025



సందర్భంగా గాయపడిన హార్దిక్ పాండ్య.. దేశవాళీ టీ20 టోర్నీ సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీతో రీఎంట్రీ ఇచ్చాడు. సొంతజట్టు బరోడా తరఫున దేశీ టీ20లు ఆడాడు. తాజాగా దేశవాళీ వన్డే టోర్నమెంట్ విజయ్ హజారే ట్రోఫీ 2025–26లో అతడు భాగం కానున్నాడు. జనవరి 3, 8వ తేదీల్లో బరోడా.. విదర్భ, చండీగఢ్ జట్లతో తలపడనుంది. ఈ రెండు మ్యాచ్‌ల్లో హార్దిక్ పాండ్య ఆడేందుకు నిర్ణయించుకున్నట్లు అతడి సన్నిహిత వర్గాలు తెలిపాయి అయితే, ఈ రెండు మ్యాచ్‌లకు మధ్య బరోడా జనవరి 6న జమ్మూ కశ్మీర్‌తో తలపడనుంది. ఈ మ్యాచ్‌కు మాత్రం హార్దిక్ పాండ్య దూరంగా ఉండనున్నాడు.

# నిజమేమిటో వాళ్లే చెప్పాలి..

టెస్టు క్రికెట్‌కు అనూహ్య రీతిలో గుడ్ బై చెప్పిన రోహిత్‌శర్మ, విరాట్ కోహ్లి.. అందుకు దారి తీసిన పరిస్థితులేమిటో వాళ్లు చెబితేనే తెలుస్తాయని టీమిండియా మాజీ క్రికెటర్ రాబిన్ ఉతప్ప అన్నాడు. ఉతప్ప తన యూట్యూబ్ ఛానల్ వేదికగా మాట్లాడుతూ వాళ్లిద్దరిదీ సహజమైన రిటైర్మెంట్ మాదిరిగా అనిపించలేదు. ఈ విషయంలో వాళ్లు మాత్రమే నిజమేంటో చెప్పగలరు. నాకైతే ఇదేదో బలవంతంగా చేయించినట్లు అనిపిస్తోంది. వాళ్లిద్దరిలో ఇంకా ఎంతో క్రికెట్ మిగిలి ఉంది. రోహిత్‌తో పాటు కోహ్లి కూడా కొన్నాళ్ల విరామం తర్వాత తిరిగి వస్తే బాగుండేది. ఏదేమైనా టెస్టు రిటైర్మెంట్ విషయమై వాళ్లు నోరు విప్పితేనే నిజం తెలుస్తుందని రాబిన్ ఊతప్ప పేర్కొన్నాడు.



### హార్దిక్ టెస్ట్‌ల్లో ఆడాలి

అదే విధంగా టెస్ట్ క్రికెట్ బ్యాటింగ్‌లో ఏడో స్థానంలో హార్దిక్ పాండ్యకు కరెక్ట్‌గా సెట్ అవుతాడని రాబిన్ ఉతప్ప కీలక వ్యాఖ్యలు చేశాడు. టెస్ట్ జట్టులో పునరాగమనం చేసే సత్తా హార్దిక్‌కు ఉందని అభిప్రాయపడ్డాడు. ఒకవేళ అదే జరిగితే ఆ ఆల్రౌండర్‌ను నం.7వ స్థానం సరిగ్గా సరిపోతుందన్నాడు. ప్రస్తుతం హార్దిక్ పాండ్యకు ఉన్న ఫిట్నెస్.. వర్క్‌లోడ్ మేనేజ్మెంట్‌ను సరిగా నిర్వహిస్తే, టెస్ట్ క్రికెట్ ఆడేందుకుసరిపోతుందని ఉతప్ప అభిప్రాయ పడ్డాడు. ఒకవేళ హార్దిక్ పాండ్య టెస్ట్ క్రికెట్లో పునరాగమనం చేస్తే.. నం.7వ స్థానం అద్భుతంగా సరిపోతుంది. ప్రస్తుతం అతడు ఆడుతున్న విధానాన్ని చూస్తే.. ఏదైనా జర గొచ్చు అనిపిస్తోంది. ప్రస్తుతమున్న ఫిట్‌నెస్ ప్రకారం చూసుకుంటే హార్దిక్ పాండ్య ఒక ఇన్నింగ్స్‌లో 12 నుంచి 15 ఓవర్లపాటు బౌలింగ్ వేయగలడు. అయితే ఈ విషయమై అతడే తుది నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుందని రాబిన్ ఉతప్ప అన్నాడు.




# ఈ ఏటి మేటి ప్లేయర్లు వాళ్లే: అశ్విన్

తన దృష్టిలో ఈ ఏడాది బ్యాట్, బంతితో అద్భుత ప్రదర్శన చేసిన ప్లేయర్లు వరుణ్ చక్రవర్తి, అభిషేక్ శర్మ అని టీమిండియా దిగ్గజ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ ప్రకటించాడు. ఈ మేరకు బౌలర్, బ్యాటర్ ఆఫ్‌ది ఇయర్ పేర్లను తన యూ ట్యూబ్ చానల్‌లో అశ్విన్ వెల్లడించాడు. నా దృష్టిలో వరుణ్ చక్రవరి టీమిండియాకు బౌలర్ ఆఫ్ ది ఇయర్. అతడు జట్టుకు అతడు పెద్ద ఆస్తి. టీమిండియా టీ20 ప్రపంచ కప్ 2026 సాధించడంలో వరుణ్ కీలక పాత్ర పోషించబోతున్నాడు. ముఖ్యంగా అతడు టీ20 స్పెషలిస్ట్ బౌలర్. అతడు జట్టులో చోటు కోల్పోయినప్పుడు పుంజుకొని కమ్ బ్యాక్ ఇచ్చాడు. ప్రస్తుతం అతడు టీ20 బౌలింగ్ ర్యాంకింగ్స్‌లో టాప్‌లో ఉన్నాడని అశ్విన్ గుర్తు చేశాడు. బ్యాటర్ విషయానికి వస్తే.. టీ20ల్లో అత్యుత్తమ బ్యాటర్ అభిషేక్ శర్మ. 2025లో అతడు బ్యాట్‌తో అద్భుతంగా రాణించాడు. ముఖ్యంగా పవర్ ప్లేలో చక్కగా పరుగులు రాబట్టాడు. అతడిని వన్డే ఫార్మాట్‌లో కూడా చూడాలని ఉంది. టెస్ట్ క్రికెట్‌లోనూ అతడిని పరీక్షించొచ్చు. అతడు ఈ సంవత్సరానికి సంబంధించి అత్యుత్తమ బ్యాటర్' అని అశ్విన్ వెల్లడించాడు.

వరుణ్ చక్రవర్తి ఇప్పటివరకు ఆడిన నాలుగు వన్డేల్లో 10, 20 టీ20ల్లో 36 వికెట్లు తన ఖాతాలో వేసుకున్నాడు. ఇక.. అభిషేక్ శర్మ 2025లో 21 టీ20 మ్యాచుల్లో 42.95 యావరేజ్, 193.46 స్ట్రైక్ రేట్‌తో 859 పరుగులు చేశాడు. ఇందులో ఒక సెంచరీ, అయిదు హాఫ్ సెంచరీలున్నాయి.

# సూర్య తరచూ మెసేజ్‌లు పంపేవాడు..



టీమిండియా టీ20 కెప్టెన్ సూర్య కుమార్ యాదవ్‌పై ఓ బాలీవుడ్ నటి చేసిన సంచలన వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో తీవ్ర చర్చకు దారి తీశాయి. తన బోల్డ్ లుక్స్‌తో, వివాదాస్పద వ్యాఖ్యలతో ఎప్పుడూ వార్తల్లో నిలిచే నటి, 'ఎంటీవీ స్ప్లిట్స్‌విల్లా' ఫేమ్ ఖుషీ ముకర్జీ.. సూర్యకుమార్‌పై అశ్చర్యకర వ్యాఖ్యలు చేసింది. గతంలో సూర్య నాకు తరచూ మెసేజ్ చేసేవాడు. అయితే ప్రస్తుతం మాత్రం మా ఇద్దరి మధ్య ఎలాంటి మాటలూ లేవు.. అని ఖుషీ ఓ ఇంటర్వ్యూలో వెల్లడించింది. ఏ క్రికెటర్‌తో అయినా డేటింగ్ చేయాలనుందా.. అని అడిగిన ప్రశ్నకు స్పందిస్తూ.. నా వెనక ఎంతో మంది పడుతున్నారు. కానీ నేను ఎవరితోనూ అసోసియేట్ అవ్వాలని అనుకోవడం లేదు. చిన్న విషయాలకే రూమర్స్ వస్తాయనే ఉద్దేశంతోనే నేను ఎవ్వరితోనూ అంతగా మాట్లాడటం లేదు.. అని చెప్పుకొచ్చింది. ప్రస్తుతం ఈ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి. కాగా కోల్‌కతాలో జన్మించిన ఖుషి ఎంటీవీలో ప్రసారమయ్యే స్ప్లిట్స్ విల్లా రియాలిటీ షో ద్వారా బాగా పాపులరైంది. మోడల్ కూడా అయిన ఖుషి బాలీవుడ్ సినిమాలతో పాటు పలు తెలుగు సినిమాల్లో కూడా నటించింది. నితిన్‌తో కలిసి హార్ట్ అటాక్.. ఆకాశ్‌తో కలిసి దొంగ ప్రేమ తదితర సినిమాల్లో లీడ్ రోల్‌లో యాక్ట్ చేసింది.

# ఏదీ ఎదురొచ్చి దక్కదు.. మనమే ఎదురెళ్లి దక్కించుకోవాలి



ఏంటి బాసు సంగతీ.. అదిరిపోద్దీ సంక్రాంతీ... అంటూ మరో హుషారైన పాటతో 'మన శంకరవరప్రసాద్ గారు' జోష్ నింపారు. అనిల్ రావిపూడి దర్శకత్వంలో చిరంజీవి హీరోగా రానున్న సినిమాలో మూడో పాటను తాజాగా విడుదల చేశారు. గుంటూరులోని విజ్ఞాన్ కాలేజీలో ఈ సాంగ్ లాంచ్ ఈవెంట్‌ను నిర్వహించారు. ఈవెంట్‌లో ద్యార్థులతో కలిసి డ్యాన్స్ వేసి అనిల్ రావిపూడి సందడి చేశారు. "నేను చదివిన కాలేజీలో నా సినిమా పాటను విడుదల చేయడం ఆనందంగా ఉంది. మీ అందరిలో కూడా ఏదోక టాలెంట్ ఉండే ఉంటుంది. చదువుతోపాటు దాన్ని కూడా ముందుకు తీసుకెళ్లండి. జీవితం ఏదీ మనకు ఎదురువచ్చి ఇవ్వదు. మనమే ఎదురెళ్లి తీసుకోవాలి. బాధలోనుంచి సంతోషమైనా.. ఓటమినుంచి గెలుపైనా ఏదైనా మనమే సాధించుకోవాలి" అని స్టూడెంట్స్‌కు పిలుపునిచ్చారు.

"మన శంకరవరప్రసాద్ గారు' నాకు చాలా ప్రత్యేకం. నా చిన్నప్పటి నుంచి చిరంజీవి, వెంకటేశ్, నాగార్జున, బాలకృష్ణల సినిమాలు చూసి పెరిగాను. ఏదోకరోజు వాళ్ల సినిమాలకు దర్శకత్వం వహించాలి అనుకున్నాను. వెంకటేశ్, బాలకృష్ణలతో చేశాను. ఇప్పుడు చిరంజీవితో చేశాను. నా మాటలు గుర్తు పెట్టుకోండి. జనవరి 12న సినిమాను మీరంతా సెలబ్రేట్ చేసుకుంటారు. చిరంజీవి ఎంతో క్రమశిక్షణతో తన లుక్ మార్చుకున్నారు. ఈ విషయంలో ఆయనకు థాంక్స్ చెప్పాలి. అడగ్గానే సినిమాలో అతిథి పాత్ర చేయడానికి వెంకటేశ్ అంగీకరించారు. చిరు, వెంకీలను ఒకే ఫ్రేమ్‌లో చూడాలనేది మనందరి కల. అది ఈ సినిమాతో నెరవేరబోతుంది. ఈ ఇద్దరూ చేసిన అల్లరి, డ్యాన్సును మీరు చాలా రోజులు గుర్తు పెట్టుకుంటారు. రానున్న సంక్రాంతి మీకు చాలా జ్ఞాపకాలను ఇస్తుంది. 2025 'సంక్రాంతికి వస్తున్నాం'తో మిమ్మల్ని పలకరించా. మీరంతా ఆ సినిమాపై చూపిన ప్రేమను మర్చిపోలేను. నా కెరీర్‌ను మలుపుతిప్పిన సినిమా అది. దానిలానే 'మన శంకరవరప్రసాద్ గారు'ని కూడా ఆదరిస్తారని ఆశిస్తున్నా" అని అనిల్ పేర్కొన్నారు.

# బ్యాటిల్ ఆఫ్ గల్వాన్.. చైనా అక్కసు



బాలీవుడ్ నటుడు సల్మానాఖాన్ ప్రధాన పాత్రలో నటిస్తోన్న 'బ్యాటిల్ ఆఫ్ గల్వాన్'పై చైనా మీడియా వెళ్లగక్కిన అక్కసుకు భారత్ గట్టిగా బదులిచ్చింది. సినిమాలను తెరకెక్కించే విషయంలో దర్శక నిర్మాతలకు కళాత్మక స్వేచ్ఛ ఉంటుందన్న విషయాన్ని పొరుగు దేశానికి గుర్తు చేసింది. "భారత్‌లో భావ వ్యక్తీకరణ స్వేచ్ఛ ఉంది. తమ భావాలను కథల రూపంలో వ్యక్తపర్చడం కూడా ఇందులో అంతర్భాగమే. కళాత్మక స్వేచ్ఛకు అనుగుణంగా సినిమాలను తెరకెక్కించే హక్కు దర్శకనిర్మాతలకు ఉంటుంది. ఈ సినిమా (బ్యాటిల్ ఆఫ్ గల్వాన్) విషయంలో ఎవరికైనా (చైనాను ఉద్దేశిస్తూ) సందేహాలుగానీ, ఆందోళనగానీ ఉంటే.. స్పష్టత కోసం భారత రక్షణ మంత్రిత్వ శాఖను సంప్రదించొచ్చు. ఈ చిత్రం విషయంలో ప్రభుత్వ జోక్యం ఏమీ లేదు" అని కేంద్ర ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. బ్యాటిల్ ఆఫ్ గల్వాన్ సినిమాపై చైనా అధికారిక మీడియా 'గ్లోబల్ టైమ్స్' అక్కసు వెళ్లగక్కిన విషయం తెలిసిందే. చైనాపై వ్యతిరేకతను రెచ్చగొట్టేందుకు చరిత్రను వక్రీకరిస్తున్నారంటూ నోరుపారేసుకుంది. ఈ చిత్రం జాతీయవాద మెలోడ్రామా అని ఆరోపించిన చైనా.. గల్వాన్‌లో ఘర్షణలకు భారత బలగాలే కారణమంటూ సమర్థించుకునే ప్రయత్నం చేసింది. 2020 జూన్‌లో భారత్-చైనా సరిహద్దుల్లోని గల్వాన్ ప్రాంతంలో ఇరు దేశాల సైనికుల మధ్య భీకర ఘర్షణలు చోటుచేసుకున్న సంగతి తెలిసిందే. ఈ ఘటనలో భారత్‌కు చెందిన 20మంది సైనికులు వీరమరణం పొందారు. ఈ సంఘటన ఆధారంగానే 'బ్యాటిల్ ఆఫ్ గల్వాన్' సినిమా తెరకెక్కుతోంది. ఇటీవల సల్మాన్ పుట్టినరోజును పురస్కరించుకుని టీజర్ విడుదల చేశారు. వచ్చే ఏడాది ఏప్రిల్లో సినిమా విడుదల కానుంది.

# ఓటీటీకి 'బ్యూటీ'




అంకిత్ కొయ్య, నీలఖి ప్రధానపాత్రల్లో తెరకెక్కిన 'బ్యూటీ'. మారుతి నిర్మించిన ఈ సినిమాకు జెఎస్ఎస్ వర్ధన్ దర్శకత్వం వహించారు. సెప్టెంబర్‌లో ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం ఇప్పుడు ఓటీటీలోకి వచ్చేందుకు సిద్ధమైంది. జీ5 వేదికగా జనవరి 2నుంచి స్ట్రీమింగ్ కానుంది. కథేంటంటే.. నారాయణ (నరేశ్)ది మధ్యతరగతి కుటుంబం. క్యాబ్ డ్రైవర్‌గా పని చేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటుంటాడు. తనకు కూతురు అలేఖ్య (నీలఖి) అంటే పంచ ప్రాణాలు. ఆమె అడిగింది కాదనకుండా కొనిస్తూ.. అందులోనే తన ఆనందాన్ని వెతుక్కుం టుంటాడు. ఇంటర్ చదివే నీలఖికి అనుకోకుండా పెట్ ట్రైనర్ అర్జున్ (అంకిత్)తో పరిచయం ఏర్పడుతుంది. కొంతకాలానికి ఆ పరిచయం ప్రేమగా మారుతుంది. ఓ రోజు అలేఖ్య.. అర్జున్‌తో అసభ్యకరంగా వీడియో కాల్ మాట్లాడుతుండగా ఆమె తల్లి (వాసుకీ) చూస్తుంది. దీంతో, ఆమె చేయి చేసుకోగా అలేఖ్య కోపంతో ఇంటినుంచి వెళ్లిపోతుంది. అర్జున్ ఆమెను తీసుకుని హైదరాబాద్‌కు వెళ్లడంతో.. వీళ్లిద్దర్నీ వెతుక్కుంటూ నారాయణ కూడా వెళతాడు. వీళ్లంతా హైదరాబాద్ చేరుకున్నాక ఏం జరిగింది? ఈ ప్రేమ జంటకు.. ఒక నేర ముఠాతో విరోధమేంటి? వీళ్ల విషయంలో పోలీసులు ఎందుకు జోక్యం చేసుకోవాల్సి వచ్చింది? నారాయణకు ఎలాంటి అనుభవాలు ఎదురయ్యాయి? కూతుర్ని కలుసుకున్నాడా? అన్నది మిగతా కథ.

# జోకర్‌గా ప్రభాస్.. మారుతికి సవాల్



టాలీవుడ్ స్టార్ హీరోస్.. ఒక స్టేజ్‌లోకి వచ్చాక ప్రయోగాలు చేయడం, లుక్స్‌పరంగానూ గతంలో ఎన్నో కామెంట్స్ ఉన్నాయి. అయితే దీనికి గతంలో అల్లు అర్జున్ సమాధానమిస్తే, ఇప్పుడు ది రాజా సాబ్‌లో ప్రభాస్ ఊహించని అవతార్‌లో కనిపించి షాకిచ్చారు. నిజానికి రాజా సాబ్ రెండో ట్రైలర్‌ని మేకర్స్ హైప్ ఇస్తూ ప్రెజెంట్ చేశారు. సీన్ కట్ చేస్తే ఆ గ్రాండ్ విజువల్స్ మెయిన్‌గా ప్రభాస్‌ని దర్శకుడు మారుతీ ప్రెజెంట్ చేసిన విధానం.. లాస్ట్‌లో ప్రభాస్‌ని జోకర్ గెటప్‌లో చూపించిన దెబ్బకి ఫ్యాన్స్ మైండ్ పోయింది. ప్రభాస్ ఈ సినిమా కోసం ప్రాణం పెట్టినట్టు క్లియర్‌గా కనిపిస్తుంది. ఇంతలా హార్డ్ వర్క్ చేసిన ప్రభాస్‌తో జోకర్ గెటప్ వేయించడం ఒక సవాలు అయితే.. ఆ సీక్వెన్స్‌ని మారుతీ ఫ్యాన్స్‌కి ఎంత కన్వీనియెంట్‌గా చెప్తారనేది సవాలు. ఏమాత్రం ఈ సీక్వెన్స్‌కి న్యాయం జరిగే సందర్భం కంటెంట్‌లో మిస్సయితే.. దాని ఇంపాక్ట్ ఎంత దారుణంగా ఉంటుందనేది ఊహించడమే కష్టం. సో ఈ పర్టిక్యులర్ లుక్ కోసం మారుతీ ఎలాంటి సీన్‌ని రాసుకున్నాడు అనేది రిలీజ్ వరకూ సస్పెన్సే!

# జై హనుమాన్‌కు తేజ సజ్జ నో అన్నాడా?

హను మాన్‌తో సెన్సేషనల్ హిట్టందుకున్న హీరో తేజ సజ్జ, దర్శకుడు ప్రశాంత్ వర్మ కాంబోలో సీక్వెల్‌గా రావాల్సిన జై హనుమాన్‌పై షాకింగ్ రూమర్ స్ప్రెడ్ అవుతుంది. హను మాన్ సాధించిన హిట్‌కి సీక్వెల్‌గా అనౌన్స్ చేసిన జై హనుమాన్‌పై మంచి అంచనాలున్నాయి. ఈ సినిమాలో రిషబ్ శెట్టి హనుమాన్ పాత్రలో కనిపించనున్నారు. అలాంటి ప్రాజెక్టు నుంచి హీరో తేజ సజ్జ తప్పుకున్నట్టు రూమర్స్ మొదలయ్యాయి. అయితే ఇది నమ్మశక్యంగా లేదనడానికి కొన్ని అంశాలు బలం చేకూరుస్తున్నాయి. ఇది వరకే మేకర్స్ సహా తేజ కూడా 'జై హనుమాన్'లో తన పాత్ర పరిమితమని చెప్పాడు. ఆ సినిమాలో రిషబ్‌శెట్టి ప్రధానమనీ ప్రకటించారు. సో ఎలాగో తేజ సజ్జ రోల్ తక్కువసేపే ఉంటుందని ఆల్రెడీ ప్రిపేరై ఉన్నట్టే. పైగా హను మాన్ లాంటి భారీ సక్సెస్ అందించిన ప్రశాంత్ వర్మతో జాంబీరెడ్డి, దానికి సీక్వెల్ కూడా అనౌన్స్ చేశారు. అలాంటిది వీరు సెపరేట్‌రయ్యారనేది నిజం కాకపోవచ్చు. మరి దీనిపై క్లారిటీ రావాల్సి ఉంది. జై హనుమాన్ ఎప్పుడో మొదలు కావాల్సి ఉంది. కానీ రిషబ్‌శెట్టి కాంతార-1లో బిజీగా ఉండడం మూలాన.. ఇది ముందుకు వెళ్లలేదు. ఇప్పుడు ఫ్రీ అయ్యారు కాబట్టి ఈ కొత్త ఏడాదిలోనే షూటింగ్‌ని మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు.



# రవితేజ తదుపరి ప్రాజెక్టు వాళ్లతోనే..

రవితేజ ప్రస్తుతం 'భర్త మహాశయులకు విజ్ఞప్తి' చిత్రంతో సంక్రాంతికి వస్తున్నాడు. ఈ సినిమాను దర్శకుడు కిషోర్ తిరుమల తెరకెక్కించాడు. పూర్తి ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా ప్రేక్షకుల ముందుకు తెస్తున్న ఈ సినిమా తర్వాత రవితేజ తదుపరి చిత్రానికి సంబంధించి పీపుల్ మీడియా ఫ్యాక్టరీతో చేసేందుకు రెడీ అవుతున్నాడట. గతంలో ఈ బ్యానర్‌లో ధమాకా, ఈగిల్, మిస్టర్ బచ్చన్‌వంటి సినిమాలు వచ్చాయి. అయితే 'మిస్టర్ బచ్చన్' భారీ నష్టాలను మిగిల్చగా, ఆ సమయంలో విశ్వప్రసాద్ చేసిన సంచలన వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారాయి. అయినప్పటికీ, ఈ ఇద్దరూ మళ్లీ కలిసి పని చేసే దిశగా స్క్రిప్ట్ చర్చలు కొనసాగిస్తుండటం ఆసక్తికరం. ఈ క్రమంలో దర్శకుడు సురేందర్ రెడ్డి రవితేజకు ఒక ఐడియాను వినిపించగా, చర్చలు పాజిటివ్‌గా ఉన్నట్టు సమాచారం. ఈ ప్రాజెక్ట్‌ను టీజీ విశ్వప్రసాద్ నిర్మించనుండగా, కథను వక్కంతం వంశీ అందించనున్నారు. వచ్చే ఏడాది ఈ సినిమాపై అధికారిక ప్రకటన వచ్చే అవకాశం ఉందని, షూటింగ్‌ను 2026 రెండోభాగంలో ప్రారంభించేందుకు మేకర్స్ ప్లాన్ చేస్తున్నారని తెలుస్తోంది. మరి ఈ వార్తలో ఎంతవరకు నిజం ఉందనేది వేచి చూడాలి.

